ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు : fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 76 పేజీలు: 10+4 వెల: 6.50



రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే అధికారం సుప్రీం కోర్టుకు లేదు!
టైమ్స్ జాబితాలో భారతీయులకు దక్కని చోటు
5లో




# సీడ్ యాక్సెస్ రోడ్లకు భూ సేకరణ

## సిఎం చంద్రబాబు చొరవతో ముందుకు వచ్చిన రైతులు, 20 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖత

**విజయవాడ, ఏప్రిల్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రధాన అను సంధాన రహదారి (సీడ్ యాక్సెస్ రోడ్డు)లో మిగిలిపోయిన భాగాన్ని పూర్తి చేసేందుకు సిఆర్‌డిఎ సన్నాహాలుచేస్తోంది. ఈవిషయంలో సిఎం చంద్ర బాబు నాయుడు కృషి ఫలించింది.ఈ విషయంలో సిఎం చంద్రబాబు పలు పర్యాయాలు అధికార యంత్రాంగంతోను, వ్యక్తిగతంగాను, మంత్రి పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖాధికారులతో సంప్రదిం పులు జరిపారు.దాంతో ఉండవల్లి.పెనుమాక రైతులు రాజధానికి కీలక రహదారైన స్పీడ్ యాక్సెస్‌కు తమ భూములను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం సమీపం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. పొడవైన భాగాన్ని పూర్తి చేసేందుకు భూసమీకరణలో భూములిచ్చేందుకు అక్కడి రైతులు ముందుకొచ్చారు. రైతుల నుంచి 69 ఎకరాలు తీసుకోవాల్సి ఉండగా ఇందులో 20 ఎకరాలు మాత్రమే పెండింగ్ ఉన్నట్లు సమాచారం. త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తి చేసి, సిఆర్‌డిఎ టెండర్లు పిలవనుంది. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు 3.08 కి.మీ. పొడవున రహదారి నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తోంది. 18.270 కి.మీ. తొలి ప్యాకేజీలో భాగంగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వరకు సుమారు 14 కి.మీ.ల రహదారిని 8 వరుసలుగా టిడిపి హయాంలోనే పూర్తి చేశారు. అయితే ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. రోడ్డు నిర్మాణం భూసమీకరణ సమస్యలతో నిలిచిపోయింది. రాజధానికి రాకపోకలకు కీలకమైన ఈ ప్రధాన రహదారిని వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీన్ని పక్కనపెట్టి కరకట్ట రహదారిని విస్తరిస్తామని చెప్పినా అదీ పూర్తి చేయలేదు. సీడ్ యాక్సెస్ రోడ్డును ఇ3 రహ దారిగా వ్యవహరిస్తున్నారు. రాజధానిలోని అన్ని ముఖ్య రహదారులు దీనితో అనుసంధానమవు తాయి. రాజధానిలో నిర్మాణ పనులు వేగం పుంజు కోవడంతో నిర్మాణ సామగ్రి, యంత్రాలు, ఇతర పరికరాలను తెచ్చుకునేందుకు ప్రస్తుతానికి ఇదే ప్రధాన రహదారి కానుంది. దీన్ని తొలి దశలో ప్రకాశం బ్యారేజీ వరకైనా వేగంగా పూర్తి చేయాలని సిఆర్‌డిఎ భావిస్తోంది. సీడ్‌యాక్సెస్ రోడ్డుకు అవసరమైన భూములను తీసుకునేందుకు రైతులతో సిఆర్‌డిఎ జరిపిన సంప్రదిం

>>2



# వెయ్యి మెగావాట్ల ఇంధన స్టోరేజ్ వ్యవస్థ

## రాష్ట్రానికి కేంద్రం అనుమతులు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో వెయ్యి మెగావాట్ అవర్స్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టం (బిఇఎస్ఎస్) ఏర్పాటు కానున్నది.ఇందుకు కేంద్రం సూత్రపాయంగా అనుమతించింది. ఇందుకు సంబంధించి ఎపి ఇంధనశాఖ ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి వాటికి వయబిలిటి గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) కింద కేంద్రం గ్రాంటు ఇవ్వనుంది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బిఇఎస్ఎస్ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. మొత్తంగా 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో సుమారు 19,000 మెగావాట్ల విద్యుత్ ఒప్పందాలు ఉంటే అందులో పునరుత్పాదక విద్యుత్ (పవన, సౌర విద్యుత్) ఒప్పందాలు 7,800 మెగావాట్ల ఉన్నాయి. వాటి నుంచి వచ్చే విద్యుత్‌ను మస్ట్ రన్ విధానంలో తీసుకోవాలి. దీనివల్ల పగటి వేళల్లో ఇప్పటికే సుమారు 1,500 మెగావాట్ల మిగులు విద్యుత్ ఉంటోంది. ఏడాదిలో మరో 10,000 మెగావాట్ల పునరుత్పాదక ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి రానుంది. అది కూడా అందుబాటులోకి వస్తే గ్రిడ్ బేస్‌లోడ్ నిర్వహణకు ఇబ్బందిగా ఉంటుందని విద్యుత్ సంస్థలు భావిస్తున్నాయి.

ఈ కారణంగా విద్యుత్ నిల్వ చేసేందుకు కొత్తగా వచ్చిన బిఇఎస్ఎస్ సాంకేతికత ద్వారా 4,000 మెగావాట్ అవర్స్ విద్యుత్ నిల్వ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతి పాదన పంపింది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బిఇఎస్ఎస్ ప్రాజెక్టులకు ఇంధన శాఖ టెండర్లు పిలిచింది.రాష్ట్రంలో పగటి వేళల్లో విద్యుత్ డిమాండ్ ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. ఏదోఒక టైంబ్లాక్‌లో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 13,000 మెగావాట్ల వరకు

>>2

# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**విజయవాడ, ఏప్రిల్17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు 2025 కు సంబంధించి ప్రభుత్వం గెజిట్‌ను జారీ చేసింది. ఎపి షెడ్యూల్డు ఉపకులాల వర్గీకరణ ఆర్డినెన్సు 2025కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదాన్ని తెలియచేయటంతో ప్రభుత్వం ఈ గెజిట్‌ను జారీ చేసింది. గెజిట్ జారీకి సంబంధించిన ఉత్తర్వులను న్యాయశాఖ కార్యదర్శి జి. ప్రతిభా దేవి జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రెల్లి, మాల, మాదిగ ఉపకులాలను ఎబిసి కేటగిరీలుగా విభజించారు. రెల్లి ఉపకులాలకు 1 శాతం, మాల ఉపకులాలకు 6.5 శాతం, మాదిగ ఉపకులాలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం ఈ గెజిట్ జారీ చేసింది. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఈ రిజర్వేషన్లను వర్తింపచేసేలా ప్రభుత్వం ఈ ఆర్డినెన్సును జారీ చేసింది. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను కూడా ఈ వర్గీ కరణను పరిగణనలోకి తీసుకునే జారీ చేయ నున్నారు.

ఎస్సీ వర్గీకరణ అంశంపైనా ఇటీవలే కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. దీనిపై ఇటీవల రాజీవ రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ క్రమంలో దీనికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రాన్ని యూనిట్‌గా వర్గీకరణ చేయాలని కమిషన్ నివేదిక ఇచ్చింది. జిల్లాను యూనిట్‌గా వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపై చర్చించింది. ఈ నేపథ్యంలోనే 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణకు మంత్రివర్గం నిర్ణయించింది. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్సీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకుంది.

ఇక ఎస్సీ వర్గీకరణకు గవర్నర్ ఆమోదం తెలి పారు. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వానికి గత నెలలో ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక ఇచ్చారు. ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ వర్గీకరణపై విచారణచేసి సిఎస్ విజయానంద్‌కు రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికను అందించారు. ఎస్సీ వర్గీ కరణలో భాగంగా రిజర్వేషన్ విధానం, ఎస్సీల్లో ఉపవర్గాల ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై ఏక సభ్య కమిషన్ అధ్యయనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల నుంచి విజ్ఞ పులు, అభ్యర్థనలు, అభిప్రాయ సేకరణపై ఏక సభ్య కమిషన్‌ను జరిపారు. ఈ

>>2



# యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ ఎకనామిక్ ఫోరం యంగ్ గ్లోబల్ లీడర్ జాబితాలో టిడిపి ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావిత మైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందని అన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని కేంద్రమంత్రి రామ్మోహన్ అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్

>>2

# వికసిత్ భారత్‌కు 7.8% వృద్ధిరేటు

## 16వ ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియా



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిలో గురువారం 16వ ఆర్థిక సంఘం చైర్మెన్ మరియు తొలి నీతి ఆయోగ్ వైస్ చైర్మెన్ డాక్టర్ అరవింద పనగారియా సందర్శించారు. ఆయనకు డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ వారి సిబ్బంది స్వాగతం పలికారు. విశిష్ట అతిథులతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్యనారా యణ మాట్లాడుతూ ఐఐటి తిరుపతిలో జరుగుతున్న మార్పులు, పరిశోధనల, నావీన్యానికి కేంద్రంగా రూపు దిద్దుకుంటుందన్నారు. ఈ మూడవతరం ఐఐటి పురోగ తిని అతిథులకు వివరించారు. విద్యార్థులలో మూడ వంతుమంది పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లలో ఉన్నారని, అధ్యా పకులు 200కిపైగా పరిశోధన ప్రాజెక్టులలో పాల్గొం టున్నారని తెలిపారు. మెటీరియల్ సైన్స్,స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ స్టోరేజ్, ఫుడ్ టెక్నాలజీ ప్రిసిషన్ టెక్నాలజీ వంటి ఇంటర్ డిసిప్లీనరి రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరవింద్‌పగారియా

>>2






# సిట్ విచారణకు విజయసాయి గైర్హాజరు

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులోసిట్ విచారణకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి గైర్హాజరయ్యారు. రాజ్ కసిరెడ్డే మద్యం కుంభకోణానికి కీలక సూత్రధారని ఇటీవల విజయసాయి వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని కోరుతూ విచారణకు హాజరుకావాలంటూ విజయసాయి రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. గురువారం విజయసాయిరెడ్డి విజయవాడ సిట్‌కార్యాల యంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఈ క్రమంలో వివిధకారణాలతో విచారణకు రాలేక పోతున్నట్లు అధికారులకు విజయసాయిరెడ్డి సమా చారం అందించారు. వాస్తవానికి విజయ సాయి రెడ్డిని ఈ నెల 18న విచారణకు

>>2

### జగన్ అక్రమాస్తుల కేసు

# దాల్మియా సిమెంట్స్ ఆస్తులు జప్తు చేసిన ఇడి

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాల్లో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సిబిఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపు రాయి గనుల లీజులు పొందినట్లు సిబిఐ

>>2

# రైతులకు అండగా నిలవాలి

## బ్యాంకర్లకు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం



గురువారం జరిగిన బ్యాంకర్లు సమావేశంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహక రించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్‌లో గురువారం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్‌తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా 1674 కోట్ల రూపాయల బకాయి లను వదిలి వెళ్లింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన

>>2



తిరుపతి ఎస్వీగోశాల వద్ద భారీగా మోహరించిన పోలీసులు

# గోవుల మృతిపై చెలరేగుతున్న 'రాజకీయం'

## ప్రతిష్టకు పోతున్న కూటమి నేతలు

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందు వులు సకలదేవతాస్వరూపాలుగా భావించి పూజించే టిటిడి ధార్మికసంస్థలో గోమాతల మరణాలపై రాజకీయనేతల సవాళ్లు ప్రతిసవాళ్లతో గురువారం ఉదయం తిరుపతి నగరంలో తీవ్ర ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. ఎస్వీ గోశాలలో వందకుపైగా గోవులు మరణించాయని వైసిపి నేత, టిటిడి ట్రస్ట్ బోర్డు మాజీచైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి నేతల ఎమ్మెల్యేలు నిజనిర్ధారణకు ఎస్వీగోశాలకు రావాలని ఆయనుకు సవాల్ విసి రారు. అదేసమయంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి కూడా 40 గోవులు మృతి చెందాయని, టిటిడి చైర్మన్ 23 గోవులని, మరీ టిటిడి ఇఒ 43 గోవు లని ఇలా ఎవరికివారు తెలిసిన సమా చారం మీడియాకు వెల్లడించడం మరింత

>>2



ఉత్తరాఖండ్‌లోని ఛమోలీ జిల్లాలో హేమ్‌కుండ్ సాహెబ్ యాత్ర మార్గంలో మంచు తొలగించేందుకు వచ్చిన ఆర్మీ అధికారులు, సిబ్బంది ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

# రోడ్లకు భూసేకరణ

>> ఫలు ఫలించాయి. భూములిచ్చేందుకు సమ్మతించిన రైతులు తమకు స్థలాల్ని సీడ్‌యాక్సెస్ రోడ్డుకు సమీపంలోని గ్రామాలకు చెందిన ఎల్‌పీఎస్ లేఅవుట్లలో ఇవ్వాలని కోరారు. వారికి వెంకటపాలెం, వెలగపూడి, మందడం గ్రామాల పరిధిలోని ఎల్‌పీఎస్ లేఅవుట్లలో స్థలాలు కేటాయించనున్నారు. ఈ ప్రతిపాదనను ఇటీవల ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ సమావేశంలో ఆమోదించారు. మంతెన ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీడ్‌యాక్సెస్ రోడ్డు ఉండవల్లి, పెనుమాక గ్రామాల భూముల్లోంచి వెళ్తుంది.

భూసమీకరణలో భూములివ్వాల్సిన వారిలో ఎక్కువ మంది ఆ గ్రామాల పరిధిలోనే ఉన్నారు. దాంతో ఉండవల్లి గ్రామానికి సంబంధించి ముసాయిదా ఎల్‌పీఎస్ లేఅవుట్, పెనుమాక గ్రామానికి సంబంధించి జరీబు భూముల రైతులకు ఎల్‌పీఎస్ లేఅవుట్ ఇంకా సిద్ధం కాలేదు. ఉండవల్లి, పెనుమాక గ్రామాల పరిధిలోని రైతులనుంచి మొత్తం భూమి సమీకరించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది.




నిత్యావసరాల ధరల పెరుగుదలకు నిరసనగా కర్ణాటక కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న ఎఐసిసి కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్ సూర్జేవాలా, సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ శివకుమార్‌లు

## ఇన్‌కమ్ ట్యాక్స్ వద్దు.. టారిఫ్ ఆదాయమే ముద్దు : ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల నుంచి వసూలు చేయనున్న టారిఫ్‌లపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. దేశానికి ఈ సొమ్ము లభిస్తే ఇప్పటికే ప్రజల నుంచి వసూలు చేస్తున్న ఆదాయపు పన్ను అవసరం ఇక ఉండబోదని అభిప్రాయపడ్డారు. తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 1870–1913 మధ్యలో అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ లేదని.. టారిఫ్‌లే ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరని వెల్లడించారు. ఆ సమయంలో అమెరికా అత్యంత సంపన్న దేశంగా వర్ధిల్లిందన్నారు. 1880ల్లో మిగులు నిధులు ఖర్చు చేసేందుకు ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

కానీ, 1913లో ఆదాయపు పన్ను వచ్చాక పరిస్థితి మారిందని చెప్పారు.'టారిఫ్‌ల నుంచి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. అది ఆదాయపు పన్నును భర్తీ చేస్తుంది. ప్రస్తుతం విధిస్తున్న పన్నులతో రోజుకు రెండు నుంచి మూడు బిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తుంది. గతంలో ఎన్నడూ ఇంత మొత్తం రాలేదు' అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వ్యాపారాలు దెబ్బతినకుండా తాత్కాలికంగా సుంకాలకు విరామం ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను విధిస్తున్న సుంకాలను గ్రేట్ డిప్రెషన్ సమయంతో పోల్చడాన్ని ట్రంప్ కొట్టిపారేశారు. సుంకాల అమలుకు ముందే ఆ పరిస్థితి నెలకొందన్నారు.

# వర్షాకాలం ముందే కాలువల్లో పూడికతీత

## - మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాలం ప్రారంభం నాటికి విజయవాడ నగరంలో అన్ని వరద నీటి కాలువల పూడికతీతపాటు మరమ్మత్తులు పూర్తిచేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.రోడ్లపై ఎక్కడా నీరు నిలువ ఉండకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు.విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,సమస్యల పరిష్కరించడంపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు..విజయవాడలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బోండా ఉమా, గద్దె రామమోహన్, బోడె ప్రసాద్‌తో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర,టౌన్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ విద్యుల్లత,ప్రజారోగ్యవిభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ మరియన్న,జాతీయ రహదారుల సంస్థ అధికారులు పాల్గొన్నారు...వీఎంసీ పరిధిలో ఉన్న సమస్యలను అధిగమించడం,అభివృద్ధి ప్రణాళికలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

నగరంలో త్వరలో మరో ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభం కానుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..మహానాడు జంక్షన్ నుంచి ఎనికేపాడు వరకూ ఫ్లైఓవర్ నిర్మిస్తుండటంతో ఈలోగానే ప్రత్యామ్నాయ రహదారులను ఎంపిక చేసి కొత్తగా రోడ్లు వేయాలని సూచించారు..అమరావతి నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు వెళ్లే ప్రధానమైన రహదారి కావడంతో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..ఇప్పటికే ట్రాఫిక్ మళ్లింపు కొరకు పలు రహదారులను ఎంపిక చేసినట్లు ఎంపీ కేశినేని చిన్ని మంత్రి నారాయణకు వివరించారు...ఈ రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..ఎయిర్పోర్ట్ కారిడార్ లో గ్రీనరీ కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

మరోవైపు తమ నియోజకవర్గాల్లో పార్కుల అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు మంత్రి ముందుంచారు...కార్పొరేషన్ లో ఉన్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో పార్కులను అభివృద్ధి చేయాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు..నగరంలో మెప్మా లో ఉన్న స్వయం సహాయక మహిళలకు ఆదాయం సమకూరేలా పలు ప్రతిపాదనలపై చర్చించారు.

## ఆస్తులు జప్తు చేసిన ఇడి

>> 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు రూ.55 కోట్లు హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు అభియోగం మోపింది. సిబిఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.

## విజయసాయి గైర్హాజరు

>> హాజరు కావాలంటూ సిట్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.అయితే ఈ రోజు కన్నా ఒక రోజు ముందుగా విచారణ వస్తానని విజయ సాయిరెడ్డి సిట్‌కు సమాచారం అందించారు. ఆయన విజ్ఞప్తి మేరకు నేడు విచారణకు హాజరు కావాలని సిట్ కోరింది.అనివార్య కారణాల వలన విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు ఇవ్వాల సిట్ అధికారులకు విజయసాయిరెడ్డి వర్తమానం పంపించారు.

## గవర్నర్ ఆమోదం

>> నివేదిక ఆధరంగా ఎస్సీ వర్గీకరణ అంశపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించారు. తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.

# ఇంధన స్టోరేజ్ వ్యవస్థ

>> ఉంటున్నా ఎక్కువ టైం బ్లాక్‌లలో (ఒక టైం బ్లాక్ 15 నిమిషాలు) డిమాండ్ 8,000 మెగావాట్ల నుంచి 8,500 మెగావాట్ల మధ్య ఉంటోంది.

దీనివల్ల పగటి వేళల్లో జెన్‌కో థర్మల్ ప్లాంట్లను బ్యాక్ డౌన్ చేసిన తర్వాతా రోజుకు సుమారు 1,500 మెగావాట్ల మిగులు ఉంటోంది. జెన్‌కో థర్మల్ యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహిస్తే మిగులు మరో 1,000 మెగావాట్ల వరకు పెరుగుతుందని అధికారుల అంచనా. ఆ మిగులు విద్యుత్ అవసరమైన సమయంలో వినియోగించుకోడానికి వీలుగా నిల్వ చేసే ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బిఇఎస్‌ఎస్ ప్రాజెక్టుల్లో నిల్వ చేసిన విద్యుత్‌ను పగటి వేళ పీక్ డిమాండ్ సమయంలో నాలుగు గంటలు రాత్రి పీక్ అవర్స్‌లో 4 గంటలు వినియోగించుకునేలా ప్రతిపాదించారు. ఈ లెక్కన 1,500 మెగావాట్ల బిఇఎస్‌ఎస్ ప్రాజెక్టును రెండు సైకిల్స్‌లో కలిపి 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ చేసుకునే వెసులుబాటు కలగనుంది. రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ పథకం కింద 20 లక్షల వినియోగదారుల ఇళ్లపై సౌర ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా సుమారు 4,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ వస్తుంది.

పిఎం కుసుమ్ పథకం కింద ఫీడర్ల స్థాయిలో మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి ఉత్పత్తి వస్తుంది. వాటి ద్వారా 1,400 మెగావాట్ల విద్యుత్ రానుంది. గత వైఎస్సార్సీ ప్రభుత్వం సెకితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 7,000 మెగావాట్ల సౌర విద్యుత్ దశలవారీగా తీసుకోవాలి. ఏప్రిల్ నుంచే 3,000 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు ఒత్తిడి తెస్తోంది. ఇప్పటికే మైలవరం, కడప, మరికొన్నిచోట్ల అనుమతించిన సుమారు 2,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏడాది వ్యవధిలో పూర్తయ్యే అవకాశం ఉంది.

## పాస్టర్ల గౌరవ వేతనానికి రూ. 30 కోట్లు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపు కోసం రూ. 30 కోట్లు బడ్జెట్‌ను మైనారిటీ సంక్షేమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.2024 మే నెల నుంచి నవంబరు వరకు(7 నెలలు) పాస్టర్లకు గౌరవ వేతనాలు చెల్లింపు కోసం ఈ మొత్తాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు త్వరలోనే క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారి వారి బ్యాంక్ అకౌంట్లకు గౌరవ వేతనాన్ని జమ చేయడం జరుగుతుందని తెలిపారు.గుడ్ ఫ్రైడే ముందు రోజున ప్రభుత్వం పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు చెల్లింపు కోసం రూ. 30 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నదని అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలను మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు

**ప్రత్యేక మెజిస్ట్రేట్లకు గౌరవ వేతనాన్ని పెంపు**

ప్రత్యేక మెజిస్ట్రేట్లకు గౌరవ వేతనాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ప్రత్యేక మెజిస్ట్రేట్లకు పెంచిన గౌరవ వేతనం కు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ల గౌరవ వేతనాన్ని నెలకు రూ. 30000నుంచి రూ. 45000 కు పెంచినట్లు అలాగే రవాణా ఖర్చుల నిమిత్తం మరో రూ. 5000 మొత్తాన్ని నెలకు చెల్లించనున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఇందులో ముఖ్యమైన విషయం గౌరవ వేతనం పెంపుదల2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి వర్తించేటట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి రామ్మోహాన్ నాయుడు

>> నాయుడు 2024 నుంచి ప్రధాని మోడీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖలో నూతన మార్పులు చోటు చేసుకున్నాయి. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు.

ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టిజి భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఈ నేపథ్యంలో దావోస్ ఆర్థిక సదస్సులో కీలకంగా వ్యవహరించిన కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకి గ్లోబల్ లీడరు అవార్డు లభించింది.ఈ క్రమంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సిఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వకారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహాన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటున్నట్లు సిఎం చంద్రబాబు వెల్లడించారు.

# వికసిత్ భారత్‌కు 7.8% వృద్ధిరేటు

>> మాట్లాడుతూ భారత దేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్‌భారత్) మారే దిశగా ఎకానమి స్థితిని విశ్లేషిస్తూ ప్రస్తుతం అమెరికా డాలర్లలో 2540 అయిన భారత జాతీయ ఆదాయం 8రెట్లే పెరిగి భారత్‌మిడిల్ ఇన్‌కం నుంచి హై ఇన్‌కం ఎకానమిగా మారాలని చెప్పారు. దీన్ని సాధించాలంటే వచ్చే 24 సంవత్సరాల పాటు సగటు అభివృద్ధి రేటు 7.8శాతం ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండు దశాబ్దాలలో భారత్ ఎన్నో సంక్షోభాలను అధిగమించి 8–9శాతం వృద్ధి రేటు సాధించిందని గుర్తు చేసి భవిష్యత్తులో మరింత స్థిరమైన అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో భారత వృద్ధికి మద్దతిచ్చే మూడు ముఖ్య అంశాలను ఆయన వివరించారు. తక్కువ ఆదాయం నుంచి అధిక ఆదాయంపైపు మార్పు, చైనా మరియు కొరియాలాంటి దేశాల మార్గాన్ని అనుసరించి భారత దేశానికి అభివృద్ధి అవకాశం ఉందని వివరించారు. డెమోగ్రాఫిక్ డివిడెంట్ యువజనాభా అధారంగా ఎక్కువ పొదుపు, మెరుగైన సేవల అందింపు, మరియు ఉత్పాదక పెరుగుతుందన్నారు. ఇన్ఫ్రాస్టక్చర్ మరియు సంస్కరణలు ప్రజాస్వామ్యంలో నెమ్మదిగా జరుగుతాయి అనీ భారత్ పట్టుదలగా ముందుకు సాగుతోందన్నారు. ఆటల్‌సెతు, కొత్త పార్లమెంట్ భవనం వంటి ప్రాజెక్టులు దేశ సామర్థ్యాన్ని చూపిస్తున్నాయని వివరించారు. తక్కువ ఉత్పాదకత కలిగిన మైక్రో ఎంటర్ ప్రైజస్‌నుంచి కార్మికులను ఎక్కువఉత్పాదక కలిగిన రంగాల వైపు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ప్రైవేటు రంగం మరియు, విధాన సంస్కరణలు ద్వారా సాధ్యమౌతుందన్నారు. ముఖ్యంగా కార్మిక మరియు భూమిసంస్కరణలు అత్యవసరమని పేర్కొన్నారు. ప్రశ్నోత్తర సమావేశంలో తయారి రంగంవృద్ధిలో అలస్యం జరిగిందని,దీనికి కారణంగా కఠిన కార్మిక చట్టాలను చెప్పారు. మీడియం ఎంటర్ ప్రైజస్ పెరగాలని, పరిశ్రమ ఆధారిత నైపుణ్య శిక్షణ అవసరమని పేర్కొన్నారు.కాలుష్యనియంత్రణ మరియు శక్తి భద్రత కోసం పునరుత్పాదక ఇంధన వనరులను వాడడం ద్వారా,, భారత్ సుస్థిర అభివృద్ధిని కొనసాగించవచ్చునని చెప్పారు. రాబోయే దశాబ్దంలో భారత దేశం 9–10 ట్రిలియన్ ఎకానమిగా మారే అవకాశం ఉందనే నమ్మకం ఉందని పనగారియా వివరించారు.హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగం నిర్వహించిన సమావేశంలో 16వ ఆర్థిక సంఘం సభ్యులు మరియుఢిల్లిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకానమి గ్రోత్ మాజీ డైరెక్టర్ ప్రొఫేసర్ మనోజ్‌పాండా పాల్గొన్నారు.

# గోవుల మృతిపై చెలరేగుతున్న 'రాజకీయం'

>>అనుమానాలకు తావిచ్చింది. కూటమి నేతలు విసిరిన సవాల్ స్వీకరించిన భూమన అందుకు సిద్ధమంటూ ప్రకటించారు. ఇదే సమయంలో కూటమి పార్టీకిచెందిన ఎమ్మెల్యేలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని గురువారం ఉదయం గోశాల వద్ద పెద్దఎత్తున నిరసన తెలిపేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కరుణాకర్‌రెడ్డి అబద్దపు ప్రచారాన్ని, ఆరోపణలను తిప్పి కొట్టాలని కూటమినేతలు పిలుపునిచ్చారు. మరోవైపు కూటమి ఎమ్మెల్యేలతోబాటు వైఎస్సార్సీ నేతలు కూడా భారీగా గోశాల వద్దకు చేరుకుంటారని సమాచారంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హార్షవర్ధన్‌రాజు ఆదేశాలతో అదనపు ఎస్పీ ఎ.రవి మనోహరచారి, తిరుపతి డిఎస్పీలు ఎం.భక్తవత్సలం, ప్రసాద్, భారీగా పోలీసుబలగాలు మొహరించాయి. దీనికిముందుగానే పోలీసులు తిరుపతి నగరంలో, గోశాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు తీసుకున్నారు. కూటమి ఎమ్మెల్యేలతోబాటు వైఎస్సార్సీ నేత భూమన కూడా భారీగా కార్యకర్తలతో రాకూడదని, గన్‌మెన్‌లతోనే గోశాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని కోరారు. అయితే వైఎస్సార్సీ నుండి కొంత విముఖత రావడంతో ముందస్తుగా వైసిపి నేతలను పోలీసులు గృహనిర్భంధం చేశారు. వారిలో కరుణాకర్‌రెడ్డిని కూడా పోలీసులు గృహనిర్భంధించారు.

**ఇంటివద్దే రోడ్డుపై నిరసన:**

టిడిపి కూటమి నేతలు గోశాల వద్ద గోవుల మృతిపై నేరుగా బహిరంగ చర్చకు రావాలని భూమన కరుణాకర్‌రెడ్డికి పిలుపునిచ్చారు. అయితే దీనికంటే ముందే పోలీసులు గృహనిర్బంధం చేయడంతో, తనను గోశాలకు వెళ్లనివ్వలేదని ఏకంగా ఇంటివద్దే పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనతో అక్కడ వాతావరణం మరింత టెన్షన్‌గా మారింది. ఈ సమయంలో గోశాలను పరిశీలించడానికి తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, వైసిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూమన అభినయ్‌రెడ్డి, చంద్రగిరి ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, మాజీమంత్రి ఆర్‌కె రోజా కూడా చేరుకోవడంతో కూటమి నేతలు మాటల యుద్ధం చేశారు. మరోవైపు ఎంపితో కలసి గోశాలలో ఉన్నపుడు ఓ దశలో ఇరువర్గాలు మాటామాటా చేసుకున్నారు. దీంతో పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు. ఈ నేపథ్యంలో యువనేత అభినయ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఎస్వీయూనివర్సిటీ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

**గుంపులుగా గోశాల వద్దకు రావద్దు:**

ఎస్వీగోశాల ఉన్న తుమ్మలగుంట ప్రాంతంకు ఏ పార్టీ నాయకులైనా గుంపులుగా రావద్దని పోలీసులు సూచించారు. కార్యకర్తలతో కాకుండా గన్‌మెన్‌లతో రావాలని, గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడి వెళ్లిపోవాలని కోరారు. అయితే అప్పటికే కూటమి పార్టీల ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, డాక్టర్ మురళీమోహన్, బొజ్జల సుధీర్‌రెడ్డి, డాక్టర్ థామస్,తిరుపతి నేతలు నరసింహయాదవ్, సుగుణమ్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, కంకణాల రజినీకాంత్‌నాయుడు, సిఆర్ రాజన్ ఇలా భారీగా చేరుకుని గోశాలలోని ఆలయం వద్ద వేచివున్నారు.

**భూమనకు స్వయంగా ఫోన్‌చేసి పిలిచిన బొజ్జల:**

గోశాలలో వందకుపైగా గోవులు మృతిచెందాయని వైసిపి నేత భూమన అబద్దపు ప్రచారం, ఆరోపణలపై కూటమి పార్టీల నేతలు చర్చకు సవాల్ విసిరారు. దీంతో పోలీసులు బయటకు రానీయలేదని భూమన కూటమినేతలకు తెలియజేశాడు. అయితే పోలీసు ఎస్కార్ట్‌మధ్య తీసుకువస్తామని, మీ అంగీకారం చెప్పాలని, జగన్ పాలనలో అక్రమాలు జరిగాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డికి ఫోన్‌లో సంభాషించాడు. అయితే పోలీసుల నుండి అనుమతి వస్తేగానీ రానని చెప్పి ఆయన రాలేకపోయారు. దీంతో గోవుల మృతిని రాజకీయ లబ్ధికోసం వాడుకోవాలని ప్రయత్నించిన వైఎస్సార్సీ నేతలు స్తబ్ధుగా ఉండాల్సి వచ్చింది.

## వారం - వర్జ్యం

తేది : 18-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.పంచమి సా.5.04
జ్యేష్ఠ ఉ.8.20
వర్జ్యం రా.9.35-రా.11.18
దు.ఉ.10.03-10.53, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.9.20-9.40, సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృషభం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వస్తువులు కొనుగోలు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురువుతాయి.

**కర్కాటకం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**కన్య :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. బంధువుల నుండి శుభవార్తలు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. శ్రమకు తగ్గిన ఫలితం దక్కదు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. అధిక శ్రమ.

**మీనం :** ఏ పని చేపట్టినా వాయిదా పడుతుంది. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కాశ్మీర్‌ను పాక్ ఎప్పటికీ మరిచిపోదు!

### పాక్ ఆర్మీ-చీఫ్ ఆసీమ్ మునీర్

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 17:** కశ్మీర్‌పై పాకిస్థాన్ మరోసారి నోరుపారేసుకుంది. ఇస్లామాబాద్‌కు కశ్మీర్ గొంతుకు వెళ్లే రక్తనాళం వంటిదని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ వ్యాఖ్యానించారు. కశ్మీర్‌ను పాకిస్థాన్ ఎప్పటికీ మర్చిపోదని, కశ్మీరీలను ఒంటరిగా వదిలిపెట్టబోమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రవాస పాకిస్థానీయుల సమావేశంలో పాల్గొన్న మునీర్ ఇతర దేశాల్లో ఉంటున్న పాకిస్థానీలు తమ ఉన్నతమైన భావజాలం, సంస్కృతిని మర్చిపోవద్దనీ, పిల్లలకు పాక్ చరిత్ర వివరిస్తూ ఉండాలని సూచించారు. తమ తాతలు ప్రతీఅంశంలో తాము హిందువుల కంటే భిన్నమైన వాళ్లమని భావించారనీ అదే రెండు దేశాల ఏర్పాటుకు పునాది వేసిందంటూ విషం చిమ్మారు. ప్రతి విషయంలో మనం హిందువులకంటే విభిన్నవారిమైన మన పూర్వీకులు నమ్మారు. మన మతం విభిన్నం. మన ఆచారాలు, సంస్కృతులు, ఆలోచనలు, ఆశయాలు పూర్తిగా భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. మనం రెండు విభిన్న దేశాలు, ఒకటి కాదు అని నమ్మారు కాబట్టే ఈ సిద్ధాంతం పుట్టింది. అందుకే పాకిస్థాన్ చరిత్రను మరిపోవద్దని మీ పిల్లలకు కచ్చితంగా చెప్పాలి. ఈ దేశాన్ని ఏర్పాటు చేయడానికి మన పూర్వీకులు చాలా త్యాగాలు చేశారు. మనం కూడా చేశాం. ఈ దేశ చరిత్రను మరిచిపోవద్దని ప్రతిఒక్కరినీ కోరుతున్నాను జనరల్ అసీమ్ మునీర్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ 13లక్షల ఆర్మీ ఏం చేయలేకపోయింది. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై మాట్లాడిన ఆయన 13 లక్షల బలమైన భారత సైన్యమే తమను ఏమీ చేయలేదనీ, ఉగ్రవాదులు పాకిస్థాన్ ఆర్మీని ఏం చేయగలరని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. బలూచిస్తాన్ వేర్పాటువాదాన్ని తమ సైన్యం అణచివేస్తుందని, మరో 10 తరాల వరకు కూడా ఉగ్రవాదులు విజయం సాధించలేరని చెప్పారు. పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలతో ఆ దేశ సైనిక నాయకత్వానికి ఇండో పాక్ ఘర్షణలను పరిష్కరించే ఉద్దేశం లేదని స్పష్టమైంది. ఆయన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా స్పందించే అవకాశం ఉంది.భారత్ కొట్టిన దెబ్బకు రియాక్షన్ ఇటీవల ఐక్యరాజ్యసమితివేదికగా శాంతి పరిరక్షక సంస్కరణ అంశంపై జరిగిన డిబేట్‌లో పాకిస్థాన్ కశ్మీర్‌పై చేస్తున్న విష ప్రచారాన్ని భారత్ ఎండగట్టింది.

## తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనా జలాంతర్గాములు!

**తైపీ, ఏప్రిల్ 17:** తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనాకు చెందిన శక్తిమంతమైన జలాంతర్గాముల కదలికలుపెరిగాయి. తాజాగా గూగుల్ మ్యాప్స్‌లో ఈ విషయం వెల్లడైంది. తైవాన్ సమీపంలోని చైనా నౌకాదళ స్థావరమైన క్వింగ్‌డావ్‌లో కనీసం ఆరు శక్తిమంతమైన జలాంతర్గాములు దర్శనమిచ్చాయి. ఎల్లోసీలో ఉన్న దీనిని చైనా తొలి సబ్‌మెరైన్ బేస్‌గా వ్యవహరిస్తారు. ఈ చిత్రాలను ఆస్ట్రేలియాకు చెందిన నావికాదళ నిపుణుడు అలెక్స్‌లక్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.జపాన్ సముద్రం, తూర్పు చైనా సముద్రజలాల్లోకి అత్యంతవేగంగా జలాంతర్గాములు ప్రవేశించేందుకు క్వింగ్‌డావ్ స్థావరం అనుకూలం. ఇక్కడ రెండు టైప్ 091, 093ఏ జలాంగర్గాములు నిలువగా.. మరో గుర్తుతెలియని సబ్‌మెరైన్‌కూడా ఉంది.

ప్రస్తుతం దానిని విచ్ఛిన్నంచేస్తుండి ఉంటారని పేర్కొన్నారు. ఇక అదే చిత్రంలో టైప్092 జలాంతర్గామి కూడా కనిపిస్తోంది. దీని స్థానాన్ని సరికొత్త టైప్ 094తో భర్తీ చేయనున్నారు. బీజింగ్‌తో ఉద్రికత్తలు పెరుగుతున్న వేళ తైవాన్ వార్షిక హాన్‌కుయాంగ్ యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టింద. అవి 14 రోజులపాటు జరగనున్నాయి. 2027లో చైనా ఆక్రమిస్తుందనే అంచనాలను దృష్టిలో పెట్టుకుని వీటిని నిర్వహిస్తున్నట్లు తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ పేర్కొన్నారు.

# రైతులకు అండగా నిలవాలి

>> బకాయిలను చెల్లించడం జరిగింది అన్నారు... కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందన్నారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపేరన్నారు. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు... ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగింది అన్నారు.నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్‌వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రతి కార్డుదారుని సకాలంలో రేషన్ అందాలన్నారు.



## తిరుమలలో అపచారాలపై పవన్ ఎందుకు మాట్లాడటంలేదు

**- మాజీ మంత్రి రోజా**

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మాన్ని కాపాడతామన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇవాళ తిరుమలలో అపచారాలు జరుగుతుంటే ఎందుకు మాట్లాడటంలేదని మాజీమంత్రి ఆర్‌కె రోజా ప్రశ్నించారు. ఎక్కడో ఏదో జరిగితే స్పందించి మాట్లాడే ఆయన తిరుమల విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేసి ఎక్కడో ఏదో జరిగితే మాట్లాడే ఆయన అపచారాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. తప్పుచేసిన వారిని శిక్షించాలని ఎందుకు నిలదీయడంలేదని అన్నారు. ఇదేనా పవన్‌కల్యాణ్ చిత్తశుద్ధి..పదవులు ఇచ్చి ప్యాకేజీలు ఇస్తే నోరు పెగలదా అని రోజా వ్యంగ్య విమర్శలు చేశారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె తిరుపతికి వెళ్ళి టిటిడి ఎస్వీగోశాల వద్ద ధర్నాలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. గోశాలలో గోవుల మృతిపై మాట్లాడాలని, ప్రభుత్వంలో తప్పులపై నిలదీయాలని సూచించారు.

# రాజధానిపై నారాయణ మంత్రం

- అమరావతి రాజధానిలో పడిపోయిన ప్లాట్ల ధరలు
- ల్యాండ్‌బ్యాంక్ కోసమే ఎత్తుగడ అంటున్న రైతులు

**- ఆందోళన వద్దు మంత్రి నారాయణ**

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో తమప్లాట్లకు ధరలకు రెక్కలు వచ్చిన ఆనందంలో ఉన్న రైతుల ఆశలపై నీళ్లు పోసినట్లు అయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.రాజధాని అవసరం కోసం ఇంకా 44వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందనిరాష్ట్ర పురపాలక శాఖమంత్రి నారాయణ సూచనప్రాయంగా వెల్లడించారు .దాదాపు అవసరమైన వేల ఎకరాలను చుట్టుపక్కల 4మండలాల్లో సేకరించే అవకాశం ఉందని మంత్రి వివరించారు.100ఏళ్ల ముందు చూపుతో ముఖ్యమం త్రి రాజధాని అవసరాలకు ఉపయోగపడేలా అలోచనలు చేశారన్నారు.ఇందులో భాగంగానే ప్రపంచస్థాయి విమానాశ్రయం,రైల్వే జంక్షన్, పర్యాటక ప్రదేశాలు,క్రీడామైదానాలు నిర్మించే విధంగా ప్రణాళిక రూపొందించాలని భావిస్తున్నారు.ఇప్పటికే కొన్ని గ్రామాల రైతులు మాభూములు పూలింగ్‌కు ఇస్తామని ముందుకు వచ్చిన విషయం గతంలోజరిగింది,అయితే దాదాపు 60వేల కోట్లు నిధులు అమరావతి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది.గతంలో కూడా సీఆర్డిఏ కోర్ కాపిటల్ విషయంలో ప్రకటనలకు విరుద్దంగా నిర్ణయించారు.గత వారం రోజులుగా కొనుగోలు దారుల రాక గతంలో ఇచ్చిన అడ్వాన్స్ వదులుకొని మా రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్న పరిస్థితి ఏర్పడింది.ఇంత జరిగిన తర్వాత ఎలాంటి ఆందోళనవ వద్దు అనిచెప్పండం ఎంటని ప్రశ్నిస్తున్నారు.కానీ రైతులకు అందిన సమాచారం ప్రకారం ఈ ప్రకటన విడుదల చేసిన అనంతరం పక్క మండలాల్లో తక్కువ ధరలకు భూములు వస్తున్న నేపద్యంలో కొనుగోలు దారులు భూములు కొంటున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా 8వేల ఎకరాలు ల్యాండ్ సిఆర్‌డిఏ కి ఉందని చెప్పారు.కానీ ఇప్పుడు కేవలం 2వేల ఎకరాలు మిగిలిందని మంత్రి ప్రకటించారు.ఈ నేపద్యంలో మంత్రి లంక గ్రామాల్లో పర్యటించడం కొన్ని అనుమానాలకు దారీ తీస్తుందన్నారు.33,000ఎకరాలు స్వీకరించిన భూమితోపాటు ప్రభుత్వ భూములు ఉన్నాయని ఆ వివరాలు తెలియజేయకపోడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఆ భూములను కేటాయించిన వివరాలు ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.రాజధానిలో భూముల ధరలు పడిపోవడం వెనక ప్రభుత్వం లోని కొందరి హస్తం కూడా ఉందని విమర్శలు రైతుల నుంచి వినిపిస్తుంది

# భూమనను గృహనిర్భంధం చేయలేదు

**- తిరుపతి ఎస్పీ**

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** గోశాలలోగోవుల మృతిపై రాజకీయపార్టీల నేతలు సవాళ్ళు ప్రతిసవాళ్ళు నేపద్యంలో వైసిపి నేత,మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని పోలీసులు గృహనిర్భందం చేయలేదని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హార్షవర్ధన్‌రాజు వివరణ ఇచ్చారు. ఆయన్ను పోలీసులు గృహనిర్భందం చేశారనే వార్తలను ఖండించారు. టిటిడి గోశాలకు వెళ్ళడానికి భూమనకు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే రెండు పార్టీల నేతలు ఒకేసమయంలో వెళ్లకూడదని, వ్యక్తిగత భద్రతా సిబ్బందితో మాత్రమే వెళ్ళవచ్చని సూచించామని ఎస్పీ తెలిపారు.

# అధికార బలంతో కాంగ్రెస్‌ను అణచివేయాలని చూస్తే ప్రతిఘటిస్తాం

**- సోనియా,రాహుల్‌పై అక్రమకేసులు ఎత్తివేయాలి**

**- తిరుపతిలో కాంగ్రెస్ నేతల నిరసన**



**తిరుపతి, ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో అధికారంలో ఉన్నామని, ఇకపై తామే ఉంటామని బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై చార్జిషీట్లు నమోదు చేయడాన్ని తిరుపతి కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తిరుపతినగర అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తోందాన్నరు. అప్రజాస్వామికంగా మోడీ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఓ కేసులో లింకుపెట్టి పార్టీ గుర్తింపును రద్దుచేయాలని కుట్రచేయడం బిజెపి నేతల అసలు రంగు బట్టబయలు అవుతుందన్నారు.

# అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసులకు అవార్డులు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** నేర శోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులకు డిజిపి హారీష్‌కుమార్ గుప్తా ఎబిసిడి అవార్డులను అందజేశారు. ఆ మేరకు డీజీపీ కార్యాలయం నేడు సమాచార పత్రాన్ని విడుదల చేసింది.పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పి అద్నాన్ నయూమ్‌ఆస్మి నేతృత్వంలోని టీమ్ హత్య కేసును అత్యంత సమర్ధవంతంగా శోధించినందుకు ప్రథమ బహుమతిని, శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న నేతృత్వంలోని టీమ్‌కు శిశువు హత్యకు సంబంధించి 26 ఏళ్ల పాత కేసును చేధించినందుకు ద్వితీయ బహుమతికి ఎంపిక చేశారు. విజయనగరం జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ నేతృత్వంలోని టీమ్‌కు సైబర్ క్రైమ్ (డిజిటల్ అరెస్ట్) కేసును చాకచక్యంగా చేధించినందుకు తృతీయ బహుమతిని గుంటూరు జిల్లా ఎస్‌పి ఎస్ సతీష్‌కుమార్ నేతృత్వంలోని టీమ్‌కు చేబ్రోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక హత్య కేసును చాకచక్యంగా చేధించినందుకు కూడా తృతీయ బహుమతిని అందజేశారు. సకాలంలో నిందితులను అరెస్ట్ చేసినందుకు పోలీస్ అధికారులను డిజిపి అభినందించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో కౌంటర్‌వేయాలని హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల అనుమానస్పద మృతి పట్ల దాఖలైన కేసులో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డిజిపి, సిట్ డిఎస్‌పి, సిబిఐలకు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి ఘటనపై అనుమానాలు ఉన్నాయని, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కెఏ పాల్ వేసిన పిల్, ఇదే తరహాలో రాజమండ్రికి చెందిన దాడి నాగేశ్వరరావు మరో పిల్‌ను కలిపి బెంచ్ విచారించింది. పోస్టుమార్టం నివేదికతోపాటు సిసిటివి ఫుటేజ్, ఇతర సాక్ష్యాలన్నింటినీ భద్రపరిచేలా పోలీసులకు ఉత్తర్వులివ్వాలని పాల్ కోరారు. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా తప్పుగా చెబుతున్నారని, తప్పుడు వీడియోలతో మృతిపై సందేహాలు రేకెత్తేలా చేశారని, ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్ ప్రణతి వాదిస్తూ, ప్రవీణ్ మద్యం తాగి బైక్ నడిపి ప్రమాదానికి గురై మరణించారని చెప్పారు. కౌంటర్ వేస్తామని చెప్పడంతో విచారణ వాయిదా పడింది.

# డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలి

**- తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలి**

**- టిటిడికి అసెంబ్లీ అంచనాల కమిటీ సూచన**



**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నవతరానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని ఏపి అసెంబ్లీ అంచనాల కమిటీ సూచించింది. తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడిసేవలపై ప్రకటనలు ఇవ్వాలని,టిటిడి వసతి గృహాల్లో అన్ని చోట్ల శ్రీవేంకటేశ్వరస్వామి ,పద్మావతి అమ్మవారి చిత్రపటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టిటిడి సేవలను కమిటీ సభ్యులు అభినందిస్తూ పలు అంశాలపై సూచనలు చేశారు. గురవారం ఉదయం అసెంబ్లీ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుల్ల జోగేశ్వరరావు, సభ్యులు భూమా అఖిలప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డాక్టర్ వాల్మీకి పార్థసారధి, పాశం సునీల్‌కుమార్, వరుదు కళ్యాణి, పెన్మమ్మత్స వరాహ వెంకట సూర్యనారాయణరాజు, ఏలూరు సాంబశివరావు, టిటిడి ఇఒ శ్యామలరావు, .జెఇఒ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణతో కలసి కమిటీ సమావేశమైంది. శ్రీవారి భక్తులకు అందిస్తున్న సేవలపై అంచనాల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం సేవలకు సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని అన్నారు. శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా సేవలందించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులూకావాలని కోరారు. గురువారం ఉదయం ఈ కమిటీ ఆలయంలోనికి చేరుకుని తొలుత శ్రీవారిని దర్శించుకున్నారు.

# గ్రామ కంఠాల సమస్య తొలగించ లేదు: కన్నెధార శివశంకర్

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త : ఇప్పటికీ** గతంలో రైతులు భూ సమీకరణ ద్వారా ఇచ్చిన భూములకు సంబందించి గ్రామకంఠాల సమస్య తొలగించలేదని పెదపరిమి రైతు కె.శివశంకర్ తెలిపారు.కొందరి రైతులకు ప్లాట్లు ఎండోమెంట్స్ ల్యాండ్లను చెరువుల్లోనూ రెవెన్యూ డొంకలు రోడ్లలోనూ కేటాయించారని వారికి న్యాయం చేయకుండానే పదేళ్ళు గడిచిందని విమరి ్శంచారు.పక్క గ్రామాల రైతులు గత ఐదేళ్ళుగా భూములిచ్చి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో చూశామని తెలిపారు.ప్రభుత్వం భూములు సేకరించే అంత ఉత్సాహం వారి సమస్యలు పరిష్కరించే విషయంలో చిత్తశుద్దిలేదని అర్ధమైందన్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే తిరిగి ఇబ్బందులు వస్తాయని రైతన్నలకు తెలిసిందని ఇలాంటి సందర్భాల్లో భూములిచ్చే విషయంలో మేము సిద్దంగా లేమని తెలిపారు.

# మంత్రి నారా లోకేష్‌పై ట్విట్టర్‌లో పోస్టు

**- చిత్తూరులో కృష్ణవేణిపై కేసు నమోదు**

**చిత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై ఎక్స్(ట్విట్టర్) వేదికగా అనుచిత వాఖ్యలు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణవేణిపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త కృష్ణవేణి ఎక్స్(ట్విట్లర్) వేదికగా బుధవారం అనుచిత వాఖ్యలు చేశారు. అలాగే మంత్రి నారా లోకేష్ ఫోటోలను మార్ఫింగ్ చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్గించే విధంగా ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు పెట్టారు. ఈ విషయంపై చిత్తూరు నగరంలో నివాసం వుంటున్న తెలుగుదేశం కార్యకర్త, మంత్రి నారా లోకేష్ అభిమాని శ్రీనివాసబాబు తమ అభిమాన నేత, మంత్రి నారాలోకేష్‌పై ఒక పార్టీకి చెందిన మహిళ సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ అసభ్యకర మార్ఫింగ్ ఫోటోలు పెట్టి మంత్రి నారా లోకేష్‌ను అప్రతిష్టపాలు చేసిందని బుధవారం వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ కృష్ణవేణిపై సిఆర్‌నెం.48/2025 అండర్ సెక్షన్ 196(1), 353(2), 352, 336(3), 336(4), బిఎన్ఎస్, 66-ఇటిఎ-2000-2008 కింద కేసు నమోదు చేశారు. ఇప్పటికే కృష్ణవేణిని పోలీసులు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అరెస్టు చేసి ఆంధ్రకు తీసుకువచ్చి పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులపై విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం కొత్తగా చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో కృష్ణవేణిని చిత్తూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచే అవకాశాలు వున్నాయి.

# మృతదేహం డోర్ డెలివరీ కేసులో ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల సుబ్బారావు

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య,అనంతరం అతని మృతదేహాన్ని డోర్‌డెలివరీ చేసిన కేసులో ఏపీ ప్రభుత్వం ప్రత్యేక న్యాయవాదిని ఏర్పాటు చేసింది..ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు ప్రత్యేక న్యాయవాది సహకరిస్తారు. తన వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న కాకినాడకు చెందిన వీధి సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎంఎల్‌సీ అనంతబాబు హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసినట్లు అభియోగాలున్నాయి. ఈ కేసు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. అప్పటి ప్రభుత్వం వ్యవహరించిన తీరు పోలీసుల దర్యాప్తుపై ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ న్యాయవాది హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ల సుబ్బారావు తీవ్ర పోరాటం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసును ప్రత్యేకంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో గతంలో ఇదే కేసుపై న్యాయపోరాటం చేసిన ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# లిక్కరు స్కాంలో ఎంపి మిథున్‌రెడ్డి విచారణను రికార్డు చేసే అంశాన్ని పరిశీలించాలి: హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం వ్యవహారంలో ఏపీ సిట్ జారీ చేసిన నోటీసులపై ఎంపీ మిథున్ రెడ్డి హైకోర్టునుఆశ్రయించారు. మద్యం కుంభకోణంలో ఈ నెల18న విచారణకు రావాల్సిందిగా మిథున్ రెడ్డికి ఏపీ సిట్ నోటీసులు ఇచ్చింది. విచారణ సందర్భంగా న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చింది.విచారణను రికార్డు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది.లిక్కర్ స్కాంలో రేపు ఉదయం 11 గంటలకు మిథున్ రెడ్డి సిట్ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో విచారణకు రావాల్సిందిగా మిథున్ రెడ్డికి ఏపీ సిట్ నోటీసులు జారీ చేసింది. రేపు ఉదయం విజయవాడలోని సీపీ కార్యాలయంలోని ఏపీ సిట్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని, దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర సమాచారం తమకు అందించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**కార్పొరేషన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** కడప రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కడప నకాష్ వీధికి చెందిన సోను(23) జులాయి గా తిరిగేవాడు. ఇతనిపై గతంలో రెండు గంజాయి కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిన్న పోలీసులు గంజాయి కేసులో సోను అదుపులోకి తీసుకొని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. రాత్రి ఉన్నఫలంగా సోనుకు కడుపు నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడికి రాగానే మృతి చెందాడు. కానీ సోను పోలీస్ స్టేషన్ లోని బాత్రూంలో తన చొక్కాతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. కానీ పోలీసులు ఆ విషయాన్ని ధ్రువీకరించలేదు. మృతుడి తల్లి మాత్రం తన కుమారుడు కడుపు నొప్పితోనే చనిపోయాడని మీడియాకు వెల్లడించారు.

ఆత్మహత్య చేసుకున్నాడా లేదా కడుపునొప్పితో మృతి చెందాడు అనేది తెలియ రావడం లేదు. పోలీసులు మాత్రం ఏ విషయాన్ని స్పష్టం చేయడం లేదు.

# సిట్ దర్యాప్తుతో బట్టబయలు కానున్న వైఎస్ఆర్సీ బండారం

**-ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకే టిటిడి గోశాల ఆవుల మరణం అంటూ డ్రామాలు**

**-ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్**

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తాము చేసిన తప్పుల కర్మ వెంటాడుతుందని, వారు అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అవకతవకల బండారం సిట్ దర్యాప్తుతో బట్టబయలవుతుందనే భయంతో ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు టిటిడి గోశాలలో ఆవులు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మరణించినట్లు భూమన అసత్య ప్రచారాలు చేయటం మొదలు పెట్టారని, దీని వెనుక వైఎస్ జగన్మోహనరెడ్డి కుట్ర ఉందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ శరపరంపరగా ధ్వజమెత్తారు. రఘురామ్ గురువారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాల్సి ందిపోయి, అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకోవాలని యుక్తులు పన్నుతున్నారని, కూటమి ప్రభుత్వంలో ఇలాంటి చౌకబారు ఎత్తులు చెల్లనేరవని అన్నారు. భూమన కరుణాకరరెడ్డికి దేవుడి మీద నమ్మకం లేదని, ఇలాంటి వ్యక్తిని జగన్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ చేయటం వలన అక్కడ మాఫియా తరహాలో దేవుడి సొమ్ము దోపిడీ జరిగిందని ఆరోపించారు. టిటిడిలో 35 మంది బోర్డు సభ్యులను జగన్ నియమిస్తే హైకోర్టు కొట్టివేసిన విషయం గుర్తుచేసుకోవాలన్నారు. ఇంట్లో బైబుల్ చదువుతానంటూ తాను క్రిష్టియానిటీ అనే విషయాన్ని తానే వెల్లడించి, ఆలయ ప్రతిష్టను భంగ పర్చేందుకు కనీసం డిక్లరేషన్ కూడా ఇవ్వకుండా తిరుమలకు వచ్చి భక్తి నటించిన విషయం ప్రజలంతా గమనించారన్నారు. తిరుమలలో నెయ్యి కొనుగోళ్ళలో అవినీతి, ప్రసాదాల కల్తీ, గోశాల ఆవులకు కాలం చెల్లిన మందులు వాడటం, హరినాథరెడ్డి విజిలెన్స్ వారిని గోశాలకు రానివ్వకుండా అడ్డుకోవటం వంటి దుర్మార్గాల గురించి అందరికీ తెలిసిపోయిందన్నారు. తిరుమల శ్రీవారి పట్ల అనుచితంగా,

అవినీతిగా, అక్రమంగా ప్రవర్తించేవారికి ఎలాంటి దుర్గతి పడుతుందో చరిత్ర చెబుతోందని హెచ్చరించారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, గింజుపల్లి రమేష్, తాళ్ళూరి వెంకటేశ్వర్లు,

అమ్మనబోయిన రాణి, సంకా వెంకట్రావు, సంకా భాస్కర్, ఇన్నమూరి రాజు, షేక్ అన్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా పేద పిల్లల ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో పేద పిల్లల ప్రవేశాలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2025- 26 విద్యాసంవత్సరంలో ఒకటో తరగతి ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయని సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలో వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత గ్రామ సచివాలయం, మండల విద్యావనరుల కేంద్రం, సంబంధిత పాఠశాల నుంచి మే 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ఇతర విషయాల కోసం సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించవచ్చని, అదే విధంగా టోల్‌ఫ్రీ నెంబర్ 18004258599ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు నమోదు చేయాలని ఆదేశించారు.

# ల్యాండ్ బ్యాంక్‌కోసం ఇదో ఎత్తుగడ

**తుళ్లూరు బిజెపి నాయకులు మార్తా రవి**

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** అమరావతిలో మౌలికవసతులు కల్పించి రైతుల ప్లాట్లు అభివృద్ధి చేసి తర్వాత ప్రభుత్వం ఆలోచించి ముందుకు వెళ్లాలని బిజెపి నాయకులు మార్తా రవి అన్నారు.రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ప్రకటనలతో రైతులు గందరగోళంలో ఉన్నారన్నారు.

ఇప్పటికే మూడు మండలాల పరిధిలో 33,000వేల ఎకరాలు భూ సమీకరణ ద్వారా తీసుకొని పది సంవత్సరాలు గడిచిందని ఇంతవరకు ప్లాట్లో అభివృద్ధి గానీ మౌలిక వసతులు గానీ కల్పించలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వంశీ ళ్ళ 40,000వేల ఎకరాలు భూ సమీకరణ లేదా భూ సేకరణ ద్వారా సేకరించే ఆలోచన చేస్తామనటం సమంజసం కాదన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



# ప్రైవేటు వైద్య కళాశాలలకు డీమ్డ్ హోదా ఇవ్వడం కుదరదు

**వైద్య ఆరోగ్య శాఖ**

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలలను డీమ్డ్ హోదా ఇవ్వకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు దరఖాస్తు చేసిన వైద్యకళాశాలల యాజమాన్యాలకు ఎన్వోసీ ఇవ్వడం సాధ్యంకాదని వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేస్తూ లేఖలు పంపింది. డీమ్డ్ హోదా ఇస్తే ఫీజులు చెల్లించే స్థోమత లేని వారు తీవ్రంగా నష్టపోతారని వైద్య ఆరోగ్యశాఖ వ్యక్తం చేసిన అభిప్రాయంతో ప్రభుత్వం ఏకీభవించింది. రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలల్లో కొన్ని డీమ్డ్ హోదా కల్పించాలని కోరుతూ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం.

# లోయలో పడి దగ్ధమైన కారు - ఇద్దరికి గాయాలు

**సంగం ( నెల్లూరు), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** సంగం - కోరిమెర్ల రహదారిలో మలువు వద్ద కారు అదుపు తప్పి లోయలపడి మంటలు చెలరేగాయి.

కలిగిరి నుండి నెల్లూరు వెళుతున్న అదుపుతప్పి మలువు వద్ద కల్వర్టును ఢీకొని లోయలో పడి పోయింది. కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. కారులో మంటలు చెలరేగాయి. సమీపంలో ఉన్న కొందరు కారులో ఉన్న వారిని బయటకు తీశారు. ఇద్దరు వ్యక్తులకు మాత్రం తీవ్రగాయాలు అయ్యాయి.



వారిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయాలైన వారు నెల్లూరుకి చెందిన క్రాంతికుమార్,అజయ్,జష్వంత్ రేవంత్‌గా గుర్తించారు.సంఘటనా స్థలాన్ని సిఐ వేమారెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వార్త

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవ ప్రయత్నం ఈ రెండూ కార్యసాధన అనే రథానికి రెండు చక్రాలు.

న-డబ్ల్యు ఎమర్సన్

# కాగితాల్లోనే గిరిజన సంక్షేమం!

గిరిజన సంక్షేమం,అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని, వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నామని,ఒకపక్క నేతలు గొప్ప చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిజన పుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక పౌష్టికాహారం లోపించి అనేక మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది మన్యం బాలలు రేచీకటి, గ్లాకోమా, కేటరాక్ట్, విటమిన్ ఏ లోపంతో అంధులుగా మారడమేకాక అనేక రోగాలబారిన పడుతున్నట్లు తెలుస్తున్నది. అన్నిరోగాల మాట అటుంచి సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయిఅంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరి స్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. స్వాతంత్ర్యం వచ్చిఏడున్నర దశాబ్దాలు దాటినా ఇంకా అవిద్య, అజ్ఞానం, మూఢత్వం దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలకు గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారి దరికి చేరడం లేదనేది కాదనలేని వాస్తవం.వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు (ఐటిడిఏ) చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ దేశంలో వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి.బస్సుఎక్కని వారేకాదు కనీసం ఈనాటి వరకు బస్సును చూడనివారెందరో ఉన్నారు. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన గ్రామాలకు రోడ్లు వేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వయంగా ఆయా గిరిజన ప్రాంతాల్లో తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తూ అదే సమయంలో అన్నింటికంటే ముఖ్యంగా రోడ్లు వేయించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఇప్పటికీ వేలాదిగిరిజన గ్రామాల్లో కనీస ఆరోగ్యవసతి అటుంచి అది పొందేందుకు మైళ్ల దూరం కాలినడ కన పోవాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఉన్నాయి. గర్భిణీ స్త్రీలను, ప్రాణాపాయంలో ఉన్న రోగులను డోలె కట్టి కిలోమీటర్ల కొద్దీ మోసుకుపోవాల్సిన దురదృష్టపు పరిస్థితుల్లో గిరిజన గ్రామాలు కొట్టుమిట్టాడుతున్నాయి. వైద్యంవిషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. ఎండాకాలంలో నీరులేక ఎక్కడో చెలమల నుండో లేక రాళ్లమధ్యలో ఆగిఉన్న నీటిపైనే వారు ఆధారపడాల్సి వస్తున్నది. అందుకోసం మైళ్లకొద్దీ నడవాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇక ఈ ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్త నీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ లాంటి వ్యాధులు విజృంభించడం, వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైపోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా గిరిజన సంక్షేమం గూర్చి చెప్పున్న మాటలకు, ఆచరణలో చేస్తున్న దానికి పొంతన లేకుండాపోతున్నది. ఇతర విషయాలు ఎలా ఉన్నా గిరిజనుల విషయంలో ప్రధానంగా రహదారి వైద్యం, విద్య విషయంలో నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కేటాయించిన నిధులు వారి సంక్షేమానికే అందేలా చూడడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. కోట్లాది రూపాయలు ఇతర ప్రాంతాల కార్యక్రమాలకు మరలించే కార్యక్రమం నిరాటంకంగా జరిగింది. దీనిని గుర్తించిన ఆనాటి పాలకులు 1970లో సాంఘిక సంక్షేమ శాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటుచేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీంరావు తొలి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు ఎంతో కాలంగా మూలనపడి ఉన్న హేమండర్ఫ్ నివేదికలోని సిఫారసును అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏల ఏర్పాట్లకు నాంది పలికింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా ఆనాటి నుంచి వందలాది కోట్లు ఖర్చు పెడుతూనే ఉన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. భవనాలను నిర్మిస్తున్నారు. కానీ డాక్టర్లను కింది స్థాయి ఉద్యోగులను నియమిస్తున్నా వారిని అక్కడికి పంపి గిరిజనులకు అందుబాటులో ఉంచడంలో సఫలీకృతం కాలేక పోతున్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో గిరిజనులకు ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకాలు సన్నగిల్లిపోతున్నాయి. సరఫరా అవుతున్న మందుల్లో కూడా నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక విశ్వాసంసన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యం వైపు మొగ్గచూపుతున్నారు. ఇప్పటికీ పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడమేకాక అసువులు బాస్తున్న గిరిజనులు ఎందరో ఉన్నారు. సోకింది ఏ జబ్బో తెలియక నాటు వైద్యుల మందులతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ వచ్చీరాని వైద్యం తీవ్రప్రభావం చూపుతున్నది. ఓట్లకోసం ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు వేయడం మాని త్రికరణశుద్ధిగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ప్రధానంగా విద్య, వైద్యం, రోడ్లువంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య గానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



అరిస్టాటిల్

శత్రువుల నుంచి కాపాడుకోవాలంటే వాళ్లని మిత్రులుగా మార్చుకోవడమే ఉత్తమమైన మార్గం.



స్వామి వివేకానంద

# సుప్రీం తీర్పు గవర్నర్లకు మార్గదర్శకం!

***ఈ జడ్జిమెంట్‌తో తమిళనాడు ప్రభుత్వానికి 12 మంది వైస్‌ఛాన్స్‌లర్స్‌ను నియమించే అవకాశం కలిగింది. త్వరితగతిన ఆ బాధ్యత న్యాయ సమ్మతంగా పక్షపాతరహితంగా నిర్వహించినప్పుడే ప్రభుత్వానికి కష్టానికి తగ్గ ఫలితం దక్కినట్లవుతుంది. టాలెంట్‌తోపాటు అవినీతికి పాల్పడని విద్యాదక్షులకే ఈ పదవులు దక్కుతే అందరూ సంతోషిస్తారు. అయితే గవర్నర్ పదవిని శోభయామానంగా, గౌరవప్రదంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆ పదవికి నియమించబడ్డ వ్యక్తికే ఉంటుంది. గవర్నర్ హితుడిగా, స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా రాష్ట్రప్రభుత్వానికి ఉన్నప్పుడే ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ పదవికి నిజమైన స్థానం లభిస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుపైన మారెలాంటి నిర్ణయం వచ్చినా ఈ మూలసూత్రాన్ని ఏ గవర్నర్ విస్మరించకూడనిదిగా ఈ తీర్పు నిలిచిపోతుందని విశ్వసించడటంలో తప్పులేదు.***



రావులపాటి సీతారాంరావు

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి రాష్ట్రాలలో అధికారం లేనట్లయితే గవర్నర్ల పాత్ర ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రభుత్వాలకు ఇబ్బందికరంగా మారుతున్నది. చట్టసభలలో ఆమోదించిన బిల్లులు, ఒకసారి గవర్నర్ తిప్పి పంపినా మళ్లీ ఆమోదింప చేసి పంపిన తర్వాత కూడా గవర్నర్ ఆఫీసులోనే ఉంచుకొని రాష్ట్రపతికి పంపటం సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. తమిళనాడు గవర్నర్ ఆర్.యన్. రవి విషయంలో ఈ సందర్భంగా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వల్ల సెంటర్- సేట్ సంబంధాల మీద ప్రభావం ఎక్కువగానే ఉంటుందని భావించక తప్పదు. ఫెడరల్ వ్యవస్థ మీద గణనీయమైన ఒత్తిడి ఫలితంగా సుప్రీం తీర్పు ఆ వ్యవస్థ సిద్ధాంతాలను కూడా ఈ తీర్పులో ఉటంకించక తప్పలేదు. సుప్రీం జడ్జిమెంటుపై కేంద్రం అప్పీలు కూడా చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సుప్రీం కోర్టు తీర్పులో మూడు నెలల్లో ఆ బిల్లులను గవర్నర్ ఆమోదంతో తిరిగి రాకపోతే, అవి ఆమోదం పొందినట్లే అని స్పష్టంగా తేల్చిచెప్పింది. ఈ గడువును కేంద్రంలోని హోం శాఖ నిశితంగా పరిశీలిస్తున్నదని మీడియాలో వార్తలు వస్తున్నాయి. కేంద్రం ఏదోవిధంగా గవర్నర్ అధికారాలను కాపాడేందుకు చర్యలు చేపట్టబోతున్నదని కొందరు అధికారుల భోగట్టా! తీర్పులోని లోపాలను కేంద్రం లోతుగా అధ్యయనం చేస్తున్నది. అధికారులు ఒక అంశాన్ని పరిశీలనకు లేవనెత్తారు. రాష్ట్రపతి కానీ గవర్నర్ కానీ ఒక బిల్లుకు అనుమతి ఇవ్వకపోతే దాని గడువు ముగిసిపోయినట్లేనని విశ్లేషిస్తున్నారు. అయితే రాజ్యాంగంలోని 201లో ఈ నిర్దేశిత గడువు ప్రస్తావనలేదు. స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు రాగానే 10 బిల్లులకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి అసెంబ్లీ అధికారాలను చాటి చెప్పినట్లు విశ్లేషకులు న్యాయనిపుణులు భావిస్తున్నారు. కేరళ ప్రభుత్వం కూడా ఇలాంటి బిల్లులను చట్టాలుగా రూపొందింప చేసుకోవాలనే ప్రయత్నంలో ఉందని వార్తలు వెలువడుతున్నాయి. ఈ విషయం సమగ్రంగా పరిశీలించిన తర్వాత ఒకఅంశం ప్రముఖంగా అందరి దృష్టిలోకి వచ్చింది. రాష్ట్ర శాసనసభలు ఆమోదించే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోటానికి కాల పరిమితిని నిర్ధిష్టంగా నిర్ధారించటం ఇదే మొదటిసారి. గవర్నర్లు బిల్లులను రాష్ట్రపతికి పంపే విషయంలో ఆర్టికల్ 201 తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరిస్తుంది. ఈ ఆర్టికల్ ఆ కాలపరిమితిని ప్రస్తావించలేదు. ఈ సందర్భంగా కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఒక చిత్రమైన వ్యాఖ్యను చేయడం గమనార్హం. జడ్జీల వద్ద పెండింగ్ కేసులకు జాప్యం ఉన్నట్లే గవర్నర్ల వద్ద కూడా జాప్యానికి కారణాలుంటాయని చెప్పారు. అదికూడా ఆలోచించాల్సిన విషయమే కదా అని న్యాయకోవిదులు భావిస్తున్నారు. అయితే జస్టిస్ జె.పి పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు ఒక విధంగా సెంటర్,స్టేట్ సంబంధాల విషయంలో స్పష్టత ఇచ్చినట్లయింది. ఫెడరల్ సూత్రాలు ప్రజాస్వామ్యాన్ని ఆచరించే దేశాలు విస్మరించకూడదన్న సూచన బలంగా వినిపించినట్లయింది. ఈ తీర్పుకు ఏవైనా అడ్డంకులు వచ్చి, తొలిగిపోతే పరిపాలనాపరంగా రాష్ట్రాలకు ముఖ్యంగా శాసనసభలు తీర్మానించిన బిల్లుల విషయాల్లో స్వతంత్రంగా వ్యవహరించే వెసులుబాటు




రాజ్యాంగం రాష్ట్రాలకు ఇచ్చిందన్న మూలసూత్రాన్ని తీర్పు బలపరిచ్చినట్లయింది. గవర్నర్లు కూడా ఏ విధంగా వారి వారి రాజ్యాంగ విధులను నిర్వహించాలో తెలపటమే కాకుండా కొన్ని పరిమితులు అంతర్లీనంగా ఉన్నాయన్న రాజ్యాంగ సూత్రాన్ని నొక్కివక్కాణించినట్లయింది. బాధ్యతల నిర్వహణ పట్ల కూడా వారి స్పష్టతను ఎరుక పరిచిందని న్యాయనిపుణులు సంతోషపడుతున్నారు. గవర్నర్లకూ రాష్ట్రాలకూ, (ముఖ్యంగా కేంద్రంలో అధికారం లేకపోవటంతో) రాష్ట్రాలతో విభేదించి కేంద్ర ప్రభుత్వాన్ని అనుసరించి నడిచే గవర్నర్లకు వైస్‌ఛాన్సలర్ల ఎంపిక విషయం సమస్యల వలయంగా మారింది. వైస్ ఛాన్సలర్ల ఎంపిక నియామకాల అంశంలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర పరిమితంగా ఉందని నమ్మె గవర్నర్లు ముందు ముందు జాగ్రత్తగా వ్యవహరించక తప్పదేమో! గవర్నర్లు యూనివర్సిటీల ఛాన్సలర్స్‌గా వ్యవహరిస్తారు కాబట్టి ప్రతిసారీ ఈసమస్య ప్రభుత్వాలనూ గవర్నర్లను ఇబ్బంది పెట్తున్నది. ప్రభుత్వాలు ప్రజల చేతఎన్నుకోబడ్డవి. కేవలం టిట్యులర్ హెడ్‌గా ఉన్న గవర్నర్లకు ఈ అధికారం పూర్తిగా రాజ్యాంగం దఖలు చేయలేదనే వాదన రాష్ట్ర ప్రభుత్వాలది.సమస్యకు జవాబు దొరకక ఇరుపక్షలూ 'ఇగో'తో తలపడుతున్నాయి. ప్రజలకు జవాబు దొరకని ప్రశ్నగా మారిపోయింది. సుప్రీంకోర్టులో దీనికి సంబంధించిన బిల్లుల నిలుపుదలను తమిళనాడు ప్రభుత్వం ఛాలెంజి చేయడంతో ఈ తీర్పు రావటం గమనించదగ్గ విషయమయింది. తమిళనాడులో గవర్నరు బదులుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వైస్‌ఛాన్స్‌లర్స్‌ను నియమించే అధికారాన్ని ఇచ్చే బిల్లును రియడాప్ట్ చేసిన తర్వాత కూడా గవర్నర్ రవి వీటిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నిర్ణయం కోసం పంపటం వల్ల ఈ లిటిగేషన్ సుప్రీంకోర్టు దాకా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వెళ్లాల్సివచ్చింది. సుప్రీంకోర్టు, రాష్ట్రపతి అంగీకరించినట్లుగానే భావించాలి అని తీర్పు చెప్పటం కేంద్రానికి, రాష్ట్ర గవర్నర్‌కు శరాఘాతంలా తగిలింది. ఈ తీగడొంకను కదిల్చింది. గవర్నరు ఈ విధంగా చేయడాన్ని సుప్రీంకోర్టు తీర్పులో తప్పుపట్టింది. సుప్రీం ఈ తీర్పులో వాడిన పదజాలం దాదాపు టిట్యులర్ హెడ్స్ పనితీరును జల్లెడ పట్టినట్లుగా ఉంది. రవి గవర్నర్‌గా రాజీనామా చేయతగ్గ తీర్పు ఇది. సహజ వాతావరణంలో పనిచేయడం అటు కేంద్రంలోని పెద్దలూ, రాష్ట్రాలలోని గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడో వదిలిపెట్టారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన దేశంలో ప్రభావితం చేసే విధంగా ప్రవేశం ఇవ్వలేదు కానీ ఈ తీర్పువల్ల ఆర్టిఫిషియల్ వాతావరణంలో కేవలం పదవిని ఆధారం చేసుకొని పాలన ప్రతి వ్యవస్థా చేస్తున్నదన్నది మాత్రం పూర్తిగా తేటతెల్లమయింది. కేంద్రం తనను గవర్నర్‌గా చేసింది కాబట్టి రవి డి.యం.కె ప్రభుత్వాన్ని ఇరుకులో పెట్టటానికే ఈ బిల్లుల తతంగం నడిపారని యన్.డి.ఏ కూటమి ప్రతి పనిని తప్పుపట్టే వారు అనుకుంటున్నా. సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాలతో కో ఆపరేటివ్ ఫెడరలిజం సూత్రాన్ని నమ్మేవారు ఏకీభవిస్తున్నారు. కేవలం గవర్నర్ రవిని మాత్రమే సుప్రీంకోర్టు తప్పుపట్టిందని అనుకోవడానికి వీలులేదు. ఇలాంటి బిల్లుల విషయంలో గవర్నర్లు ఏ విధంగా వ్యవహరించాలో సుప్రీంకోర్టు నిర్దేశించిందనే భావించాలి. స్క్రూటినీ పేరుతో రోజుల తరబడి బిల్లులను గవర్నర్లు ఉంచుకోవటం తగదని సుప్రీంకోర్టు చెప్పకనే చెప్పింది. రాజ్‌భవన్లు పారదర్శకంగా జవాబుదారీగా వ్యవహరించాలన్న రాజ్యాంగ సూత్రాన్ని అత్యున్నత న్యాయస్థానం వెలుగులోకి తెచ్చింది. ఈ జడ్జిమెంట్‌తో తమిళనాడు ప్రభుత్వానికి 12 మంది వైస్‌ఛాన్స్‌లర్స్‌ను నియమించే అవకాశం కలిగింది. త్వరితగతిన ఆ బాధ్యత న్యాయ సమ్మతంగా పక్షపాతరహితంగా నిర్వహించినప్పుడే ప్రభుత్వానికి కష్టానికి తగ్గఫలితం దక్కినట్లవుతుంది. టాలెంట్‌తోపాటు అవినీతికి పాల్పడని విద్యాదక్షులకే ఈ పదవులు దక్కుతే అందరూ సంతోషిస్తారు.అయితే గవర్నర్ పదవిని శోభయామానంగా,గౌరవప్రదంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆ పదవికి నియమించబడ్డ వ్యక్తికే ఉంటుంది.గవర్నర్ హితుడిగా,స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా రాష్ట్రప్రభుత్వానికి ఉన్నప్పుడే ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ పదవికి నిజమైన స్థానం లభిస్తుంది.సుప్రీంకోర్టు తీర్పుపైన మారెలాంటి నిర్ణయంవచ్చినా ఈ మూలసూత్రాన్ని ఏ గవర్నర్ విస్మరించకూడనిదిగా ఈ తీర్పు నిలిచిపోతుందని విశ్వసించడటంలో తప్పులేదు. ●

# వారసత్వ సంపదను కాపాడుకుందాం

బి.మధుపాళి

అంతర్జాతీయ మానవాళిని ఆకర్షిస్తున్న సహజ సిద్ధమైన లేదా మానవ నిర్మిత కట్టడాలు లేదా ప్రదేశాలను వారసత్వ కట్టడాలు (హెరిటేజ్ స్ట్రక్చర్స్)" లేదా"స్మారక చిహ్నాలు (మాన్యుమెంట్స్)" లేదా" ప్రదేశాలు (సైట్స్)" అని పిలుస్తారు. అత్యంత పురాతన దేవాలయాల నుంచి అత్యద్భుత కట్టడాల వరకు అన్ని ప్రదేశాలు అనాదిగా మానవ నాగరికత చిహ్నాలుగా, గత వారసత్వ సంపద పునాదులుగా కొనసాగుతూనే ఉన్నాయి. వారసత్వ కట్టడాలు, ప్రదేశాలు మానవ సమాజ మానసిక ఆరోగ్య ప్రదాతలుగా, మానవాళి గత చరిత్రకు సాక్షాలుగా గంభీరంగా నిలబడి ఉన్నాయి. మన పునాదులను పటిష్టపరుచుకోవడం, వాటి భద్రతకు నడుం బిగించడం నేటి ఆలోచనాపరమైన మానవాళి కర్తవ్యం. మనం నివసిస్తున్న ప్రదేశానికి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. వాటిలో పురాతన కట్టడాలు,గత వైభవం కలిగిన దేవాలయాలు, అద్భుత సహజ ప్రకృతి ప్రదేశాలు, మనం సగర్వంగా చెప్పుకునే వారసత్వ కట్టడాలుఉంటాయి. మన వారసత్వ కట్టడాలు, ఆకర్షణీయ స్థలాల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారడం, విపత్తులు/సంక్షోభాల విషవలయంలో చిక్కి విధ్వంసానికి గురికావడం జరుగుతున్న వేళ, మన వారసత్వ నిర్మాణాలను కాపాడుకోవాలనే సదుద్ధేశంతో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్" సంస్థ చొరవతో పాటు యునెస్కో సౌజన్యంతో ప్రతి ఏటా 18 ఏప్రిల్ రోజున ప్రపంచ దేశాలు అంతర్జాతీయ స్మారక చిహ్నాలు ప్రదేశాల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్)" లేదా ప్రపంచ వారసత్వ దినోత్సవం (వరల్డ్ హెరిటేజ్ డే)" పాటించుట 1983 నుంచి కొనసాగుతున్నది. వారసత్వ కట్టడాలు,ఇతర ప్రజాదరణ పొందిన కట్టడాలు తరతరాలుగా మానవాళి విజ్ఞానాన్ని, వినోదాన్ని, మానసిక ప్రశాంతతను, పర్యాటకాన్ని అందిస్తూనే ఉన్నాయి. వీటిని అపురూపంగా కాపాడుకో



వడం, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలను సత్వరమే తీసుకోవడం, మన సాంస్కృతిక వైభవ చిహ్నాలను సంరక్షి ంచుకోవడం, వాటిని జాతీయ గుర్తింపు కలిగిన కట్టడా లుగా నిలబెట్టడం మన కనీస కర్తవ్యమని గమనించాలి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్ ఏర్పడి 60ఏండ్లు పూరితి అవుతున్న శుభగడియల్లో 2025 అంతర్జాతీయ స్మారక చిహ్నాలు ప్రదేశాల దినోత్సవ ఇతివృ త్తంగా విపత్తులు, సంక్షోభాలతో ప్రమాదంలో వారసత్వ కట్టడాలు 60 ఏండ్ల ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యు మెంట్స్ అండ్ సైట్స్ సంస్థ పకడ్బందీ కార్యాచరణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రకృతి సహజ విపత్తులు, మానవ సాయుధ సంక్షోభాలు, వాతావరణ ప్రతికూల మార్పులతో మన వారసత్వ కట్టడాల ఉనికిప్రమాదపు అంచున నిలుస్తున్నవేళ ప్రభుత్వాలు, సంస్థ లు, వృత్తి నిపుణల కళాకారులు, పౌర సమాజం, యువత చేయిచేయి కలిపి మన గత ఘనచరిత్రను కాపాడుకోవడం విధిగా జరగాలి. ప్రపంచవ్యాప్తంగా యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదలు 1,092 ఉన్నాయి. వీటిలో అత్యధికంగా 845 సాంస్కృతిక, 209సహజ,38 మిశ్రమ కట్టడాలు లేదా ప్రదేశాలున్నాయి. ప్రపంచ దేశాల్లో అత్యధిక వారసత్వ కట్టడాల్లో ఇటలీలో 54,చైనాలో53, స్పెయిన్‌లో 47,జర్మనీలో44, ఫ్రాన్స్‌లో 44, ఇండియాలో 43 ఉన్నాయి. 2024లో భారతంలో 43వ యునెస్కోగుర్తింపు పొందిన కట్టడంగా అస్సాంలోని మెయిడమ్ అహోం రాజవంపు కట్టడాల జాబితాలో చేరింది. మన దేశంలోని యునెస్కో గుర్తింపు పొందిన 43 కట్టడాల్లో ముఖ్యమైనవిగా అజంతా గుహలు, ఎల్లోరా గుహలు,ఆగ్రాకోట, తాజ్‌మహల్,కోణార్క్ సూర్య దేవాలయం, మహాబలిపురం, కాజిరంగా నేషనల్ పార్క్, ఖజురాహో స్మారక చిహ్నం, ఫతేపూర్ సిక్రీ,కుతుబ్ మినార్, ఢిల్లీఎర్రకోట,రామప్పదేవాలయం,శాంతినికేతన్‌లాంటివి ఉన్నాయి. మన పునాదులను కాపాడుకుంటూ, గత వైభవ చిహ్నాలనుంచి ప్రేరణ పొందుతూ,వాటి నుంచి విజ్ఞానాన్నిపొందుతూ, పర్యాటక ప్రదేశాలుగా తలచి మానసిక ప్రశాంతతను పొందుతూ బాధ్యతాయుతంగా కొనసాగుదాం.

# ప్రజావాక్కు



## గాయాలే తెలియని వైద్యులు ఉంటారా?

ఒక కేసు విచారణలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ గాయాలు ఎలా ఉంటాయో తనకు తెలియదని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది! గాయాలు ఎలాఉంటాయో తెలియకుండానే వైద్యురాలిగా ఎలా పట్టాపొందారు? ఎలా వైద్య సేవలు అందించారు? అసలు తెలియనప్పుడు అసలు గాయాలే లేవని సర్టిఫికెట్ ఎలాఇచ్చారు? తెలియకుండానే సంతకంపెట్టి ఎవరో సంతకం పెట్టమంటే పెట్టానుఅంటే చట్టం అంగీకరించదు కదా? అసలు ఆవిడ వైద్యురాలిగా కొనసాగడానికి అర్హత లేదని ఆవిడ చెప్పిన సమాధానాలు ధృవీకరిస్తున్నాయి. ఆవిడను వెంటనే ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగించడమే కాకుండా వైద్యురాలిగా ఆవిడకు ఇచ్చిన పట్టా రద్దు చేయాలి! ఆవిడ ఇప్పటివరకు పొందిన వేతనం మొత్తం ప్రభుత్వం తిరిగి రాబట్టాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## నిపుణుల కమిటీ అవసరం

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఏర్పడింది అనడం కంటె రాష్ట్రప్రభుత్వమే ఇలాంటిపరిస్థితిని సృష్టించింది అని చెప్పడమే సమంజసంగా ఉంటుంది. పదవీ విరమణ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్ఇవ్వటం సంప్రదాయం. సిఎం రాష్ట్రం దివాలా తీసింది అన్నరీతిలో మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానా నిల్ అని చెప్తున్నారు. ఆదాయ మంతా గతప్రభుత్వం చేసిన అప్పులకువడ్డీలు చెల్లించడానికే పోతోందని చెప్తున్నారు. రాష్ట్ర ఖజానా నిల్ అయితే ఉచిత పథకాలకు డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

## రైళ్ల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి గుంతకల్లు మార్గంలో పగటిపూట చాలా తక్కువసంఖ్యలో రైళ్లనడుస్తున్నాయి. ఈ మార్గంలో ఎక్కువ రైళ్లు నడపవలసిన అవసరం ఉంది. చాలా మంది తరచు తమ పనుల నిమిత్తం విజయవాడకు వెళుతూ ఉంటారు. కావున అధికరైళ్లు ఈమార్గంలో నడపాలి. అలాగే పగటిపూట విజయవాడ నుంచి గుంతకల్లుకు ఎక్కువ సంఖ్య రైళ్లు నడుపుటకు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## లీవ్‌యాప్‌లో లోపాలు సరిచేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు కొరకు లెర్నింగ్ ఎక్సెలెన్స్ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) పేరుతో కొత్తయాప్‌ను తీసుకొచ్చింది. గతప్రభుత్వం ఉపాధ్యాయులకు అనేక యాప్స్ ఇవ్వడం దానితో పెరిగిన పనిఒత్తిడిని తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాలు ఆనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించగా ప్రస్తుత ప్రభుత్వం అన్నీ యాప్స్ ఒకే దానిలో పనిచేసేలా చేస్తామని కొత్తగా లీవ్‌యాప్‌ను తీసుకొచ్చింది. అయితే ఎలాంటి మార్పులు చేయకుండా ఒకే యాప్‌లో అనేక రకాల యాపులు పెట్టినందున ఉపాధ్యాయులపై ఉన్న పని ఒత్తిడిఏమాత్రం తగ్గలేదు.ఉపాధ్యాయులు తమపై ఉన్న యాప్ల భారం తగ్గించమని కోరుతుంటే, ఉన్న యాప్లను ఒకే యాప్‌లో ఉంచి పెద్ద మార్పు చేశామని ప్రభుత్వం చెప్పడం ఎంత వరకు సబబు. లేటెస్ట్ వర్షన్ ఫోన్స్‌లో లీవ్‌యాప్ పనిచేయడం లేదని చెబుతున్నారు. కాబట్టి ప్రభుత్వం లీవ్ యాప్‌లో లోపాలు సవరించాలి. యాప్ అన్నీ మొబైల్స్‌లో పని చేసేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఉపాధి హామీని కొనసాగించాలి

ఉపాధి హామీ పథకంలో భూమిఅభివృద్ధి కార్యక్రమాన్ని కొనసాగించాలి. ఈపనిని కొనసాగించడంవల్ల ఎక్కువ మందికి ఉపాధి హామీ పని దొరికే అవకాశం ఉంది. అంత మాత్రమే కాదు నిరూపయోగమైన భూమి సాగుయోగ్యముగా తయారు అవుతాయి. సాగు యోగ్యంగా తయారు అయిన తరువాత రైతులు భూమి లో పంటలు వేసుకుంటారు అటు తరవాత కూలీలకు కూడా పని దొరుకుతుంది. ఇంత బృహత్తరమైన పనిని చేయగలిగే పనుల జాబితా నుండి తీసివేయడం దుర్మార్గం.

-భారత అవినాష్, జనగామ

## ధారావాహికలను సెన్సార్ చేయాలి

ప్రస్తుతం టీ.వీల్లో అన్నిఛానల్స్‌లో ప్రసారమయ్యే ధారావాహికలలో ఎక్కువగా ఇతరులకు హాని కలిగించడం, వివాహేతర సంబంధాలు, తనకు కావాల్సింది దక్కించుకునేందుకు ఏమైనా చేయడం లాంటివి చూపిస్తున్నారు. కొన్నిసందర్భాల్లో హద్దులు మీరి అసభ్యకర దృశ్యాలు, అసభ్యకర దుస్తులు ధరిస్తున్న దృశ్యాలు ఎక్కువగా నేటియువతరంపై ప్రభావం పడవచ్చు. సినిమాలు మాదిరిగానే సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ పొందిన తర్వాతే టీ.వీల్లో ధారావాహికలు ప్రసార్ధయ్యేలా చర్యలు తీసుకోవాలి.

- డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

# సర్వోదయ దార్శనికుడు 'ఆచార్య వినోబాభావే'



కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులవుతారు అని ఒక మహాకవి పలికిన మాటలు ఆచార్య వినోబా భావే విషయంలో అక్షర సత్యాలు. ఎందుకంటే ఒక మనిషి తన ధృఢమైన సంకల్పంతో ఉక్కు మనిషిగా మారి తనను తానే సైన్యంగా చేసుకుని, ఎన్నో గాయాలతో, రుగ్మతలతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారతీయ సమాజాన్ని సంస్కరించి చక్కదిద్దే భాధ్యతను తన భుజాలకెత్తుకున్నాడు. సంక్రమించిన స్వాతంత్ర్యాన్ని, కొత్తగా ఏర్పాటైన రాజ్యాంగాన్ని, పరిపాలనా పరిస్థితులను ప్రజలు అప్పుడప్పుడే అర్థం చేసుకుంటున్న రోజులవి. మరో పక్క ఆంగ్లేయులు తమ స్వార్థం కోసం ప్రోత్సహించిన చిన్న చిన్న సామ్రాజ్యాలు, వాటిని ఏలుతున్న రాజులు ప్రభుత్వానికి, ప్రజలకి తలనొప్పిగా మారి ఉన్న అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వినోబా భావే అడుగులు తడబడలేదు. తాను స్వీకరించిన దృడ సంకల్పం ముందు, తాను గురి పెట్టిన మహా లక్ష్యం ముందు ఇదేమి పెద్దవి కాదన్న విశ్వాసంతో "భూదాన్" అనే నినాదాన్ని పట్టుకుని, నిబ్బరంగా, నిరాడంబరంగా, ఒక్కడుగా సభ్య సమాజంలోకి తన అడుగులు ముందుకేశాడు ఆచార్య వినోబా భావే.. అదే భూదాన్ ఉద్యమానికి భారమైన. ఎంతో భాధ్యత కలిగిన మొట్ట మొదటి అడుగు. దక్షిణ భారత దేశంలోని మద్రాస్ రాష్ట్రంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రత్యేకమైన పరిస్థితులను, వాటి తీవ్రతను తన సహచర ఉద్యమ స్ఫూర్తిపరులకు వివరించి, అప్పటికి జరగవలసిన జాతీయ సర్వోదయ 3వ వార్షిక సదస్సును ఈ ప్రాంతంలోనే నిర్వహించి అక్కడి ప్రజలందరికీ దేశ అంతరంగిక భద్రతలో కీలకమైన శాంతి, సామరస్య విధానాలను వివరించాలని నిర్ణయించారు. 1951, ఏప్రిల్ 9, 10, 11 తేదీలలో హైదరాబాద్ శివారులోని శివరాంపల్లిలో జాతీయ సర్వోదయ 3వ వార్షిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకి దేశ నలు మూలల నుండి పలువురు ప్రముఖ గాంధేయ వాదులు, సర్వోదయ క్రియాశీలనాయకులు హాజరయ్యారు. ఈ సదస్సు చివరి రోజున తాను భారత దేశ వ్యాప్తంగా స్వచ్ఛంద భూదాన్ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు వినోబా భావే. అది కూడా ప్రజలు భూపోరాటానికి సిద్ధపడుతున్న తెలంగాణ ప్రాంతం నుండే... తొలి విడతగా శివరాంపల్లి నుండి మహారాష్ట్రలోని పౌనార్ వరకు తాను పాదయాత్ర చేస్తానని ఆయన ప్రకటించారు. దీనిలో భాగంగానే ఆచార్య వినోబా తన సహచరులతో కలిసి ఏప్రిల్ 15న శివరాంపల్లి నుండి పాదయాత్రగా కదిలి గ్రామ గ్రామాలను సందర్శిస్తూ ఏప్రిల్ 17 రాత్రి వరకు అప్పటి నల్గొండ జిల్లాలోని పోచంపల్లి అనే ఒక గ్రామానికి చేరుకున్నారు. ఆరాత్రి ఆయన అక్కడే బస చేసేందుకు గ్రామ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆచార్య వినోబా భావే భావోద్వేగమైన ప్రసంగానికి మంత్ర ముగ్ధుడైన పోచంపల్లి జమీందార్ వెదిరే రామచంద్రారెడ్డి తక్షణమే స్పందించి, పోచంపల్లి గ్రామంలో భూమి లేని నిరుపేద కుటుంబాలకు పంచడానికి 100 ఎకరాలభూమిని దానంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ దానం వెంటనే అమలులోకి వచ్చే విధముగా దాన పత్రాన్ని సిద్ధం చేసి వినోబా భావేకు అందించారు. ఇది భారత దేశంలోనే తొలి స్వచ్ఛంద భూదానంగా ప్రకటించబడింది. ఆయనను వినోబా భావే ఎంతగానో అభినందించి ఆ భూమిని తక్షణమే కుటుంబానికి 2 ఎకరాల చొప్పున అధికారుల సమక్షంలో ఆ గ్రామంలో భూమి లేని నిరుపేద కుటుంబాలకు అప్పగించారు. 2014 తరువాత ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఇప్పటి వరకూ భూదాన్ యజ్ఞ బోర్డులనిర్మాణం జరగలేదు. అయితే 2023లో మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న అప్పటి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్వ సేవా సంఘ్ సిఫారసు లేకుండా తమ పార్టీకి చెందిన ఒక వ్యక్తిని కేవలం ఛైర్మన్‌గా భూదాన్ యజ్ఞ బోర్డును నియమిస్తున్నట్లుగా ప్రత్యేక గెజిట్‌ను తీసుకొచ్చింది. ఆతర్వాత న్యాయస్థానం జోక్యంతో అది రద్దయ్యింది. అయినా వాటిని దక్కించుకోవడానికి అనేక విధాలుగా దొడ్డి దారుల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు ఈ భూములకు పూర్తి సంరక్షణ బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో వారి ఆగడాలకు అడ్డుకట్టలు లేకుండా పోతున్నాయి. కొంత శాతం భూములైతే ఇంకా దాతల వారసుల గుప్పిట్లోనే ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. సర్వ సేవా సంఘ్ భూదాన్ యజ్ఞ బోర్డు ద్వారా చట్ట ప్రకారంగా స్వచ్ఛందంగా ఎవరికైనా వితరణ చేయాలి, లేదా నిరుపేదల అవసరాల కోసం ప్రభుత్వం కోరితే సర్వ సేవా సంఘ్ అనుమతించాలి తప్ప 1965 "భూదాన్ - గ్రామదాన్" చట్టంలో మరే ఇతర మార్పులు చేయడానికి ఎలాంటి అవకాశం లేదు. ఇప్పటికైనా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ విషయాన్ని గుర్తించి, ఒక మహోన్నత ఆశయంతో, ధృడ సంకల్పంతో ఆచార్య వినోబా భావే యజ్ఞంగా భావించి కొనసాగించిన భూదాన్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని, ఆయన గౌరవార్థం రెండు తెలుగు రాష్ట్రాలలో భూదాన్ యజ్ఞ బోర్డులు ఏర్పాటు చేసి ఇంకా మిగిలి ఉన్న భూములను నిరుపేద ప్రజలకు పంచేందుకు చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

- ఎన్. రాంబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే అధికారం

# సుప్రీంకోర్టుకు లేదు!

### సుప్రీం వ్యాఖ్యలు తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు.



ఇవాళ ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి పదవి చాలా అత్యున్నత మైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్ర పతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించా లన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాద న్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకో లేదన్నారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాద న్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహా రాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటి ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉంద న్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తు న్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహా రిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తిం చదు అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయ వ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిం దన్నారు.



## అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్

# భారత్ పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్నారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనున్నట్లు అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ప్రకటించింది. అమెరికా వైస్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జెడి వాన్స్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఆయన సతీమణి ఉషా వాన్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనలో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జెడి వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా వైస్ ప్రెసిడెంట్ కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం ఢిల్లీ, జైపూర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆప్రాంతాల్లోని చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోడీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్ అమెరికా వాణిజ్య చర్చల వేళ జేడీ వాన్స్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. డొనాల్డ్ ట్రంప్ సర్కారు భారత్ సహా అన్ని దేశాలపై సుంకాలు పెంచిన విషయం తెలిసిందే. వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి అమెరికాలోనే పుట్టి పెరిగిన తెలుగు అమ్మాయి. ఆమె పూర్వీకులది ఏపీలోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. ఆమె తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీరి ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో జేడీ వాన్స్, ఉషా తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. జేడీవాన్స్ ఉపాధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు ఉష కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు అమెరికా సెకండ్ లేడీ హోదాలో ఉషా వాన్స్ తమ పూర్వీకుల దేశమైన భారత్ రావడం ఆసక్తిగా మారింది. ఈ పర్యటనలో వారి తల్లిదండ్రులకు సంబంధించిన పూర్వీకులను కూడా కలిసే అవకశం ఉన్నట్లు తెలుస్తోంది.

## దంపతులిద్దరూ కూర్చుని మాట్లాడుకోండి!

### సిఎం ఓమర్ అబ్దుల్లా విడాకుల కేసులో సుప్రీం సూచన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విడాకుల కేసుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. భార్య పాయల్ అబ్దుల్లాతో విడాకులు కోరుతూ జమ్మూకశ్మీర్ సీఎం అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 15న విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఒమర్ అబ్దుల్లా దంపతులిద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలని సూచించింది. తమ మధ్య ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని న్యాయ స్థానంపేర్కొంది. ఈకేసులో కౌన్సిలింగ్ ప్రక్రియ విఫలమైంది. దంపతులకు మరో ఛాన్స్ ఇవ్వాలనిభావిస్తున్నాం. తమమధ్య విబేధాలకు కారణమైన అంశాలపై శాంతియుతంగా చర్చించుకోవాలి. ఈ ప్రక్రియ మూడు వారాల్లోగా పూర్తి కావాలి" అని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది.

## 21,22 తేదీల్లో రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** కాంగ్రెస్ అగ్రనాయకుడు లోక్‌సభలోప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు సంబంధించిన షెడ్యూలు ఖరారైంది. రాహుల్ ఈనెల 21,22 తేదీల్లో అమెరికాలోపర్యటించనున్నారు. ఆ పార్టీనాయకులు పవన్‌ఖేరా గురువారం వెల్లడించారు. ఆయన రోడ్ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. ఆవర్సిటీలోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. అంతకుముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్‌కాంగ్రెస్ సభ్యులతోను సమావేశం అవుతారని తెలిపారు. గత ఏడాది సెప్టెంబరులో రాహుల్ మూడు రోజులు యూఎస్‌లోపర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలుకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆకార్యక్రమాల్లో రాహుల్ రిజర్వే షన్లు భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈవ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికిదారితీసాయి. బిజెపి ఆయన మాటలనుఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది.

## చోక్సీని భారత్‌కు తరలించేందుకు కసరత్తు

### విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ అరెస్టుపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. తమ అభ్యర్థన మేరకే అక్కడి పోలీసులు అరెస్టు చేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఇందులో భాగంగా భారత్ నుంచి పారిపోయిన చోక్సీ కోసం దర్యాప్తు సంస్థలు భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. అప్పగింత విషయంలో బెల్జియంతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. రూ. 13,500 కోట్ల బ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. చోక్సీ అప్పగింతపై విదేశాంగ శాఖ చర్చలు జరిపిందని.. బెల్జియంతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించారు.

మరో వైపు 26/11 ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్‌కు అప్పగించే విషయంపై ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. పాక్ ఎంత ప్రయత్నించినా.. ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రమే ఖ్యాతి తగ్గదన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ భారత్ పర్యటనలో ప్రధాని మోడీతో సమావేశమవుతారని.. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సమస్యలపై చర్చిస్తారన్నారు. అమెరికా సుంకాలపై మాట్లాడుతూ.. వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి రష్యా నుంచి ఆహ్వానం అందిందని.. విక్టరీ డే వేడుకల్లో భాగస్వామ్యాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. మరోవైపు కైలాస్ మానస సరోవర్‌యాత్ర గురించి మాట్లాడుతూ.. యాత్ర విషయంలోనే త్వరలో ప్రకటన జారీ చేస్తామని.. త్వరలోనే తిరిగి యాత్ర ప్రారంభమవుతుదన్నారు. భారత్-చైనా మధ్య ప్రత్యక్ష విమానసేవలపై మాట్లాడుతూ.. సూత్రప్రాయంగా విమాన కార్యకలాపాలు ప్రారంభమవుతాయని.. ఇందుకు రెండు దేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ఇరువైపులా సాంకేతిక ఏర్పాట్లపై పౌర విమానాయాన అధికారులతో సమావేశం జరిగిందని.. ఫ్రేమ్‌వర్క్‌తో సహా సంబంధిత పద్ధతులపై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టంలోని అన్ని అంశాలు భారత్ అంతర్గత విషయమన్నారు. క్వాడ్ భవిష్యత్ ఉజ్వలంగా ఉందని.. త్వరలోనే క్వాడ్ శిఖరాగ్ర సమావేశం తేదీలను ప్రకటిస్తారన్నారు. యుఎస్-ఇరాన్ చర్చలను సానుకూల పరిణామంగా తెలిపారు. భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపై మాట్లాడుతూ బంగ్లాతో భారత్ సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని భావిస్తుందన్నారు. వాణిజ్య సమస్యల విషయానికి వస్తే.. గత వారం ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యంపై ప్రకటించామన్నారు.

## టైమ్స్ జాబితాలో భారతీయులకు దక్కనిచోటు!



**న్యూయార్క్, ఏప్రిల్ 17:** ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో అత్యంత ప్రభావవంతమైన 100 మంది వ్యక్తుల జాబితాను ప్రఖ్యాత మ్యాగజైన్ టైమ్స్ విడుదల చేసింది. అందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. కానీ ఆ జాబితాలో భారతీయులెవరికీ కూడా చోటుదక్కకపోవడం గమనార్హం. తాజాగా వెల్లడించిన జాబితాలో లీడర్స్, ఐకాన్స్, టైటాన్స్, ఆర్టిస్ట్స్, ఇన్నో వేటర్స్ ఇలా పలు కేటగిరీలుగా విభజించింది. టైమ్స్ మ్యాగజైన్‌లో ప్రకటించిన పేర్లలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వా ధినేత మహమ్మద్ యూనస్, సిరియా నూతన అధిపతి అహ్మద్ అల్‌షారా, ప్రపంచ ఆరోగ్య సంస్థ టెడ్రోస్ తదితరులు ఉన్నారు.

నటి డెమి మూర్, అమెరికన్ రాపర్ స్నూప్ డాగ్, మాజీ టెన్నిస్ ఛాంపియన్ సెరెనా విలియమ్స్, పాప్ సింగర్ ఎడ్ షీరన్, గూగుల్ డీప్‌మైండ్ సహ వ్యవస్థాపకుడు హస్సాబిస్ పేర్లు ఉన్నాయి. భారతీయులు లేరు. టైమ్ ప్రకటించే ప్రభావశీలుర జాబితాలో ఈ మధ్య కాలంలో భారతీయులు లేకపోవడం ఇదే తొలిసారి. ఇక గతేడాదిలో బాలీవుడ్ నటి అలియా భట్, ఒలింపిక్ పతక విజేత రెజ్లర్ సాక్షిమలిక్ ప్రభావ వంతమైన వ్యక్తులుగా నిలిచారు.

అంతకు ముందు ఏడాదిలో తెలుగు దర్శకుడు రాజమౌళి, బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌కు స్థానం దక్కింది. ఈసారి జాబితాలో భారత్ నుంచి ఏ ఒక్కరికీ చోటు దక్కకపోవడం గమనార్హం.

అయితే టైమ్ జాబితాలో ఇండియన్స్ పేర్లు లేకపోయినా భారత సంతతికి చెందిన రేష్మ కెవల్‌రామణి చోటు దక్కింది. ప్రస్తుతం ఆమె వర్టెక్స్ ఫార్మా సీఈఓగా వ్యవహరిస్తున్నారు.

రేష్మ ముంబయిలో జన్మించారు. 11 ఏళ్ల వయసులోనే ఆమె కుటుంబం అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడింది. ఫార్మా రంగంలో రాణించిన రేష్మ, అమెరికా అతిపెద్ద బయో టెక్నాలజీకి తొలి మహిళా సీఈఓగా అరుదైన ఘనత అందుకున్నారు.

## మస్క్‌ను పొగడ్తలతో ముంచెత్తిన పుతిన్



**మాస్కో, ఏప్రిల్ 17:** టెస్లా బాస్, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌ను రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. గతంలో సోవియట్ కాలంనాటి రాకెట్ శాస్త్రవేత్త సెర్గీకొరొలోవ్‌తో ఆయనను పోల్చారు. మాస్కోలోని బౌమన్ యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మస్క్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారన్నారు. 'మీకు తెలుసా.. అమెరికాలో మస్క్‌అనే వ్యక్తి ఉన్నాడు. అతడు అంగారక గ్రహం గురించిన కలలను గొప్పగాచెబుతుంటాడు. మానవ జాతిలో ఇలాంటి వారు చాలా అరుదు. అతడి కలలు కొంతకాలం తర్వాత వాస్తవరూపం ధరిస్తాయి. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారు. ఈ రోజున నాకు నమ్మశక్యం కానివి భవిష్య త్తులో నిజాలాఅవుతాయి' అనిపుతిన్ అన్నారు. అంతకు ముందు జర్నలిస్ట్ టకర్‌కార్ల్‌సన్‌తో మాట్లాడుతూ 'ఎలాన్ మస్క్‌కు ఎదురులేదు' అని పుతిన్ వ్యాఖ్యానించారు. 2023 ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్‌లో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ ఓ అసాధారణ వ్యక్తి.. ప్రతిభావంతుడైన వ్యాపారవేత్త. ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గుర్తించిందని పుతిన్ పేర్కొన్నసంగతి తెలిసిందే.

**స్టార్‌లింక్‌కు రష్యా నుంచి ముప్పు..**

ఓవైపు పుతిన్ మస్క్‌ను పొగుడుతున్నా.. మరోవైపు స్టార్‌లింక్ ప్రాజెక్టుకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని సెక్యూర్ వరల్డ్ ఫౌండేషన్ సంస్థ విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. 316 పేజీల ఈ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. ఉపగ్రహాలను కూల్చే సామర్థ్యం మొత్తం 12 దేశాలకు ఉన్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంలో 2022 నుంచి స్టార్‌లింక్ వినియోగం మొదలుపెట్టినా..2024లో మాత్రం కొన్ని సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించింది. రష్యా పరీక్షిస్తున్న ఎలక్ట్రానిక్ వార్ఫేర్ వ్యవస్థల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు వెల్ల డించింది.

## 1000 కిలోల బంగారం కరిగించి బ్యాంకుల్లో డిపాజిట్

### యేటా వచ్చే రూ. 17.81 కోట్ల వడ్డీతో ఆలయాల అభివృద్ధి

**చెన్నై, ఏప్రిల్ 17:** తమిళనాడులోని 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన నిరుపయోగంగా ఉన్న వెయ్యికిలోలకుపైగా ఉన్న బంగారు వస్తువులను కరిగించినట్లు తమిళనాడు సర్కారు ప్రకటించింది. వాటిని 24కేరట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్‌చేసామని దీనివల్ల ఏటా రూ.17.81 కోట్లు వడ్డీరూపంలో ఆదాయం వస్తుందని సర్కారు వివరించింది. ఈ బంగారం పెట్టుబడిద్వారా వచ్చే వడ్డీ ఆ ఆలయాల అభివృద్ధికే వినియోగిస్తామని స్టాలిన్ సర్కారు వెల్లడించింది. హిందూ మత దేవాదాయశాఖకు సంబంధించిన ఒక విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్‌బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరుచొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోనిమరియమ్మన్ ఆలయంనుంచి అత్యంత భారీగా అంటే 424 కిలోలబంగారం వచ్చింది. హెచ్ఆర్ అండ్‌సిఇ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది.



## వక్ఫ్‌సవరణచట్టంపై గడువుకోరిన కేంద్రం

### వచ్చేనెల 5కు వాయిదావేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** వక్ఫ్ సవరణ చట్టంపై విచారణను సుప్రీం కోర్టు వచ్చేనెల 5కు వాయిదా వేసింది. అప్పటి వరకు యథాతథ పరిస్థితి కొనసాగించాలని ప్రభుత్వానికి సూచించింది. వక్ఫ్‌సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం రెండోరోజు విచారణ జరిపింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని దస్త్రాలు దాఖలు చేసేందుకు వారం రోజుల గడువు కావాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. అందుకు సమ్మతించిన ధర్మాసనం, ఈ సమయంలో సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులో నియామకాలు జరపరాదని తెలిపింది. వక్ఫ్ ఆస్తులుగా కోర్టులు ప్రకటించిన వాటిని డినోటిఫై చేయరాదని కూడా స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం తరఫున విచారణకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా అందుకు అంగీకరించారు. దీంతో సుప్రీం కోర్టు తదుపరి విచారణను వచ్చేనెల 5కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుందు ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్‌అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ ప్రతిపాదించింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులను నియమించొచ్చని చెప్పింది. ఈ మేరకు వక్ఫ్ (సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదనలు చేసింది. ఇటీవలె పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 8 నుంచే ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంట్ ఉభయ సభల నుంచి ఈ బిల్లు పాస్ అవ్వగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

# బెంగాల్ 25వేలమంది టీచర్లకు సుప్రీం ఊరట

### కొత్త టీచర్లు నియమించేవరకూ కొనసాగవచ్చని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** పశ్చిమ్ బెంగాల్‌లో ఉద్యోగాల నుంచి తొలగించిన 25 వేల మంది టీచర్లకు సుప్రీంకోర్టు భారీగా ఊరట కలిగించింది. కొత్త రిక్రూట్‌మెంట్ పూర్తయి.. కొత్తవారు ఉద్యోగాల్లో చేరే వరకూ వారిని కొనసాగించడానికి అనుమతించింది. విద్యార్థులు ఇబ్బంది పడకూడదని, వారిభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. బెంగాల్‌లో వెలుగుచూసిన ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కుంభకోణం ఆ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ గుర్తించిన సుప్రీంకోర్టు.. ఆ 25 వేల మంది టీచర్లను ఉద్యోగాల నుంచి తొలగించాలని ఇటీవల సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే, బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు మాత్రం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం డెడ్‌లైన్ విధించింది. కొత్త రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్‌ను మే 31లోగా విడుదల చేయాలని.. ఈ నియమాక ప్రక్రియ డిసెంబరు 31 నాటికి పూర్తిచేయాలని ఆదేశించింది. 9, 10, 11, 12 తరగతుల అసిస్టెంట్ టీచర్లకు సంబంధించిన మేరకు దాఖలైన అభ్యర్థనను మేము ఆమోదించామనే అభిప్రాయంలో ఉన్నాం. అయితే, కొన్ని షరతులకు లోబడే ఇది వర్తిస్తుంది.

కొత్త నియామకాల కోసం ప్రకటన మే 31వ తేదీ లోపల నోటిఫికేషన్ విడుదల చేయాలి.. పరీక్షతో సహా మొత్తం నియామక ప్రక్రియ డిసెంబర్ 31వ తేదీకి పూర్తికావాలి. రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ మే 31లోపు లేదా అంతకు ముందు ఒక అఫిడవిట్ దాఖలుచేయాలి. అందులో ప్రకటన కాపీతో పాటు షెడ్యూల్‌ను కూడా జతచేయాలి. తద్వారా డిసెంబర్ 31లోపు నియామక ప్రక్రియ పూర్తయినట్టు నిర్ధారణ అవుతుంది.. పై విధంగా ప్రకటన విడుదల చేయకపోతే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. బెంగాల్ ప్రభుత్వం 201లో దాదాపు 25 వేల టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నియమాక ప్రక్రియ కోసం నిర్వహించిన పరీక్షలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ఆరోపణలు రావడంతో దర్యాప్తు చేపట్టాలని కోర్టుల్లో భారీగా పిటిషన్లు దాఖలు అయ్యాయి. అర్హత లేని వారు, తక్కువ మార్కులు వచ్చిన వేలాది మంది అభ్యర్థులను టీచర్లుగా, నాన్ టీచింగ్ సిబ్బందిగా నియమించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అభ్యర్థుల నుంచి భారీగా లంచాలు తీసుకుని.. అర్హులైన, మెరిట్ అభ్యర్థులను పక్కనపెట్టారని అభ్యర్థులు ఆరోపించారు. కలకత్తా హైకోర్టులో దాఖలైన పిటిషన్ల తర్వాత ఈ కుంభకోణం 2021లో వెలుగులోకి వచ్చింది. ఈ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులు మెరిట్ జాబితాలో పైనఉండటం.. మెరిట్ జాబితాలోలేని వ్యక్తులకు ఆఫర్ లెటర్లు రావడం, ఖాళీ ఓఎమ్ఆర్ షీట్లు ఇచ్చిన వారికి కూడా ఉద్యోగాలు వచ్చాయని అభ్యర్థులు ఆరోపించారు. ఓఎంఆర్ షీట్లు తారుమారు, మోసపూరిత ర్యాంక్ జంప్‌లు, అక్రమ నియామకాల కోసం అదనపు పోస్టులు సృష్టించడం వంటివి జరిగాయని అధికారుల దర్యాప్తులో తేలాయి. ఈ కుంభకోణంలో వందల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు ఆధారాలులభించాయి. ఇప్పటి వరకు ఇడి అధికారులు రూ.365 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు.

ఈ క్రమంలో అక్ర మాలను ఆధారాలతో సహా కోర్టులో నిరూపిత య్యాయి. దీంతో సుప్రీంకోర్టు ఏప్రిల్ మొదటి వారంలో తుది తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్రంగా స్పందంచారు. తన గుండె బండగా మారిందని, తాను ప్రాణాలతో ఉన్నంత కాలం ఏ ఒక్క అర్హుడు అయిన ఉపాధ్యాయుడి ఉద్యోగం పోదని వెల్లడించారు. ఇలా మాట్లాడు తున్నందుకు తనను జైల్లో వేసే అవకాశం కూడా ఉందని.. అయినా తానేమీ భయపడనంటూ వివరించారు.

# నిర్మాణ రంగంలో అనుభవం లేని సంస్థల నుంచి ప్లాట్లు కొనుగోలు చేయవద్దు

## రెరా కార్యదర్శి

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నగరంలో విశ్వ నగరంగా రూపు దిద్దుకుంటోంది. దీంతో నగరంలో పెద్ద ఎత్తన నిర్మాణ సంస్థలు పుట్టుకువస్తున్నాయి. వీటిలో అనేక సంస్థలు నిర్మాణ రంగంలో ఎటువంటి అనుభవం లేనివి ఉండగా, మరికొన్ని సంస్థలు ప్రీలాంచ్ పేరుతో, ఇంకొన్ని సంస్థలు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ అంటూ జనాన్ని బురిడీ కొట్టిస్తున్నాయి. కనీసం స్థలాన్ని కొను గోలు చేయకుండానే మార్కెటింగ్ చేస్తూ రూ.కోట్లు మూటకట్టుకొని బోర్డులు తిప్పేస్తున్నాయి. ఇప్పటికే లెక్క లేనన్ని సంస్థలు రూ.వేల కోట్లు దండుకొని జెండా ఎత్తేశాయి. అలాగే మరికొన్ని దందాలు సాగిస్తూనే ఉన్నా యి. కనీసం వెంచర్, ప్రాజెక్టుకు అనుమతులు వచ్చాయా? లేదా? అన్న విషయాన్ని తెలుసుకోకుండా కొనుగోలుచేసే కస్టమర్లు ఉన్నన్ని రోజులు ఇలాంటి సంస్థల దోపిడీ సాగుతూనే ఉంటుంది.

తాజాగా మరో రెండు సంస్థలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరి ఆథార్టీ విచారించి జరిమానా విధిం చడమే కాకుండా కస్టమర్లకు న్యాయం చేయాలని సదరు సంస్థలను ఆదేశించింది. ముందే వసూలు చేసిన కృతికృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్, కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ అనే సంస్థ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం మేడిపల్లి సర్వే నం. 215లో శేషాద్రి ఓక్ పేరిట ప్లాట్లను విక్రయిస్తున్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా డబ్బులు చెల్లిస్తున్నారు. కానీ ప్రమోటర్స్, డెవలపర్స్ మాత్రం సేల్‌డీడ్స్ చేయడం లేదు. ఈ సంస్థకు ఎండిగా డి.శ్రీకాంత్, ఎం.శశికాంత్, డి. గోపాల్, రాధాబూక్యాలు డబ్బులు తీసుకున్నారే తప్ప ప్లాట్లు రిజి స్ట్రేషన్ చేయకపోవడంతో రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అథారిటీకి ఫిర్యాదు చేశారు. రెరాలో రిజిస్టర్ చేసు కోకుండా ఎలాంటి ప్రమోషన్ చేయరాదని, మార్కెటింగ్ చేయొద్దని, ప్లాట్లు బుకింగ్ గానీ అమ్మకాలు గానీ సాగించొద్దని రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్, 2016 లోని సెక్షన్ 3(1) స్పష్టం చేస్తుంది. శేషాద్రి సిల్వర్ ఓక్ పేరిట రెరాలో ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదు. కనీసం అప్లికేషన్ కూడా లేదు. కనీసం స్థానిక సంస్థల నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏలో కూడా చేయలేదు. దాంతో ఈ సంస్థకు రూ.9.96 లక్షల జరిమానా విధించారు. ఇక నుంచి ఎలాంటి ప్రచారం చేయొద్దని, వీరి నుంచి ఎవరూ ప్లాట్లు కొనుగోలు చేయొద్దని రెరా సెక్రటరీ ప్రజలకు సూచించారు. అదేవిధంగా హైదరాబాద్‌లో ఓ డెవలపర్ పైనా రెరా యాక్షన్ లోకి దిగింది. ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేసి కొనుగోలుదారులకు అప్పగిం చడంలో జాప్యం చేసినందుకు ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే కొనుగోలుదారులు చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని ఆదేశించింది.

శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలోని వెస్టన్ గెలాక్సీ అనే కమర్షియల్ ప్రాజెక్టుపై దాఖలైన తొమ్మిది వేర్వేరు కేసులను విచారించి ఈ మేరకు ఆదేశాలిచ్చింది. 11 శాతం వడ్డీతో ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని స్పష్టం చేసింది. గోపనపల్లిలో ఈ ప్రాజెక్టులో కమర్షియల్ యూనిట్లను పలువురు కొనుగోలు చేశారు. 2022 జనవరి 26న ఇందుకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. 2024 డిసెంబర్ నాటికి ప్రాజె క్టును పూర్తిచేసి అప్పగిస్తామని ఒప్పందంలో రాసు కున్నారు. ఒకవేళ ఏదైనా జాప్యం జరిగిన చదర అడుగుకు నెలకు రూ.75 చొప్పున అద్దె చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొనుగోలుదారుల పేర్ల మీద కొలెటరల్ ప్లాట్‌ను రిజిస్టర్ చేశారు. కమర్షియల్ యూనిట్ డెలివరీ చేసిన నాడు ఆ ఫ్లాట్ తిరిగి ఇవ్వాలని క్లాజ్ పెట్టుకున్నారు. అయితే, నిర్దేశిత సమయంలోగా సంస్థ ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన పలువురు కొనుగోలుదారులు తెలంగాణ రెరాను ఆశ్ర యించారు. దీనిపై విచారణ జరిపిన రెరా... 90 రోజుల్లోగా కొనుగోలుదారులు చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని రియల్టర్‌ను ఆదేశించింది. అదేవిధంగా ఆ మొత్తం అందుకున్న తర్వాత కొలెటరల్ షాట్‌ను కంపెనీకి తిరిగివ్వాలని కొనుగోలుదారులకు సూచించింది.

# కావలిలో పట్టపగలు నాలుగు ఇళ్లల్లో చోరీలు

## 43 లక్షల విలువైన బంగారు నగలు అపహరణ

### పోలీసులకు సవాళ్లు విసిరిన దుండగులు

**కావలి ( నెల్లూరు), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** కావలి పట్టణ టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసులకు సవాళ్లు విసురుతూ పట్టపగలు తాళాలు వేసిన నాలుగు ఇళ్లల్లో దుండగులు ప్రవేశించి దాదాపు 43 లక్షల రూపాయల బంగారు నగలు, వెండి, నగదు చోరీచేశారు. గురువారం జరిగిన ఈ చోరీలు కావలిలో తీవ్రసంచలనం సృష్టించాయి. ఈ వార్త దావానలంలా వ్యాపించడంతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఒంటిగంటలోపు తాళాలు వేసిఉన్న నాలుగు ఇళ్లల్లో దుండగులు చోరీచేసి తీవ్ర భయానక వాతావరణం సృష్టించారు. ఈ నలుగురి ఇళ్లకు సంబంధించి ముగ్గురు టీచర్లు రోజుమాదిరిగా ఇంటికి తాళాలువేసి ఉద్యోగాలకు వెళ్లారు. టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని నార్త్ జనతాపేట, రామాలయం వీధి, కళ్యాణమండపం పక్కన వీధిల్లోని ఇళ్లల్లో ఈ దుండగులు చోరీచేశారు. లలితమ్మ నివాసంలో 50 సవర్లు తూకం కలిగిన బంగారు నగలు, దాదాపు 50వేల రూపాయల నగదు దుండగులు చోరీ చేశారు. టీచర్ లక్ష్మీప్రసన్న నివాసంలో దాదాపు 10 సవర్ల తూకం కలిగిన బంగారు నగలు చోరీకి గురయ్యాయి. టీచర్ అరుణ నివాసంలో 10వేల రూపాయల నగదు అపహరించారు. టీచర్ ఇందిర నివాసంలో దాదాపు కేజీ తూకం కలిగిన వెండిని దుండగులు చోరీచేశారు. అరుణ, ఇందిర నివాసాల్లో బంగారు నగలు గుడ్డల్లో పెట్టడంతో దొంగల కంటపడకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నట్లయింది. నాలుగు ఇళ్లు ఒకే పద్ధతిలో చోరీ చేశారు. బీరువాల్లోని గుడ్డలు చిందరవందర చేసి కొన్నిచోట్ల చోరీ చేశారు.

నాలుగు ఇళ్లల్లో పట్టపగలు చోరీజరిగిన విషయాన్ని తెలుసుకుని కావలి డీఎస్పీ శ్రీధర్, వన్‌టౌన్ సిఐ ఫిరోజ్, టూటౌన్ సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. బాధితులతో మాట్లాడారు.

క్లూస్‌టీమ్ వేలిముద్రలు సేకరించింది. కావలిలో ఏ నోటవిన్నా ఈ నాలుగుఇళ్ల చోరీ ప్రస్తుతం వినిపిస్తుంది.

# జూన్ 9న ఛత్రపతి శివాజీ విగ్రహా ప్రతిష్ట

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్ బైపాస్‌రోడ్డు కూడలి సమీపంలో జూన్ 9వ తేదీన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటి, కోర్ కమిటి ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు భువనేశ్వరి పీఠాధిపతి శ్రీకమలానంద భారతి స్వామి వారిని కలుసుకుని ఆహ్వాన పత్రిక అందజేసి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరినట్లు తెలిపారు. కోర్ కమిటి ప్రతినిధులు పి వెంగళరావు, పి నరేంద్ర, సంకా భాస్కర్, నోముల రఘు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# చారిత్రక కట్టడాల వద్ద ఎటువంటి పనులు చేపట్టవద్దు

## పాతబస్తీ మెట్రో నిర్మాణంపై హైకోర్టు కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** హైదరాబాద్‌లోని పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై తెలంగాణ హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన పిటీషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ అనే ఫౌండేషన్ హైకోర్టులో ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. దానిలో భాగంగా మెట్రో నిర్మాణం వల్ల పాతబస్తీలోని పలు చారిత్రక కట్టడాలు దెబ్బ తింటున్నాయని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని, చారిత్రక కట్టడాలను కూలగొట్టడం లేదని కోర్టుకు తెలిపారు. పరిహారం చెల్లించాకే స్థలాలు సేకరించి నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి అదనపు అడ్వకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కొంత సమయం కావాలని కోరారు. ధర్మాసనం స్పందిస్తూ పాత బస్తీ లోని మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని ప్రభుత్వానికి సూచించింది. పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని న్యాయస్థానం ఆదేశించింది. ఈ నెల 22 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు, పిటిషన్‌పై తదుపరి విచారణను అదేరోజుకు వాయిదా వేసింది.

# రూ. 4వేల కోట్ల ఫీజు బకాయిలు, హాస్టళ్ల మెస్ బిల్లులు చెల్లించాలి

## డిప్యూటీ సిఎం భట్టితో ఆర్.కృష్ణయ్య చర్చలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్, మెడిసిన్,పీజీ, డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటన్ విడుదల చేయాలని,బిసి కాలేజీ హాస్టళ్ల మెసి బిల్లులు,ఇంటి అద్దెలు,కరెంట్ బిల్లులు చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో బిసి ప్రతినిధి వర్గంలో నీల వెంకటేష్, గొరిగి మల్లేశ్, సతీశ్, రాజేందర్, అనంతయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య,భట్టి విక్రమార్కతో 'ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు స్కీమ్ ప్రవేశ పెట్టింది. అంటే కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగా ఉంది. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో గత నాలుగేళ్లలో 4,000 కోట్ల బకాయిలు పేరుకపోయాయి. దీంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నాడు. ఫీజులు ప్రభుత్వం సకా లంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యా జమాన్యాలు విద్యార్థులను ఫీజులు ఇట్టాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు. అలాగే నెలలుగా బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని వ ల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కూర గాయలు, గుడ్ల బిల్లులు, నూనెలు ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు సరుకులు సరఫరా చేసే వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిసి వస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టళ్లు మూసివేసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లో ఉన్నాయి.అద్దెలు కూడా చెల్లించడం లేదు. యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు'అని డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన డిప్యూటీ సిఎం హాస్టల్ మెస్ బిల్లులు, అద్దె బకాయిలు మూడు నాలుగు రోజుల్లో విడుదల చేయాలని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణను ఆదేశించారు. బడ్జెట్ విడుదల చేయకపోతే హాస్టళ్లు ఎలా నడుస్తాయని, వెంటనే విడుదల చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్లు న్యాయమైనవని త్వరగా పరిష్కరించాలని తెలిపారు.



# 97వ సారి రక్తదానం చేసిన ప్రధానోపాధ్యాయుడు నేలవెల్లి రమేష్‌బాబు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ప్రాణాపాయంలోవున్న వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఆదుకోవటం ఆ ఉపాధ్యాయుడు తన జీవిత లక్ష్యంలో ప్రవృత్తిగా ఎంచుకుని ఆదర్శంగా నిలిచారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. చిల్లకల్లు గ్రామానికి చెందిన ఒక మహిళకు గురువారం అత్యవసరంగా గర్భసంచి తొలగించే శస్త్రచికిత్స చేయాల్సి ఉండగా ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ సామాజిక మాధ్యమ గ్రూపు ద్వారా సమాచారం తెలుసుకున్న రమేష్‌బాబు వెంటనే వెళ్ళి రక్తదానం చేశారు. స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ కాలేజీ చదువుతున్న రోజుల్లో అనేకమార్లు ఆయన రక్తదానం చేస్తుండటాన్ని గమనించి తాను కూడా ఆపదలోవున్న వారికి రక్తదానం చెయ్యాలని సంకల్పించానని ఇప్పటికి 97 సార్లు రక్తదానం చేశానని రమేష్‌బాబు తెలిపారు. అలాగే తన కుమారుడు నిఖిల్‌బాబు ట్రాన్స్‌కో ఏఇగా పనిచేస్తూ రక్తదానం యజ్ఞంలో భాగస్వామి అయ్యాడని, తన సోదరుడుఅప్పారావు కూడా ఇదే స్ఫూర్తితో ఆపదలోవున్న వారికి రక్తదానం చేస్తున్నాడని చెప్పారు. కాగా ఈసందర్భంగా రమేష్‌బాబును పలువురు అభినందించారు.

# యుజిసి నెట్-2025కు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో జూనియర్ రీసెర్చ్‌ఫెలోషిప్(జేఆర్ఎఫ్), అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల భర్తీతోపాటు పిహెచ్‌డీ చేయడానికి అర్హత సాధించడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్) దరఖాస్తుల స్వీకరణను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రారంభించింది. మే 7 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు ప్రకటించింది. మొత్తం 85 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించనుంది. మే 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనుంది.

# ముగిసిన ఎస్‌ఎ-2 పరీక్షలు

## 24 నుంచి వేసవి సెలవులు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 1వ తరగతి నుంచి 9వ వరగతి విద్యార్థులకు సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఈ నెల 9న ప్రారంభమైన ఎస్ఏ-2 పరీక్షలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం గుడ్‌ఫ్రైడే కావడంతో పాఠశాలలకు సెలవు ఉంటుంది. 9వ తరగతి వరకు విద్యార్థులకు సంబంధించిన ఎస్ఏ-2 పరీక్షల మూల్యాంకనాన్ని 22లోపుగా పూర్తి చేయాలని పాఠశాల విద్య శాఖ అధికారులు డిఈవోలు, ఎంఈవోలు, హెడ్మాష్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

ఈ నెల 22 వరకు మూల్యాంకన పూర్తి చేసి .. ఈ నెల 23న నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పిటిఎం)లో విద్యార్థులకి సంబంధించిన ఫలితాలను విడుదల చేయాలని ఇప్పటికే పాఠశాల విద్య డైరక్టర్ నరసింహారెడ్డి అధికారులకు ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రతి పాఠశాలలో ఈనెల 20వ తేదీ లోపు సీసీఈ మార్క్స్ ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు.

# నేటి ప్రజావాణి 22వ తేదీకి వాయిదా

**హైదరాబాద్ (బేగంపేట), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ఏప్రిల్ 18(నేడు) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం గుడ్‌ఫ్రైడే కారణంగా 22వ తేదీ మంగళవారానికి వాయిదా వేసారు. దరఖాస్తుదారులు ఈ మార్పును గమనించి ఏప్రిల్ 18వ తేదీ శుక్రవారం కాకుండా ఏప్రిల్ 22న (మంగళవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ప్రజావాణి అధికారులు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# పిల్లలను చంపి.. మేడపై నుండి దూకి గృహిణి ఆత్మహత్య

## కుటుంబకలహాలు, ఆనారోగ్య సమస్యలే కారణమంటూ లేఖ

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఏప్రిల్ 17, ప్రభాత వార్త:** కుటుంబ కలహాలకు తోడు పిల్లలూ, తానూ ఆనారోగ్య సమస్యలతో సతమమవుతున్న ఓ గృహిణి తన ఇద్దరు కొడుకులను వేట కొడవలితో నరికిచంపి తానూ ఆత్మహత్య చేసుకున్న సంఘటనతో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీ లేఅవుట్‌లో తీవ్రసంచలనం చోటు చేసుకుంది. బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి, తేజశ్రీరెడ్డి(35) దంపతులు పన్నెండేళ్లక్రితం నగర శివారు జీడిమెట్ల పారిశ్రామికవాడకు వచ్చి గాజుల రామారం సమీపంలోని బాలాజీ లేఅవుట్ సహస్ర మహేశ్ హైట్స్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసముంటున్నారు. భర్త వెంకటేశ్వర్‌రెడ్డి జీడిమెట్ల పారిశ్రామికవాడలోని గ్రాన్యువల్స్ ఇండియా కెమికల్ కంపెనీలో ఉద్యోం చేస్తు కుటుంబాన్ని పోశిస్తున్నాడు. గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తేజశ్రీరెడ్డి తన ఇద్దరు కుమారులైన హర్శిత్‌రెడ్డి(11)ని మొదటగా వేటకొడవలితో గొంతుకోసి చంపేసింది. అనంతరం చిన్న కుమారుడు ఆశీస్‌రెడ్డి(8)ని కూడా కత్తితో నరికిచంపిన తేజశ్రీ ఆమె నివసిస్తున్న అపార్ట్‌మెంట్ ఆరవ అంతస్థుపైకి వెళ్లి మేడపై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. చుట్టుపక్కల వారు ఇచ్చిన సమాచారంతో జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హనుమంతరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న ఆమె చిన్నకుమారుడు ఆశీష్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మరణించాడు. అంతకుముందే ఆమె రాసిన నాలుగు పేజీల సూసైడ్ నోట్‌లో భర్త వేధింపులతోపాటు గతకొన్ని సంవత్సరాలుగా తనకు, తన పిల్లలకు తీవ్ర ఆనారోగ్య సమస్యలు ఉండటంతో పిల్లలను చంపి తానూ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు పేర్కొంది. దీనికితోటు కుటుంబకలహాల నేపథ్యం రాసి తనకు జీవితంపై విరక్తి చెందినట్లు పేర్కొన్నట్లు డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు.

పూర్తివివరాలను సేకరించి విచారణ చేస్నున్నట్లు ఆయన పేర్కొ న్నారు. తేజశ్రీరెడ్డి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో పాటు వివివిధ కోణాలలో శారీరక, మానసిక సమస్యలతో సతమతమవుతున్నట్లు తెలుస్తుందని ఆయన తెలిపారు

# విద్యామంత్రిగా ఉండగా ఒక్క డిగ్రీకాలేజీ కూడా ఎందుకు రాలేదు?

## వందపడకల ఆస్పత్రి జిఒ ఇస్తే ఆపింది నీవుకాదా..?

### ఎమ్మెల్యే కడియంపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రోజు రోజుకు రెండు నియోజకవర్గాలైన జనగామ – స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేల మధ్య మాటలయుద్ధ పెరిగిపోతుంది. ఈనేపథ్యంలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వద్దగల ఓ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి శిష్యుడు కడియం శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, చుక్క నీరు తెచ్చిన మొఖమేనా నీది అని ప్రశ్నించారు. ఇరవై ఏళ్లు ఘన్‌పూర్ ప్రజలు కడియంను తిరస్కరించారని, తిరిగి మళ్లీ గులాబీ జెండాతోనే గెలిచాడన్నారు. మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గానికి వందపడకల ఆస్పత్రిని మంజూరు చేయించి జీవో ఇస్తే ఆపింది కడియం శ్రీహరి కాదా అని, రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఒక్క డిగ్రీ కాలేజి ఎందుకు రాలేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. గులాబీ మాట నీ నోట ఎత్తినంత వరకు ప్రజలు నిన్ను చిత్తుగా ఓడించారని విమర్శించారు. ఒక్క ఎకరంకు ఒక్కకాలువకు ఒక్క చెరువుకు నీళ్లు తెచ్చిన మొఖమేనా నీదని అడుతున్నానని, టీడీపీ హయాంలో నీళ్ల చుక్కలేదు.. కాంగ్రెస్ హయాంలో నలభైవేల ఆయకట్టుకు ఇచ్చింది, కేసీఆర్ హయాంలో 5.25వేల ఎకరాల ఆయకట్టు నీరు ఇచ్చిందన్నారు. 119 నియోజక వర్గాలకంటే మేమే ఎక్కువగా తరలివస్తామన్న కార్యకర్తలకు ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# శృంగేరి పీఠం అనుమతులతోనే రాజన్న ఆలయ అభివృద్ధి

## ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదు

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్



**వేములవాడ, ప్రభాతవార్త:** శృంగేరి పీఠం అనుమతులతోనే రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. గురువారం వేములవాడలో పర్యటించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఆలయ పునఃనిర్మాణం సందర్భంగా చేపట్టనున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వేములవాడ ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు అవసరమైన టెండర్ ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వాస్తు ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, కాళ భైరవ స్వామి, దక్షిణామూర్తి, వీరభద్రస్వామి, ఆంజనేయ స్వామి, సూర్య భగవానుడు, జ్వాఆలా ముఖి వంటి 8 ఉప ఆలయాలపై తదుపరి పాటించాల్సిన మార్గం, శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవలు, ఏకాంతంగా జరుగుతాయని, ఎటువంటి లోటు పాట్లు ఉండవని తెలుపుతూ అవసరమైన మార్గదర్శకాలు, అనుమతులను ఈ నెల 27వ తేదీన శృంగేరి పీఠం నుంచి పొందాలని అన్నారు. ఉప ఆలయాలకు ఎక్కడ కూడా అభివృద్ధి పనులలో భాగంగా మూల విగ్రహాలను కదపకుండా కాశి, జోగులాంబ దేవాలయ పరిధిలో ప్రతిపాదించిన మాదిరిగా ఎటువంటి దోషాలు లేకుండా మాత్రమే అభివృద్ధి అవుతుందని, శృంగేరి పీఠం నుంచి అనుమతులు పొంది, వారు సూచించిన మార్గాలను మాత్రమే అనుసరిస్తూ అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదని తెలిపారు. ప్రస్తుతం 76 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు భూసేకరణ పెండింగ్ లేదని తెలిపారు. ఆలయ నిర్మాణ పనుల మానిటరింగ్ కమిటీని జూన్ నెలలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 27 నాడు శృంగేరి పీఠం మార్గదర్శకాల ప్రకారం అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. సమావేశంలో ధార్మిక సలహాదారులు గోవింద చారి, స్థపతి వల్లి నాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఆర్‌అండ్‌బి సిఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, సిఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఎస్ఈ బి.లక్ష్మణ్, ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులున్నారు.

# కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి అండగా నిలిచిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** వీధి కుక్కల దాడిలో గాయపడి కోమాలో ఉన్న నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ ప్రాంతానికి చెందిన చిన్నారి హారిక వైద్యానికి సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సిఎం చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుక

# బిజెవైఎం వినూత్న నిరసన ప్రదర్శన




బిజెవైఎం కార్యకర్తలను అరెస్టు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్‌లో కేసులో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఎఐసిసి నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఈడి చార్జి షీట్‌లో చేరి చ్తే, దీన్ని వక్రీకరిస్తూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆందోళ నలకు కౌంటర్‌గా బిజె వైఎం గురువారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వ హించింది.

బిజె వైఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో కార్య కర్తలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ ఖైదీ దుస్తుల వేష ధారణ లో ఉన్న ఫొటోలను వినూత్నంగా ప్రద ర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, అగ్రనేతలకు వ్యతి రేకంగా కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ట్రాఫిక్‌కు పెద్దఎత్తున అంతరాయం ఏర్పడి, ఉద్రి క్తత పరిస్థితి వచ్చింది. దీంతో పోలీసులు కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా కార్యకర్తలు, పోలీసుల మధ్య వాగ్వివాదం, తోక్కిసలాట జరిగింది. అంతకు ముందు బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ దేశంలోని ప్రజలను మధ్యపెట్టెందుకు కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపడం సిగ్గు చేటని విమర్శించారు.

స్కాములు చేసిన దొంగలే పెద్ద మనుషులుగా సమాజంలో చెలామణి అవుతుంటే సమాజం సిగ్గుపడుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి చిత్తశుద్ధి ఉంటే తమ నిజాయితిని నిరూపించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇడి రాజ్యాంగ బద్ధంగా తన పనిని చేసుకుపోతుంటే నిజాయితీపరులైన ఇడి అధికారులపై తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమన్నారు.

# మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టుకు రూ.11,693 కోట్లు రుణం



## అభివృద్ధి పనులకు నిధుల సమీకరణకు జైకాతో చర్చలు

## జైకా వైస్‌ప్రెసిడెంట్ షోహెయ్ హారాతో రేవంత్ బృందం సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 17:** రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ(జైకా) ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసి డెంట్ షోహెయ్ హారా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ.24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్య యంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటి స్తుందని చెప్పారు. మెట్రోతో పాటు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు, కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హారా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాల్సిందే

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ఇడి కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతలు మాట్లాడింది వారి అభిప్రాయాలు కాదని, రాహుల్ గాంధీ రాసిచ్చిన స్క్రిప్ట్‌నే వారు చదివారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలపై కాంగ్రెస్ నేతలు వాడిన దుర్భాష కేవలం అవమానకరమైనది మాత్రమే కాదని, ప్రజలు సైతం ఉలిక్కి పడే భాషను వాడారని అన్నారు. ఇది రాజకీయ దివాళా కోరుతనంతో చేసిన అవమానకరమైన ప్రవర్తన అని ఫైర్ అయ్యారు. ఈ స్థాయి ప్రవర్తనను తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తోందని, దీనిపై రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ భేషరతుగా క్షమాపణలు చెప్పాలని కేంద్రమంత్రి డిమాండ్ చేశారు. ఇక దేశ ప్రజలంతా ఛీత్కరించుకుంటున్నారన్న నిరాశనో, లేక దేశాన్ని ఇంకా దోపిడీ చేయలేకపోయామన్న పేరాశనో అని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కాంగ్రెస్

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:**ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఎమర్జెన్సీని విధించి ప్రజల గుండెల్లో చీకట్లు నింపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బిజెపి ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్‌ను ఎన్నికల్లో ఓడగొట్టిన నీచపు చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. దేశాన్ని మతం పేరుతో విడగొట్టిన నీచపు చరిత్ర ఉందన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఏ విధంగా ఏర్పాటు అయ్యాయి? ఆ వేర్పాటువాదానికి కారణం ఎవరో కూడా చెప్పాలన్నారు. ఈ దేశ ప్రతి పౌరుడు చట్టాలకు లోబడి నడుచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేసి బిజెపి కార్యకర్తలపై, ఆర్ఎస్ఎస్ లాంటి సేవా సంస్థలపై నిషేధం విధించినప్పుడు చట్టపరంగా ఎదుర్కొన్నాం తప్ప, ఇలా రోడ్లమీదకి రాలేదన్నారు. ఈ దేశ చట్టాలపై ప్రజాస్వామ్యంపై గౌరవంతో కేసులను ఎదుర్కొని నిర్దోషులుగా బయటకు వచ్చిన చరిత్ర బిజెపిది అన్నారు. పాతాళం నుంచి ఆకాశం వరకు అవినీతిమయం చేసి దేశాన్ని అంధకారంగా చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగబద్ధ పదవుల్లోఉన్న వ్యక్తుల గురించి ఎలా మాట్లాడాలో తెలియకపోవడం సిగ్గుచేటు అన్నారు.

బిజెపి నాయకులపై అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ యాదవ్ మాటలు వారి భాష కాంగ్రెస్ పార్టీ నైజాన్ని మరోసారి బయటపెట్టిందన్నారు. ఇలాంటి కారుకూతలు కూసే అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీకి అడ్డంకిగా మారాడని ఇన్ని రోజులు పక్కకు పెట్టారు. పదవి రాగానే మళ్లీ అవే కారుకూతలు కూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరిస్తున్నామన్నారు. దేశ ప్రధాని మోడీపై దిగజారుడు మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మీ నేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ లాంటి మీ నాయకత్వం మీకు అలాంటి భాషా, అలాంటి మాటలు, అలాంటి సంస్కృతి నేర్పారు కానీ మాకు మా నేతలు అలా నేర్పలేదు.

## బెట్టింగ్ యాప్‌లో నష్టం.. విద్యార్థి బలవన్మరణం

**హైదరాబాద్ (అత్తాపూర్) ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** బెట్టింగ్ యాప్ భారిన పడి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అత్తాపూర్ రెడ్డిబస్తీలో చోటుచేసుకుంది. సిఐ నాగేశ్వర్‌రావు వివరాల ప్రకారం.. గద్వాల్ జిల్లాకు చెందిన పవన్ అత్తాపూర్‌లో రెడ్డి బస్తిలో నివాసం ఉంటూ మాసబ్ ట్యాంక్ జెఎన్‌టియులో ఎమ్ టెక్ చదువుతున్నాడు. ఈ క్రమంలో యాప్స్‌లో బెట్టింగ్‌కు పాల్పడిన పవన్ ఒకేసారి 1లక్ష పోగొట్టుకున్నాడు. తరవాత తన వద్ద ఉన్న ఐఫోన్, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను అమ్ముకొని బెట్టిం గ్‌కు పాల్పడ్డాడు. చదువు కోసం తల్లిదండ్రులు పంపిన డబ్బులను సైతం బెట్టింగ్‌యాప్‌లో పెట్టి మోసపోయాడు. చివరికి ఒక్క రూపాయి కూడా లాభం రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థి పవన్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడడంతో కుటుంబసభ్యులు తీవ్రవిషాదంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి పవన్

## బదలీలతో పాటు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### ఎక్సైజ్ కమిషనర్, అడిషనల్ కమిషనర్ కలిసిన టిజిఒ నాయకులు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**ఎక్సైజ్ శాఖలోని ఉద్యోగుల బదిలీలతో పాటు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిజివో సెంట్రల్ అసోసియేషన్ గురువారం ఎక్సైజ్ కమీషనర్ హరికిరణ్,ఇంచార్జ్ అడిషనల్ కమిషనర్‌ఖురేషీలను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందచేశారు.ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్/ హెడ్ కానిస్టేబుల్ బదిలీలు జరగక సుమారు ఎనిమిది సంవత్సరాలు గడిచిందని వారు ఇచ్చిన వినత పత్రంలో పేర్కొన్నారు.జీవో నెం 317లో భాగంగా సిడి, సిజడ్, ఎంజడ్ నుంచి మరో సిడి, సిజడ్, ఎంజడ్ ప్రాంతాలకు బదిలీ చేశారని, వీరి బదిలీలు జరిగిన మూడున్నర సంవత్సరాలు పూర్తయినా బదిలీలకు నోచుకోలేదని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇదే అంశాన్ని మంత్రి జూల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చామని, బదిలీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ వేసవిలో ఇందుకు సంబంధించిన బదిలీలు జరగక పోతే తమ కుటుంబాలు ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వేసవి బదిలీలు చేయాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు, సర్వీస్ రూల్స్ సవరణలు, విధి నిర్వహణలో ఉండి ప్రమాదానికి గురి అయిన వారికి స్టేట్ బ్యాంక్ వారితో అవగాహన ఒప్పందం చేసుకొని ప్రమాద భీమా కల్పించాలనే 17 డిమాండ్లను కమిషనర్ దృష్టికి తీసురాగా తన పరిధిలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఏలూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ,. రామకృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ సంస్కృతి చాటేలా నిర్వహించాలి

### టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్క ృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించాలిప్రపంచ సుందరి పోటీల నిర్వహణపై మంత్రి జూపల్లి సమీతెలంగాణ సంస్క ృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించాలని పర్యాటక, సాంస్క ృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ప్రపంచ సుందరి పోటీల నిర్వహణపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. విశిష్ట సంస్క ృతులకు కొలువైన తెలంగాణ వైభవం ఒక్క హైదారాబాద్ నగరంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో నిక్షిప్తమై ఉందని, ఆయా ప్రాంతాలకు ప్రపంచ దేశాల సుందరీమణులను తీసుకెళ్లి వాటి గొప్పతనాన్ని వివరించాలని అన్నారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, చారిత్రక కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా అందాల పోటీలను సద్వినియోగం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించడం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధి తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా వేదికల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. వివిధ వేదికల్లో వేడుకలు నిర్వహిస్తున్నందున ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని, జిల్లా కలెక్లర్లు, ఎస్పీలు, ఇతర అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని సుచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలను ఇందులో భాగస్వాములను చేయాలన్నారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ జెండాగే హానుమంత్ కొండిబా, క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ సోని బాలదేవి, యుజవన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటుశ్వర్లు, భాషా, సాంస్క ృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు .

**టూరిజం స్టేక్‌హోల్డర్స్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన మంత్రి**

ప్రపంచం ఎంత శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే అంతే వేగంతో ఆతిథ్య, టూరిజం రంగాలు కూడా వృద్ధి చెందుతున్నాయని పర్యాటక, సాంస్క ృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. టూరిజం ప్లాజాలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్) ఆధ్వర్యంలో యూరోపియన్ యూనియన్ సహకారంతో నిథిమ్ ఆద్వర్యంలో నడుస్తున్న ప్రాజెక్ట్ కు సంబంధించిన టూరిజం స్టేక్‌హోల్డర్స్ వర్క్‌షాప్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసిన లాంఛనంగాప్రారంభించారు. నిథిమ్ విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది. అనంతరం వెబ్ సైట్ ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. యూరోపియన్ ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి చొరవ తీసుకున్నందుకు డైరెక్టర్ జెండాగే హానుమంత్ కొండిబాను మంత్రి జూపల్లి అభినందించారు.ఈ సదర్భంగా లాట్వియా లోని విడ్జెమ్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ ప్రొఫెసర్ అగిట, పోర్చుగల్ లోని ఇన్‌స్టిట్యూటో పాలిటెక్నికో డి సెటుబల్ ప్రొఫెసర్ దురాటే జారా బ్రాసిల్, పాండిచ్చేరి యూనివర్శిటీ ప్రొఫెసర్ సంపద కుమార్ స్వైన్, సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కర్ణాటక అసోసియేట్ ప్రొఫెసర్,హెడ్ డాక్టర్ జి. మహేందర్, ఇతర కన్సార్టియం సభ్యులను మంత్రి జూపల్లి కృష్ణారావు సన్మానించారు.

# అకాల వర్షాలతో ఆగమాగం

### నీటి పాలైన యాసంగి పంటలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు అకాల వర్షం కన్నీళ్లు తెప్పించింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కామారెడ్డి జిల్లాల్లో దెబ్బతిన్న పంటలతో రైతులు తల్లడిల్లిపోయారు. కల్లాల్లోని ధాన్యం, మిర్చి, మక్కలు వరదపాలు కాగా, పలు జిల్లాల్లో వరి, మక్క పంటలు, మామిడి కాయలు నేల వాలిపోయాయి. మరోపక్క ఈదురుగాలులకు కల్లాల్లోని పరదాలు చెల్లాచెదురుకావడంతో చేతికందివచ్చిన పంట నీటిపాలైంది. ప్రధానంగా కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి, మొక్కజొన్న తడిసిపోయాయి. ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో కాంటాలకు సిద్ధంగా ఉన్న ధాన్యంపై అడుగు మేర నీళ్లు చేరడంతో అన్నదాతలు ఆ నీళ్లను బకెట్లతో ఎత్తిపోశారు. అర్ధరాత్రి కావడంతో ఎక్కువమంది రైతులు ఆరబెట్టిన ప్రదేశాలకు చేరుకోలేకపోయారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం, ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటలు పూర్తిగా తడిసిపోయాయి. కల్లూరు మండలంలో పొలాల్లో వరి పంట నేలమట్టమైంది. ఖమ్మం మార్కెట్‌లో యార్డులో మిర్చి బస్తాలు తడిశాయి. వైరాలో అత్యధికంగా 3.4 సెంమీ వర్షపాతం నమోదైంది. భద్రాద్రి జిల్లాలోని పలు మండలాల్లో భారీ వర్షం కురవడంతో పంటలకు నష్టం వాటిల్లింది. మహబూబాబాద్ మండలంలో ఓ మోస్తరు వాన పడింది. నర్సింహులపేట మండలంలో 150 ఎకరాల్లో వరిపంట నేలవాలి వడ్లు రాలిపోయాయి. ఉమ్మడివరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చాలా చోట్ల మామిడికాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడికాయలు నేలరాలగా అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారు.

## పుప్పాలగూడలో 450 ఎకరాల్లో ఐటి నాలెడ్జ్ హాబ్

### ప్రభుత్వ లక్ష్యం 5 లక్షల మందికి ఉపాధి

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** పుప్పాలగూడ పరిసరాల్లో సుమారు 450 ఎకరాల్లో మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పరిశ్రమల, రెవెన్యూ శాఖ కీలక అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఎఎస్ అధికారుల కోసం ప్రభుత్వం గతంలో స్థలాలు కేటాయించింది. వీరితోపాటు రెవిన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో ఆపరేటివ్ సొసైటీ తదితర సొసైటీలకు సుమారు 200 ఎకరాలకు పైచిలుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. పుప్పాలగూడ పరిధిలో సొసైటీలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు సబ్ కమిటీ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ భూమికి పక్కనే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కు సంబంధించిన సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం గా మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ అభివృద్ధికి సుమారు 450 ఎకరాలు అందుబాటులో ఉంది అని చెప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయబోతున్న ఐటీ హబ్ ద్వారా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగింది, ఆ తర్వాత నాలెడ్జ్ హబ్ ఏర్పాటయింది, ఆ తర్వాత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రూపు దిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులో హైదరాబాద్ భాగస్వామి అయిందని, ఇప్పుడు కూడా ఐటీ రంగంలో ఎఐ టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పును హైదరాబాద్ అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది. హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధిలో సుస్థిర స్థానాన్ని ఇప్పటికే సాధించింది, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రులు చర్చించారు. అభివృద్ధిని కొనసాగించే క్రమంలో పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

## 26.7 కేజీల గంజాయి పట్టివేత

### రెండు కేసుల్లో ఇద్దరి అరెస్టు

### తొమ్మిది మందిపై కేసు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ధూల్‌పేట్‌లో గంజాయి అమ్మకాలకు అక్ర మంగా దిగుమతి చేసుకున్న 25.230 కేజీల గంజాయిని ఎస్‌టిఎఫ్ బృందం పట్టుకుంది. ఇదే టీమ్ మరో 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. తాము పట్టుకున్న మొత్తం 26.7 కేజీల గంజాయి విలువ రూ.13.50 లక్షలు ఉంటుందని అంచనా వేసినట్లు టీంలీడర్ అంజిరెడ్డి తెలిపారు. ధూలపేటలో రాణి అవంతిబాయ్ విగ్రహం సమీ పంలో ఒరిస్సా నుంచి దిగుమతి చేసుకున్న గంజాయిని తీసువెళుతున్న అకాష్‌సింగ్‌ను ఎస్‌టిఎఫ్ ఏ టీమ్ సిబ్బంది పట్టుకుని ఆ వ్యక్తిని, గంజాయిను ధూలపేట్‌లో అప్పగించినట్లు తెలిపారు. కేసుతో సంబంధం ఉన్న లఖన్‌సింగ్, సం జయ్‌సింగ్, జ్యోతి బాయ్, అనంద్‌సింగ్, మణిష్‌సింగ్, దీప, నిరంజన్ కుమార్‌లపై కూడ కేసు నమోదు చేసినట్లు అంజిరెడ్డి తెలిపారు. జియాగూడ పీలాకాశీ శివ మందిర్ సమీనంలో గంజాయిని అమ్మకాలు జరుపుతున్న భద్రి నారాయణ్‌సింగ్‌ను ఎస్‌టిఎఫ్ ఏ టీమ్ పట్టు కున్నారు. నిందితుడి వద్ద ఉన్న 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బంగ్లా వాలా అజయ్‌సింగ్, మంజు దేవి లకు సంబం ధం ఉండడంతో వారిపై కూడ కేసునమోదు చేసినట్లు తెలిపారు.

**ఎక్సైజ్ ఎస్ఐ బానాల మురళీకృష్ణకు క్యాష్ అవార్డు**

భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పని చేసిన సమయంలో పట్టుకున్న గంజాయి కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల శిక్షతో పాటు రూ. 20 వేల జరిమాన పడే విధంగా కేసు రాసిన బానాల మురళీ కృష్ణకు గురువారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి చేతులమీదుగా క్యాష్ అవార్డును అందించారు. ప్రస్తుతం ఊట్నూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా మురళీ కృష్ణ పనిచేస్తున్న ఆయన 2023 భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో పని చేసిన సమయంలో 28 కేజీల గంజాయిని రవాణ చేస్తు న్న వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ నిందితుడికి శిక్షపడేలా కేసును, సాక్షులను ప్రవేశపెట్టడంలో కీలకపాత్ర వహించిన మురళీకృష్ణకు అబ్కారీ భవన్ ప్రధాన కార్యాలయంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ చాంబరులో క్యాష్ అవార్డును అందించారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి తదితరులు ఉన్నారు.



గురువారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

## కంచ గచ్చిబౌలి భూములను ప్రైవేటీకరించే ఆలోచన లేదు

### బిఆర్ఎస్ హయాంలో అమ్మిన భూములపై కెటిఆర్ చర్చకు సిద్ధమా?

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** కంచ గచ్చిబౌలి భూములను ప్రైవేట్ పరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో మాట్లాడుతూ హెచ్‌సియుభూములు, గత బిఆర్ఎస్ హయంలో ప్రభుత్వ భూముల అమ్మకాలకు సంబంధించి చర్చకు కెటిఆర్ సిద్ధమా? అని మహేష్ సవాల్ విసిరారు. విలేకరుల ఆధ్వర్యంలో చర్చకు నేను రెడీ అని ఆయన అన్నారు. హెచ్ సి యు భూముల గురించి మాట్లాడడానికి కేటీఆర్ కి సిగ్గుండాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును వక్రీకరిస్తున్న కేటీఆర్, హరీష్ రావు తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థమవుతుందా? అని అడిగారు. భూములకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు విషయాన్ని కేటీఆర్, హరీష్ రావు పక్క దారి పట్టిస్తున్నారు అని అన్నారు. హెచ్‌సియు భూముల్లో పారిశ్రామిక ప్రగతితో ఐదు వేల ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్, బీజేపీ నేతల పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను చౌకగా అమ్మేశారని ఆరోపించారు. గతంలో అనేక సార్లు బిఆర్ఎస్ పార్టీ కి కోర్టులు మొట్టికాయలు వేసింది కోర్టులంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవం అని ఆయన అన్నారు. హెచ్ సియు భూములపై ఎ ఐ టెక్నాలజీతో రూపొందించిన ఫేక్ విడియోలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రిట్వీట్ చేశారని అరోపించారు. సాక్షాత్తు ప్రధానమంత్రి సైతం భూములకు సంబంధించి అవాస్తవాలు మాట్లాడారని విమర్శించారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవిని నుంచి దిగిపొమ్మటానికి కేటీఆర్ కి సిగుండాలని అన్నారు. దేశ చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ, అభివ్రుది పథకాలను అమలు చేస్తున్నందుకు రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోవాలా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో రౌడీలకి కొదవలేదు కవిత రౌడీ కాబట్టే ఢిల్లీ వెళ్లి లిక్కర్ దందా చేసిందని మహేష్‌కుమార్ విమర్శించారు.

## మున్నేరులో మునిగి ఇద్దరు మృతి

**క్రైమ్ ఖమ్మం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఇంట్లో కుటుంబసభ్యులకు క్రికెట్ ఆడటానికి చెప్పి బయలుదేరివెళ్లారు, ఈత రాకపోయినా ఇద్దరు సాహసించి ఈ ప్రమా దాన్ని తెచ్చుకున్నారు. మున్నేరు బ్రిడ్జి సమీపంలో ఈత నేర్చుకోవడానికి నీటిలోకి దిగారు. వెరసి నీటిలో కాలుజారిపడి కొట్టుకుపోయి మృతి చెం దారు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా కానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్ పరిధి గురువారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రడం భాను ప్రకాష్ కథనం ప్రకారం.. ఉదయం 6:30 గంటలకు ఖమ్మం నగరం గుట్టలబజారు చెందిన విద్యార్థి, గాంధీచౌక్ సాయిబాబాగుడి ప్రాంతానికి చెందిన మరో విద్యార్థి ఇద్దరు స్నేహి తులు. వీరిద్దరూ దానవాయిగూడెం మున్నేరు బ్రిడ్జి సమీపంలో ఈత నేర్చు కోవడానికి నీటిలో దిగారు. గుట్టలబజార్ నివాసి కూచిపూడి బిన్విత్ (16) గాంధీ చౌకు చెందిన అన్నం కిరణ్‌తేజ (16) ఈ ప్రమాదంలో మృతి చెందారు. వేసవి సెలవులు కావడంతో సరదాగా క్రికెట్ ఆడుకుంటామని చెప్పి వెళ్లిన విద్యార్థులు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఇరువురు కుటుంబాలలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి. మృతులిద్దరి తండ్రులు సుబ్బారావు, ముద్దు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నీట మునిగిన మృతదేహాలను బయటకుతీసి శవ పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం వారిద్దరు మృతదేహాలను మృతుల బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజ్‌తరుణ్‌తో నాకు ప్రాణహాని ఉంది

### నా ఇంటికి వచ్చి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : లావణ్య



నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న లావణ్య

**హైదరాబాద్ (నార్సింగి), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** రాజ్ తరుణ్-లావణ్యల గొడవ మళ్లీ రచ్చకెక్కింది. కొన్నాళ్లు స్తబ్దుగా ఉన్న వీరి గొడవలు బుధవారం మళ్లీ ఒక్కసారిగా రక్తి కట్టించాయి. రాజ్ తరుణ్ తల్లిదండ్రులు, వారి అనుచరగణం బుధవారం కోకాపేట్‌లో లావణ్య ఉంటున్న ఇంటికి వచ్చి గొడవ పడ్డారు. సీసీ కెమెరాలు, ఫర్నీచర్ ధ్వంసం చేసి లావణ్యను ఇంట్లో నుంచి గెంటేసేందుకు ఆమెను పట్టుకొని లాగారు. అడ్డు వచ్చిన ఆమె సోదరుడిపై దాడి చేశారు. తన కుమారుడి ఇంట్లోకి తమను అనుమతించడం లేదంటూ బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం తెల్లవారు ఝాము వరకు అక్కడే రాజ్ తరుణ్ తల్లిదండ్రులు ఉండిపోయారు. పోలీసులు వచ్చి లావణ్యకు సర్దిచెప్పి వృద్ధ దంపతులను ఇంట్లోకి పంపించారు. ఇందుకు లావణ్య కూడా అంగీకరించి, తన అత్తా మామలను ఇంట్లోకి తీసుకెళ్లింది. గురువారం లావణ్య నార్సింగి పోలీసు స్టేషన్‌కు వెళ్లి, రాజ్ తరుణ్ ప్రోత్సాహంతోనే 15.మంది రౌడీలు నా ఇంటికి వచ్చి నాపై దాడి చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గొడవలు వద్దు, ఇక ప్రశాంతమైన జీవితంను గడుపుదామని మీడియా ముఖంగా నేను రాజ్‌కు క్షమాపణలు కూడా చెప్పానని తెలిపారు. అయినా రాజ్ నన్ను వదిలించుకోవాలని, అనేక కుట్రలు గతంలో చేశారని, ఇప్పుడూ చేస్తున్నారని వివరించింది. రాజ్ తరుణ్ వ్యవహార శైలిని గమనిస్తే నన్ను చంపేందుకు కుట్ర చేస్తున్నారని, ఆయనతో తనకు ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరానని తెలిపింది. నన్ను ఇంకా వేటాడాలనుకునే రాజ్ తరుణ్‌పై చట్టపరంగానే నేను ముందుకు వెళ్తానని, ఆయనను కోర్టుకు ఈడుస్తానని, జైలుకు పంపిస్తానని స్పష్టం చేసింది. యాంటిస్పేటర్ బేయిల్‌పై ఉన్న రాజ్ ఇలా నాపై రౌడీలతో దాడికి ఉసిగొల్పడం కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందన్నారు. నాపై దాడి చేసిన దృశ్యాలు సీసీ కెమెరాలు, నా ఇంటికి వచ్చిన వారి సెల్‌ఫోన్లలో వీడియోలు రికార్డు అయ్యాయని, వాటిని పోలీసులు పరిశీలించి, నాకు న్యాయం చేయాలని లావణ్య కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# 'అఖండ 2' యాక్షన్ ప్లాన్

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా తన బ్లాక్ బస్టర్ హిట్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం అఖండ 2 కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం మొదటి భాగానికి సీక్వెల్‌గా వస్తుండగా పాన్ ఇండియా లెవెల్లో దీనిపై సాలిడ్ బజ్ నెలకొంది. అయితే ఈ చిత్రం కోసం బోయపాటి శ్రీను మరింత కేర్‌ని స్క్రిప్ట్ నుంచి చాలా అంశాల్లో తీసుకుంటున్నారు. ఇక బోయపాటి సినిమాల్లో యాక్షన్ ఎపిసోడ్స్‌కి ఒక సెపరేట్ ట్రాక్ రికార్డు ఉంటుంది. ప్రతీ సినిమాకి కూడా కొత్త కొత్త యాక్షన్ ఎపిసోడ్స్‌ని తాను డిజైన్ చేయించుకుంటారు.



ఇలా అఖండ 2 యాక్షన్ సీక్వెన్స్‌లపై కూడా క్రేజీ టాక్ వినిపిస్తుంది. దీనితో ఈ మొత్తం సినిమాకి నాలుగు స్టంట్ డైరెక్టర్స్ వర్క్ చేస్తున్నారట. రామ్ లక్ష్మణ్ సోదరులు అలాగే పీటర్ హెయిన్ సహా మరో ప్రముఖ స్టంట్ మాస్టర్ రవి వర్మలు అఖండ 2లో యాక్షన్‌లు తెరకెక్కిస్తున్నారట. అయితే వీరిలో రవి వర్మతో బోయపాటి మరింత స్పెషల్‌గా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. గతంలో సరైనోడులో కూడా రవివర్మ సాలిడ్ వర్క్ అందించారు. రామ్ చరణ్‌తో ధృవ సినిమాకి కూడా తాను వర్క్ చేశారు. సో ఇలా అఖండ 2లో యాక్షన్ ఎపిసోడ్స్ కూడా వేరే లెవెల్లో బోయపాటి ప్లాన్ చేస్తున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

# 'డియర్ ఉమ' ప్రిరిలీజ్

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరా మెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచయిత, నిర్మాత, హీరోయిన్ సుమయ రెడ్డి మాట్లాడుతూ, అనంతపూర్ నుంచి వచ్చినందుకు చాలా గర్వంగా ఉంది. కొబ్బరికాయ కొట్టినప్పటి నుంచి గుమ్మడి కాయ కొట్టే వరకు సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. మీడియానే మా ఈవెంట్‌కు ముఖ్య అతిథి. సాయి రాజేష్ గారు నేను చెప్పాల్సిందంతా చెప్పేశారు. తెలుగమ్మాయిలు ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎక్కువగా వస్తున్నారు. నేను ఓ అడుగు ముందుకు వేసి సినిమాని నిర్మించాను. అందరూ నాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. నేను రాసిన, తీసిన షార్ట్ ఫిల్మ్‌కు మంచి ఆదరణ దక్కింది. ఆ తరువాత సాయి రాజేష్ గారితో మళ్లీ డియర్ ఉమకు పని చేశాం. నాకు అండగా నిలిచిన మధు, చక్రవర్తిలకు థాంక్స్. నవీన్ వల్లే రదన్ మా ప్రాజెక్టులోకి వచ్చారు. ప్రతీ ఒక్కరూ వారి వారి డ్రీమ్ ప్రాజెక్టుకి పని చేసినట్టుగానే వర్క్ చేశారు. ప్రతీ మగాడి విజయం వెనుక ఆడది ఉన్నట్టే.. ప్రతీ అమ్మాయి విజయం వెనకాల ఓ అబ్బాయి ఉంటాడు. నగేష్ ఈ ప్రాజెక్ట్ స్టార్టింగ్ నుంచీ నాతో పాటే ఉన్నారు. మీ కోసం మీరు నిలబడకపోతే, మీ కోసం ఎవరూ నిలబడరు. ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్ట్‌ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాను. ఏప్రిల్ 18న మా చిత్రం థియేటర్లోకి రాబోతోంది. అందరూ చూసి సినిమాని విజయవంతం చేయండి అని అన్నారు. పృథ్వీ అంబర్ మాట్లాడుతూ, డియర్ ఉమ సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఎంతో సపోర్ట్ చేసిన టీంకు థాంక్స్. నా దియా చిత్రాన్ని ఇక్కడ అందరూ ఆదరించారు. మొదట్లో తెలుగు అంతగా అర్థం అయ్యేది కాదు. ఇప్పుడు తెలుగు నేర్చుకుంటున్నాను. సుమయ రెడ్డి ఈ చిత్రం కోసం చాలా కష్టపడింది. డియర్ ఉమ సినిమాను ఏప్రిల్ 18న అందరూ చూడండి అని అన్నారు. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ, డియర్ ఉమ



చిత్రం కోసం మా టీం అంతా చాలా కష్టపడింది. బుర్రకథ చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశాను. అక్కడే సుమయ రెడ్డిని కలిశాను. ఆ తరువాత ఓ షార్ట్ ఫిల్మ్‌కి పని చేశాం. కరోనా టైంలో సుమయ రెడ్డి ఓ కథ రాశారు. అది నాకు చాలా నచ్చింది. అలా డియర్ ఉమ చిత్రం మొదలైంది. మేం ఈ కథను నమ్మి చాలా మంది వద్దకు తిరిగాం. కానీ కథలో చాలా మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చింది.



ప్రగ్యా జైస్వాల్ మోడల్‌గా, నటిగా బాగా ఫేమస్. ఆమె తెలుగు, తమిళం, హిందీ భాషా చిత్రాలలో ఎక్కువగా నటిస్తుంది. ఆమెకు చిన్నప్పటి నుంచి నటన, నాటకాల పట్ల మక్కువ ఎక్కువ. తెలుగు కంచె, ఓం నమో వెంకటేశాయ, జయజానకి నాయక, అఖండ, వంటి విజయవంతమైన సినిమాల్లో నటించింది. తెలుగు తన నటనకి అవార్డులు కూడా అందుకుంది. తాజాగా ఆమె షేర్ చేసిన సోషల్ మీడియాలో

# మోడల్‌గా, నటిగా ఫేమస్ 'ప్రగ్యా జైస్వాల్'

ట్రెండ్ అవుతున్నాయి. 12 జనవరి 1988న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో జన్మించింది ప్రగ్యా జైస్వాల్. ప్రంజూల్ జైస్వాల్ అనే సోదరి కూడా ఈమెకు ఉంది. పుణెలోని సింబయాసిస్ లా స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. సింబయాసిస్ యూనివర్శిటీలో చదువుతున్న సమయంలో ఆమె వివిధ అందాల పోటీల్లో పాల్గొని విజయ వంతమైన మోడల్‌గా మారింది. 2014లో కళ, సాంస్కృతిక రంగంలో ఆమె సాధించిన విజయానికి సహజీవన సాంస్కృతిక పురస్కారాన్ని అందుకుంది. అందాల పోటీ ఫెమినా మిస్ ఇండియా 2008 ద్వారా మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్ మరియు మిస్ ఫ్రెండ్ ఎర్త్ టైటిల్‌లను గెలుచుకుంది.



మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

# 'ఎల్‌సిసి' ట్రైలర్ రిలీజ్

సినీ అభిమానులకు సంతోషకరమైన వా! యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ బ్యానర్‌పై లీలాధర్ రావు కోలా దర్శకత్వంలో రూపొందిన ఏ ఎల్ సీ సీ (ఓ యూనివర్సల్ బ్యాచిలర్) సినిమా ట్రెయిలర్ విడుదలైంది. కడపలోని కే.ఎస్.ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత డా. చంద్ర ఓబులరెడ్డి ట్రెయిలర్‌ను రిలీజ్ చేశారు. ట్రెయిలర్ చూసిన ప్రేక్షకులు సినిమాను థియేటర్లలో చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. దర్శకుడు లీలాధర్ రావు కోలా, హీరో జె.పి నవీన్‌లకు ఈ చిత్రం విజయాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తమైంది. అదే సందర్భంలో, లీలాధర్ రావు తండ్రి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన శివానంద స్మరణ కార్యక్రమంలో వీరిద్దరినీ సన్మానించారు. ఈ కార్యక్రమానికి కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, చిత్ర యూనిట్ సభ్యులతో సహా సుమారు 6,000 మంది హాజరయ్యారు.



త్వరలో ఈ ఏ ఎల్ సీ సీ సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడానికి సిద్ధంగా ఉంది. ఇతర చిత్ర తారగణం: దనుష్ దేవర పోలి; శ్రీకర్ కొమాండూరి; కమల్; డి శ్రీనివాసులు రెడ్డి; శామ్ నాయక్; నేత్ర, రాజీవ్ కోలార్, ఇ. రామేశ్వరం, హరినాధ రాజు, తదితరులు. కథ,మాటలు, చిత్రానువాదం, నిర్మాత, దర్శకత్వం: లేలీధర్ రావు కోలా సంగీతం: జస్వంత్ పి సినిమాటోగ్రఫీ: యెస్ చరణ్ తేజ మేకప్: ఆరవ్.

# 'సారంగపాణి జాతకం' నుంచి ట్రైలర్

కోర్ట్ చిత్రంతో కెరీర్ బెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం "సారంగపాణి జాతకం". "జెంటిల్ మ్యాన్, సమ్మోహనం" చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్ శరవేగంగా సాగుతున్న నేపథ్యంలో మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూపా కొడవాయూర్, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, ఈ చిత్రంలో ముఖ్యపాత్రలు పోషించిన వెన్నెల కిషోర్, వైవా హర్ష, సాయి శ్రీనివాస్ వడ్లమాని, ఆదిత్య మ్యూజిక్ ప్రతినిధి నిరంజన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ సినిమా 25 తేదీన రిలీజ్ అవుతున్నది. జెంటిల్మన్, సమ్మోహనం తర్వాత మోహన్ కృష్ణతో మరోసారి సినిమా చేశాను. ఈ సినిమా అవుట్ పుట్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను. ఈ సినిమా హిట్ కావడం గ్యారెంటీ. ప్రియదర్శి, వెన్నెల కిషోర్, వైవా హర్ష, అవసరాల శ్రీనివాస్, వడ్లమాని శ్రీనివాస్, వీకే నరేష్ ఈ సినిమాకు అస్సెట్. ఓ మంచి ఫ్యామిలీ సినిమాను డెలివరీ చేస్తున్నాం అని అన్నారు. హీరోయిన్ రూపా మాట్లాడుతూ, సారంగపాణి జాతకం గురించి చెప్పాలంటే.. నేను స్వతహాగా జాతకాలు నమ్మను.కానీ ఈ సినిమా చేసిన తర్వాత జాతకాలను నమ్మడం మొదలుపెట్టాను. విజయవాడలో డాక్టర్‌గా పనిచేసుకొందామంటే, నన్ను యాక్టర్ చేశారు. సారంగపాణి జీవితంలో ట్విస్టులు ఈ సినిమాలో వినోదాన్ని పండిస్తుంది. సారంగపాణి జాతకంతో ప్రియదర్శి హ్యాట్రిక్ కొట్టబోతున్నాడు. దర్శకుడు ఇంద్రగంటి బంగారం లాంటి వారు. తెలుగు భాష పట్ల ఎంత ప్రేమ ఉంటుందో చెప్పలేం. ఆయన సినిమాలో నటించడం గర్వంగా భావిస్తున్నాం అనిఅన్నారు. దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ, సారంగపాణి జాతకం సినిమా కామెడీ, క్రైమ్ చిత్రం. క్రైమ్ అంశంతో కామెడీ సినిమాను అందించాం. నిర్మాత కృష్ణ ప్రసాద్ ఎంతో ప్రోత్సాహం అందించారు. నేను చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన చిత్రం. మీడియా వల్ల నా సినిమాలు ప్రజల్లోకి వెళ్లాయి. ఈ సినిమాను కూడా మీడియా వీలైనంత మేరకు ప్రేక్షకులకు చేరువయ్యేలా ప్రమోట్ చేయాలని కోరుకొంటున్నాను. కేవలం తెలుగు నటీనటులు నటించిన అచ్చ తెలుగు సినిమా సారంగపాణి జాతకం. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, ఈ సినిమా ఏప్రిల్ 25వ తేదీన రిలీజ్ అవుతున్నది. ఇంద్రగంటితో పనిచేయా లనే కోరిక నెరవేరింది. ఈ టీమ్‌తో మరోసారి వర్క్ చేయాలనే కోరిక కలిగింది. మంచి టీమ్‌తో ఈ సినిమా రూపొందింది. మండు వేసవిలో చల్లని ప్రశాంత మైన వాతావరణం కలిగితే ఎంత ఆనందం ఉంటుందో.. ఈ సినిమా కూడా అలాంటి అనుభూతిని కలిగిస్తుంది.



# 'చౌర్య పాఠం' ట్రైలర్ లాంచ్


బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. మేకర్స్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కారణాలు ఏమైనా ఈ మధ్యకాలంలో ఆడియన్స్ థియేటర్స్ రావడం తగ్గింది. ఇలాంటి సమయంలో అంతా కొత్త వారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే. అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. నిర్మాత మీద విపరీతమైన గౌరవం పెరిగింది. మోత్ పబ్లిసిటీపై నమ్మకంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. మేము వయసుకు వచ్చాం అలానే లిమిటెడ్ థియేటర్స్‌లో రిలీజ్ తర్వాత మోత్ టాక్‌తో ఆ సినిమా చాలా పెద్ద విజయం సాధించింది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేస్తున్నాం. దయచేసి ఆడియన్స్‌ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ సినిమా చూడండి. కార్తీక్ చెప్పిన కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. తను చెప్పిన కాన్సెప్ట్ అసలు క్రైమ్ లేని ఊరు. ఒక్క కేసు కూడా ఫైల్ అవ్వలేదు. నాకు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. దాన్ని బేస్ చేసుకుని ఒక కథ చేశాం. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు. ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న ప్రాసెస్‌లో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ. ఇది టెక్నికల్‌గా నన్ను చాలా ఇంప్రెస్‌చేసింది. దీనికి అద్భుతమైన లవ్ స్టోరీ రాసాడు నిఖిల్. దేవ్ జాండ్ బెస్ట్ సాంగ్స్ ఇచ్చాడు. పెద్ద సినిమా విజువల్స్ లా ఉంటాయి. జీరో లెవల్ ఆక్సిజన్ షూట్ చేశాం. ఇది ఒక డార్క్ కామెడీ ఫిలిం. టెక్నికల్‌గా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. 14 సెట్స్ వేశాం. చాలా కష్టపడి సినిమా తీశాం. అందరూ చాలా సపోర్ట్ చేశారు. రోల్ చాలా మంచి ప్రమోషనల్ సాంగ్ ఇచ్చాడు. నేను స్వయంగా రీ రికార్డింగ్ దగ్గర ఉన్నాను. చాలా అద్భుతంగా వచ్చింది. చాలామంది డిస్ట్రిబ్యూటర్స్‌కి ఈ సినిమా చూశారు. అందరూ ముక్తకంఠంతో మ్యూజిక్ డైరెక్టర్‌ని మెచ్చుకున్నారు. ప్రేక్షకులందరికీ చేతులెత్తి నమస్కరించి అడుగుతున్నాను. ఈ సినిమా కోసం థియేటర్స్‌కి రండి. చూడండి. నచ్చితే నలుగురికి చెప్పండి. మీరు సినిమా చూస్తేనే మేము సినిమా తీగలం. 25న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. మీరంతా ఫ్యామిలీస్‌తో రండి. వాళ్ళందరికీ మంచి ఫ్యూచర్ మీరు ఇస్తారని భావిస్తున్నాను. ఇంద్ర చాలా కష్టపడ్డాడు. సినిమాలో చాలా ఎక్సలెంట్‌గా ఉంది. నిఖిల్ చాలా అద్భుతంగా ఈ సినిమా రాశాడు. ఈ సినిమాని చూసి మా అందరిని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. హీరో ఇంద్రరామ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది. త్రినాథ్ ధమాకాతో 100 కోట్లు సినిమా కొట్టారు. ఆయన అనుకుంటే చాలా పెద్ద స్టార్ కాస్ట్‌తో ఈ సినిమా చేయొచ్చు.



ఆచార్య, ఆర్ఆర్ఆర్ లాంటి పలు క్రేజీ చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి మధురం చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నారు ఉదయ్ రాజ్. రాజేష్ చికిలే దర్శకత్వం వహించారు. వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై యం.బంగార్రాజు నిర్మించారు. ఎ మెమొరబుల్ లవ్ ట్యాగ్ లైన్‌తో టీనేజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 18న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ చిత్ర విశేషాలను గురించి ఇలా ముచ్చటించారు. చిన్నప్పట్నుంచీ చిరంజీవిపై ఇష్టం ఉండేది. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. తర్వాత ఆచార్య షూటింగ్ టైమ్‌లో ఆయన మాట్లాడటం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. 12 ఏళ్లగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్ చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా నటించాను. బంగార్రాజు సపోర్ట్‌తో మధురం చిత్రంలో హీరోగా చేశా. దర్శకుడు రాజేష్ చికిలేతో నాకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. ఆయన ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యాను. నైంటీస్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఇది. పదవ తరగతి అమ్మాయి, తొమ్మిదో తరగతి అబ్బాయి మధ్య నడిచే ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది. ఇందులో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తాను. చిన్న పిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు గెటప్స్ వేయడానికి చాలా కష్టపడ్డా. కొన్ని సీన్లలో కొంచెం చబ్బీగా కనిపిస్తా. మళ్లీ సన్నగా అవడం కోసం ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు కేవలం నీళ్ల మాత్రమే తాగాను. డైరెక్టర్, నేను చదువుకుంది

# అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ 'మధురం'


జెడ్పీహెచ్ స్కూల్‌లోనే కావడంతో అప్పటి విశేషాలను గుర్తు చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. నైంటీస్‌లో స్కూల్స్ ఎలా ఉండేవి, అప్పటి పిల్లలు ఎలా బిహేవ్ చేశారనే వాటిపై కొన్ని రీసెర్చ్‌లు చేశాం. స్కూల్‌కి సైకిల్ వేసుకెళ్లి.. అమ్మాయి ముందు బ్రేక్ కొట్టడం, చేతులు వదిలేసి తొక్కడం లాంటి సీన్లతో పాటు విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. 90ల జనరేషన్‌కు పాత విషయాలను గుర్తుచేసేలా సినిమా ఉంటుంది. ఇందులో కథే హీరో అని భావిస్తారు. షూటింగ్ అంతా లైవ్ లొకేషన్‌లో చేశాం. హీరోయిన్‌గా తెలుగమ్మాయిని తీసుకోవాలనుకున్నా.. కొన్ని ప్రయత్నాలుచేశాం కానీ కుదరలేదు. అయితే వైష్ణవి సింగ్ మాత్రం చాలా బాగా పెర్ఫార్మ్ చేసింది. మధు, రామ్‌ల ప్రేమాయణమే ఈ మధురం చిత్రం. దర్శకుడు రాజేష్ చికిలే ఈ కథను చాలా అందంగా తీర్చిదిద్దారు. నాకు ఏదీ అంత ఈజీగా రాలేదు. చాలా కష్టపడితే కానీ అవకాశాలు వచ్చాయి. ఈ సినిమా విషయంలోనూ కొన్ని సమస్యలు ఫేస్ చేశాను. కానీ నిర్మాత బంగార్రాజు అన్ని విషయాల్లో సపోర్ట్‌గా నిలిచి నాకు ధైర్యాన్ని ఇచ్చారు. నాతో పాటు దర్శకుడు రాజేష్, మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణతో సహా అంతా కొత్త వాళ్లమైనా అందర్నీ ఎంకరేజ్ చేస్తూ చాలా డేరింగ్‌గా ఈ చిత్రాన్ని నిర్మించారు. టీజర్, ట్రైలర్ చూసిన వాళ్లు చాలా ప్లెజెంట్‌గా ఉందని కాంప్లిమెంట్ ఇవ్వడం చాలా ఆనందంగా అనిపించింది. అలాగే పాటలకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందించారు. సినిమాపై నమ్మకంతో నిర్మాత బంగార్రాజు సొంతంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా విషయంలో చాలా మంది నాకు సపోర్ట్‌గా నిలిచారు. ముందుగా విశ్వక్ సేన్ పోస్టర్ లాంచ్ చేశారు. తర్వాత నితిన్ టీజర్‌ను, వీవీ వినాయక్ ట్రైలర్‌ను విడుదల చేసి సపోర్ట్‌గా నిలిచారు. వినాయక్‌ని కలవడం, ఆయన నా గురించి చెప్పిన మాటలు నాకు చాలా ఆనందాన్ని ఇచ్చాయి.



# 'ముత్తయ్య' నుంచి సాంగ్

కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ ముత్తయ్య. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. త్వరలో ముత్తయ్య సినిమా ఈటీవీ విన్‌లో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. స్టార్ హీరోయిన్ సమంత చేతుల మీదుగా ఈ సినిమా నుంచి అరవైల పడుసోడు.. పాటను రిలీజ్ చేశారు. అరవైల పడుసోడు.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ రోడ్రిగ్స్ సూపర్ హిట్ ట్యూన్‌తో కంపోజ్ చేశారు. శివకృష్ణ చారి ఎర్రోజు క్యాచీ లిరిక్స్ రాయగా, విద్యాసాగర్ బంకుపల్లి ఆకట్టుకునేలా పాడారు. అరవైల పడుసోడు.. పాట ఎలా ఉందో చూస్తే, అరవైల పడుసోడు ఎగిరెగిరి పడతాడు తుమ్మాకో తంబాకో తెలవదులేండి.... ఇరవైలా ముసలోడు ఎవ్వనికీ ఇనడీడు తుండేసి బండేసె ఆగం సుండి.... ఎర్రి సోమరికాడు ఎడ్డి కొండడు కాదు జర్ర కిర్రాకు జేస్తాడు మట్టున జూడు... మళ్లీ సోపతిగాడు ఈడో ఎచ్చులపోడు ఈళ్ళు ఓతాన కూడిర్రో అంగడె సూడు.... అంటూ సాగుతుందీ పాట.

నటీనటులు: కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: రచన, దర్శకత్వం: భాస్కర్ మౌర్య, నిర్మాతలు: వంశీ కారుమంచి, వృందా ప్రసాద్, బ్యానర్స్: హైలైఫ్ ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి సహ నిర్మాత: దివాకర్ మణి, అసోసియేట్ నిర్మాత: హేమంత్ కుమార్ సిఆర్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) సినిమాటోగ్రాఫర్: దివాకర్ మణి సంగీతం కార్తీక్ రోడ్రిగ్స్ ఎడిటర్: సాయి మురళి, సౌండ్ డిజైన్ మిక్సింగ్: వంశీ ప్రియ రసినేని ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వెంకట్ కృష్ణ ఆర్ట్: బాలు.



# పిల్లల ఇష్టాలను గుర్తించాలి

పిల్లల ఇష్టాలను గుర్తించాలి! పిల్లల ఇష్టాలను పక్కనబెట్టి డాక్టర్, ఇంజనీర్ చేయాలని తల్లిదండ్రులు కలలుకంటుంటారు. తమ అభిప్రాయాలను పిల్లలపై రుద్దుతుంటారు. తాము చెప్పిన కోర్సు చేయాలని ఒత్తిడి చేస్తుంటారు. దీంతో తమ కోరికలను పక్కనబెట్టి తల్లిదండ్రులు చెప్పిన కోర్సులో చేరి రాణించలేకపోతున్న వారు ఎందరో. పిల్లలు ఏది ఇష్టపడుతున్నారో గుర్తించి అందుకు వారిని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని తెలుసుకోవాలని తల్లిదండ్రులు గ్రహించాలి. కాని కొంతమంది తాము చెప్పిన దుస్తులు ధరించాలని, తాము చెప్పిన చోటికి వెళ్లాలని కూడా ఒత్తిడి తెస్తుంటారు. ఇలా పిల్లల మీద అధికార దర్పం ప్రదర్శిస్తే వాళ్లు నిరాశకు గురవుతారు. చిన్నప్పటి నుంచే వారు ఏ అంశం మీద మక్కువ చూపుతున్నారో గమనించాలి. చదువులో కాని, ఆర్ట్సులో కాని వారు దేనిమీద ఇష్టం ప్రదర్శిస్తున్నారో గ్రహించి వారికి అందుకు తగిన ఏర్పాట్లు చేయగలిగితే వారు ఆనందంగా తమ నైపుణ్యానికి మెరుగులు దిద్దుకుంటారు. తమ ప్రతిభను ప్రదర్శించగలుగుతారు. అలా వారిలో వెలుగు చూసిన ప్రతిభ వారి ఎదుగుదలతో పాటు పెరుగుతుంది. చదువుతో పాటు ఏదైనా కళలో కూడా వారు రాణించగలుగుతారు. సాధారణంగా ప్రైమరీ చదివే పిల్లలకు డ్రాయింగ్, ఆటలు వంటి వాటిలో వేటిలో ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారన్న విషయాన్ని గ్రహించి ప్రోత్సహిస్తే చదువుతో పాటు సమానంగా తమ ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటారు. దాంతో వారిలో మంచి నడవడిక, క్రమశిక్షణ అలవడుతుంది. అంతేగాక చదువు పట్ల ఆసక్తి ఉంటుంది. ఇతర అంశాల పట్ల కూడా ఆసక్తి కలిగి ఉంటారు. ఇక చదువు విషయానికి వస్తే విద్యార్థి దశలో ఇంటర్ కీలకం. ఈ దశలో పడిన అడుగు జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అటువంటి సమయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంటుంది. వారి ఆసక్తిని తెలుసుకోవాలి. వారు అనుకున్న రంగంలో రాణించగలుగుతారో లేదో వారి చర్చించి వారి ఆసక్తి, వారికున్న ఆలోచనా విధానం ఎటువంటిదో వారి నుంచే రాబట్టాలి. వారు అనుకున్నది సరైనదే అయిదే ఆ దిశగా పిల్లలను ప్రోత్సహిస్తే వారు అనుకున్నది సాధించడంతో పాటు తమ అభిప్రాయాలను ధైర్యంగా చెప్పగలుగుతారు. ఈ విషయంలోనైనా తగిన శ్రద్ధ చూపగలుగుతారు. ఏది మొదలుపెట్టినా వారిని సంప్రదించడం మంచిది. ✠



# లోక'రక్షణ'కై బలైన యేసుక్రీస్తు

## నేడు 'గుడ్‌ఫ్రైడే'

నేడు 'గుడ్‌ఫ్రైడే'. ప్రపంచమంతా క్రైస్తవులు యేసుక్రీస్తు సిలువలో మరణించిన దినాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనను ఆరాధించేందుకు సిద్ధపడుతున్నారు. అవును మనం 'క్రిస్మస్' పండుగను జరుపుకుంటాం. అంటే ఆయన ఈలోకంలో జన్మించిన దినాన్ని 'క్రిస్మస్' పండుగగా మనం జరుపుకుంటాం. అయితే మనం ఆర్భాటాలతో పండుగ జరుపుకునేందుకు ప్రభువు రాలేదు, కానీ మనం 'రక్షణ' పొంది సదాకాలం ప్రభువుతో సహవాసం కలిగివుండాలనే గొప్ప ప్రణాళికతో ప్రభువు ఈలోకానికి వచ్చాడు. ముప్పైమూడున్నర సంవత్సరాలు ఆయన లోకంలో జీవించి, సిలువలో మరణించాడు. దీనే 'శుభశుక్రవారం' లేదా 'గుడ్‌ఫ్రైడే' అని అంటాం. ఈ గుడ్‌ఫ్రైడేనాడు ప్రభువు సిలువలో పలికిన యేడుమాటల్ని జ్ఞాపకం చేసుకుని, ఆయనను ఆరాధిస్తారు. ఆ మాటలు ఏమిటో మనం తెలుసుకుందాం.

'యేసు తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పను' (లూకా 23:34). ఏపాపం చేయని దేవుడిని ఒక నేరస్తుడిగా చిత్రికరించి, ఆయనను సిలువలో చంపారు. కానీ ఆయన మనందరి కోసం మరణిస్తున్నాడనే సత్యాన్ని గ్రహించక అజ్ఞానంతో ఆయనను హతమారుస్తున్న విధానాన్ని చూసి, తన తండ్రిని మననిమిత్తం వేడుకున్నాడు. మనల్ని క్షమించమని మాత్రమే కాదు, దేవాదిదేవుడిని హతమార్చడం ఎంత పాపమో ఆయన గ్రహించి, క్షమించమని వేడుకున్నాడు.

'నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43). సిలువలో ఆయనతోపాటు ఇద్దరు దొంగలను హతమారుస్తున్నప్పుడు ఒక దొంగలో మారుమనసు పొంది, యేసుక్రీస్తును క్షమించమని మాత్రమే కాదుకానీ, నీ రాజ్యంలో నన్ను జ్ఞాపకం చేసుకోమని వేడుకున్నాడు. అందుకు ప్రభువు నేడే నాతోకూడా పరదైసులో ఉంటామని హామీ ఇచ్చాడు.

'అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను. తరువాత శిష్యుని చూచి-యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26,27). తన మరణం తర్వాత తన తల్లి అనాధగా ఉండకూడదని, తను ప్రేమించిన శిష్యుడికి తల్లి బాధ్యతలను అప్పగించాడు. ప్రభువుకు సహోదరులు ఉన్నప్పటికీ వారిని విశ్వసించలేదు.

'నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివని చెప్పెను' (మత్తయి 27:46). మన దోషం బట్టి పాపిగా మార్చబడిన యేసుక్రీస్తు తన తండ్రితో వున్న అనుబంధం తెగిపోయినప్పుడు చేసిన ఆర్తధ్వని ఇది.

'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28). ప్రభువు మన పాపం నిమిత్తం సిలువలో వ్రేలాడుతున్నప్పుడు, దప్పిగొని, దాహమవుతున్నదని చెప్పాడు. మనకు జీవజలాన్ని ఇచ్చేందుకు ప్రభువు దాహంగా వుండాల్సి వచ్చింది.





6.'సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను' (యోహాను 19:30) ప్రభువు మరణిస్తున్నప్పుడు తన కార్యం సంపూర్తిచేసి, సమాప్తమైందని చెప్పి మరణించాడు.

7.'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' (లూకా 23:46). చివరికి సిలువలో ప్రభువు తన ప్రాణాలను దారపోసాడు. ప్రభువు కేవలం మనకోసమే ఈలోకానికి వచ్చాడు. చివరికి మనందరి దోషాలను తనపై వేసుకుని, మరణించాడు. ఇప్పుడు మన కర్తవ్యం ఏంటి? ఈ సత్యాన్ని గ్రహించి, ఎవరైతే ఆయనను నిజమైన దేవుడని విశ్వసించి, తమ పాపాలను క్షమించమని వేడుకుని, ఆయనను వెంబడించేందుకు తీర్మానించుకుంటారో వారందరికీ నిజమైన 'గుడ్‌ఫ్రైడే'. తన మరణం ద్వారా పాపం లోకం నుంచి ప్రభువుకు విడుదల, మనకు గొప్ప రక్షణ లభించడం బట్టి ఇదే శుభశుక్రవారమని లేదా గుడ్‌ఫ్రైడే అని అంటారు. ఈ సత్యాన్ని తెలుసుకోకుండా ఆచారంగా, సంప్రదాయంగా పండుగను జరుపుకుంటే ఎలాంటి లాభం, సంతోషం కలుగదు. **- పి. వాణిపుష్ప**

## ఆధ్యాత్మికం

# పాదులకు ప్రాచుర్యం

పురాణాల్లో లేకపోయినా జనబాహుళ్యం ప్రాచుర్యాన్ని పొందిన గొప్ప ఆధ్యాత్మిక బోధతో కూడిన కథ ఇది. శ్రీమహావిష్ణువు శిరస్సుపై శోభాయమానంగా ఉండే కిరీటం స్వామి పాదరక్షలను చూసి పరిహసించిందట. నేను మహావిష్ణువు నుంచి మహా రాజుల వరకు ప్రతి ఒక్కరి శిరస్సుపై ఉండి, ఎంతో గౌరవాన్ని పొందుతాను. మీకు అలాంటి గౌరవం ఎప్పటికైనా దక్కుతుందా? మిమ్మల్ని ఎప్పుడూ అధమం గానే చూస్తారు. ఇంటి బయటే విడిచి లోనికి వస్తారు. నాది పూజలందుకొనే భాగ్యం, మీది సాధారణమైన స్థానం! అని అవహేళన చేసిందట. పాదరక్షలు ఎలాంటి వాదానికి దిగకుండా లోపలే కుమిలిపోయాయట. ఒక రోజు ఆ లక్ష్మీనారాయణుడు ఆభరణాలు, కిరీటం పక్కన పెట్టి చెప్పులు వేసుకొని అలా వ్యాహ్యాళికి బయలుదేరాడు. సరైన సమయమని స్వామి ముందు పాదరక్షలు తమ గోడు వెళ్లబోసుకున్నాయి. మీకూ ఆరాధనలు అందుకొనే రోజు వస్తుంది. రామావతారంలో ఆ కిరీటం కూడా. అసూయ పడేలా మీకు గొప్ప ప్రాచుర్యం కల్పిస్తాను అని వరమిచ్చాడట. త్రేతాయుగంలో ఆ క్షీరసాగర శయనుడు తారక రాముడి అవతారాన్ని దాల్చాడు. తండ్రి ఆజ్ఞ మేరకు అరణ్యవాసం చేశాడు. అప్పుడు తమ్ముడు భరతుడు అన్న రాముణ్ణి బతిమాలి అయోధ్యకు తీసుకురావడానికి అడవులకు వెళ్లాడు. కానీ, రామచంద్రుడు సున్నితంగా తిరస్కరించడంతో ఆయన పాదుకలను తీసుకొని అయోధ్యకు తిరిగి వచ్చాడు. ఆ పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యపాలనను ఆరంభించాడు. భరతుడు ప్రతిరోజూ సింహాసనం ముందు కూర్చొని తల వంచి పాదుకలకు నమస్కరించినప్పుడల్లా, ఆయన శిరస్సుపై ఉన్న కిరీటానికి తన మాటలు గుర్తొచ్చేవి. పాదరక్షలను అవమానించడం తలచుకొని అది పశ్చాత్తాపపడేది, ఎవరినీ చులకన చేస్తూ అవమానించకూడదని, ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అవుతుందని.. ముఖ్యంగా కాలం చేసే మాయలు విచిత్రంగా ఉంటాయని ఇది తెలియ జేస్తుంది. ✠

## 'దానిమ్మ'లో ప్రయోజనాలు

దానిమ్మ పండులో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దానిమ్మ గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తప్రసారాన్ని మెరుగుపరచి, రక్తపోటును తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, ఇతర పోషకాలు రోగ నిరోధకశక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అలాగే శరీరం తరచూ ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా రక్షిస్తుంది. దానిమ్మ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ✠

# దుస్తులపై మరకలకు..

ఒక్కొసారి బట్టలపై అనుకోని విధంగా మరకలు పడుతుంటాయి. సబ్బుతో ఉతికినా, వాషింగ్ మెషిన్‌లో వేసినా అవి పోవు. కొన్ని చిట్కాలు పాటించి మొండి మరకలను సైతం సులువుగా పోగొట్టుకోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం! .బట్టలపై సిరా మరకలు పడితే వాటి మీద రుద్దాలి. ఒక చెంచా బేకింగ్ సోడాని నీళ్లతో తడిసి ముద్దలా చేసి ఈ మిశ్రమంతో రుద్దినా సిరా మరకలు వెంటనే పోతాయి. మరక మీద కొద్దిగా డేటాలో వేసి అయిదు నిమిషాలు అలాగే ఉంచాలి.తరువాత టూత్ బ్రష్‌తో రుద్దితే మరక పోతుంది. బట్టల మీద టీ లేదా కాఫీ ఒలికి మరకలు పడుతుంటాయి. అలాంటప్పుడు ఒక గిన్నెలో చెంచా నిమ్మరసం వట్ వెనిగర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రయంతో మరకమీద రుద్దితే ఫలితం ఉంటుంది. మరమీద టూత్‌బ్రష్ పేస్ట్ రాసి పదినిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత నీళ్లతో కడిగి సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి. పార్క్‌లో కూర్చున్నప్పుడు లేదా తోట పని చేసినప్పుడు బట్టల మీద మరకలు ఏర్పడుతుంటాయి. అరబకెట్ నీళ్లలో అయిదు చెంచాల వెనిగర్ వేసి బాగా కలపండి.ఆ నీళ్లలో గంటసేపు బట్టలను నానబెట్టి తరువాత సబ్బుతో ఉతికితేమరకలు పోతాయి., టమాట, తుప్పు, జ్యూస్ ,రక్తం మరకలను కూడా ఈ విధంగా పోగొట్టవచ్చు.. చాక్లెట్ల మరకలైనప్పుడు ఆ బట్టలను బట్టల సోడా కలిపిన నీళ్లలో అరగంటసేపు నానబెట్టి సబ్బుతో ఉతికితే చాలు. బట్టలను వాషింగ్ మెషిన్‌లో వేసినప్పుడు కొన్నిటి రంగులు మిగతా వాటితో అంటుకుంటాయి. సబ్బుతో రుద్దినా ఆ మరకలు పోవు. వాటి మీద 90శాతం అల్కహాల్ ఉన్న ద్రావణాన్ని చల్లి వాటిమీద దూదితో రుద్దితే రంగుల మరకు పోతాయి. నూనె మరకలు పడినప్పుడు వాటిమీదర డిష్ వాషింగ్ లిక్విడ్ లేదా బేకింగ్ సోడా చల్లి అరగంట తరవాత టూత్‌బ్రష్‌తో రుద్దితేచాలు. ✠



# ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా విశాఖ-కర్నూలుల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 17,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల డిమాండ్ మేరకు రైల్వే శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా విశాఖపట్నం-కర్నూలు-విశాఖపట్నంల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్న నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 08545ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15నుంచి మే 27వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 7గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి దువ్వాడ 19-28/30,అనకాపల్లి 19-48/50,తుని రాత్రి 8-28/30, అన్నవరం 8-43/45, సామర్లకోట 9-58/10-00,ఏలూరు 11-28/30, విజయవాడ అర్ధరాత్రి 12-30/40,గుంటూరు 1-35/40, నరసరావుపేట 2-28/30,వినుకొండ 2-58/3-00,మార్కాపురం 3-58/04, కంభం 4-28/5-00,గిద్దలూరు 5-08/10,దిగువమెట్ట 5-30/40,నంద్యాల 6-25/30,డోన్ 7-50/8-00,కర్నూలుకు బుధవారం ఉదయం 9-35గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08546ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16నుంచి మే 28వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4-10గంటలకు కర్నూలు నుంచి బయలుదేరి డోన్ 5-20/25,నంద్యాల 6-55/7-00, దిగువమెట్ట 7-50/8-00,గిద్దలూరు 8-18/20,కంభం 8-58/9-00, మార్కాపురం 9-28/30, వినుకొండ 9-58/10-00,నరసరావు పేట 10-33/35, గుంటూరు 11-25/30, విజయవాడ అర్ధరాత్రి 12-10/20, ఏలూరు 1-08/10,రాజమండ్రి 1-30/40, సామర్లకోట 3-23/25,అన్నవరం 3-53/55, తుని 4-08/10,అనకాపల్లి 4-38/40,దువ్వాడ 6-58/7-00,విశాఖపట్నంకు గురువారం ఉదయం 8గంటలకు చేరుకుంటుంది.

# ఏడాదిలో గోశాలలో 191 గోవులు మృతి

## - భూమన సవాల్‌కు ఆధారాలు వెల్లడించిన గోశాల డైరెక్టర్

## - మూడునెలల చిట్టా విప్పిన టిటిడి ఇఒ

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ఎస్వీ గోశాలలో వందకుపైగా గోవులు మృతిచెందాయని వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపణలకు టిటిడి అధికారులు అసలు వాస్తవాలను గురువారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. గోశాలలో గోవులు మృతిచెందాయనే ఘటన రాజకీయంగా



తీవ్రస్థాయిలో ఉద్రిక్తతగా మారడంతో గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు గోశాల ఆవరణ పోలీసు బలగాలతో రచ్చగా మారింది. భూమన వ్యాఖ్యలపై కూటమి నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడం, నిరూపణకు సవాల్ విసిరిన విషయం విదితమే. దీంతో ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేసు నమోదు చేయాలంటూ బిజెపినేత, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. ఇదే సమయంలో ఎస్వీగోశాలను వరుసగా టిడిపి నేతలు, సిపిఐ నారాయణ సందర్శించారు. గోవుల మరణాలపై ఆరా తీశారు. రాజకీయాలకు టిటిడిని వాడుకోవడం సహేతుకం కాదని అన్నారు. అయితే 24గంటల్లోనే తిరుపతిలోని ఎస్వీగోశాల ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆదేశాలతో ఫారమ్ మేనేజర్ భువన్ పేరుతో ఏడాది కాలంలో ఎన్ని గోవులు మృతి చెందాయనే ఆధారాలతో సమాచారం వెల్లడించారు. గత ఏడాది 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండటం, టిటిడి ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్‌నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్‌నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. టిటిడి నూతన ఇఒగా శ్యామలరావు, అదనపు ఇఒగా చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బాధ్యతలు చేపట్టారు. నవంబర్‌లో ట్రస్ట్ బోర్డు బిఆర్‌నాయుడు ఛైర్మన్‌గా కొలువుదీరింది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15,సెప్టెంబర్‌లో 21గోవులు, అక్టోబర్‌లో 19గోవులు, నవంబర్‌లో 13,డిసెంబర్‌లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాధుల కారణంతో మృతి చెందాయనేది గోశాల అధికారుల వాదన. మరీ ఈ లెక్కలనే వైసిపి నేత భూమన చెప్పారనేది ఇప్పుడు బలం చేకూరుస్తోంది. ఏడాది కాలంలో 191 గోవులు సహజమరణాలనేది టిటిడి అధికారుల వివరణ, గత మూడునెలల్లో 43గోవులు మృత్యువాత పడ్డాయని టిటిడి ఇఒ అధికారిక సమాచారం. కాగా టిటిడిలో తిరుమల శ్రీవారికి దేశీయగోవుల నుండి స్వచ్ఛమైన పాలు పితికి దేవునికి అభిషేకం,నవనీతసేవ, నెయ్యి వినియోగించాలని గతంలో గుజరాత్,రాజస్థాన్ నుండి దేశీయగోవులను గిర్‌జాతి, సహివాల్, పుంగనూరు జాతి ఆవులను దాతలు విరాళంగా అందజేశారు. ఈ గోవులు ఇక్కడి వాతావరణానికి తట్టుకోలేక వయోభారం, వ్యాధులతో మరణిస్తున్నాయని కూడా గోశాల వర్గాల కథనం. మరీ ఇలా ఎప్పటినుండో గోవులు మృతి చెందుతున్నా ఇప్పుడే వెలుగులోకి తీసుకురావడం వైసిపి కుట్రగానే టిడిపి కూటమి ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. ఆయన ఆరోపణలు విఫలమయ్యాయని గురువారం సంఘటనతో తేటతెల్లమైందని పేర్కొన్నారు.



# ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు: గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేకతలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు.ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బబొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలు,సూనలలతో చక్కటి ప్రణాళిక రూపొందించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాలమ్మ ముగ్గు' లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు:** మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామ దేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగుబంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**నిత్యసేవలు:** ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరఫున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది.రెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

# రాష్ట్రంలో బయో గ్యాస్ ప్రాజెక్టు ఏర్పాటు

## వ్యవసాయ వ్యర్థాల వినియోగం - వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బయో గ్యాస్ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే వ్యవసాయ వ్యర్థాలను పర్యావరణహితంగా మార్చేవిధంగా సన్నాహకాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు దీనికి సబంధించి గురువారం హైదరాబాద్‌లో బయో గ్యాస్ ప్రాజెక్టుకు సంబంధించి రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్లాంట్లు ఏర్పాటు ద్వారా 3 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 15 బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్‌లతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ 50:50 భాగస్వామ్యంగా అమలు చేయనుందన్నారు. ఒక్కో ప్లాంట్ 15 టన్నుల రోజువారి ఉత్పత్తి సామర్థం కలిగి ఉండగా, మొత్తం 225 టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి, వనపర్తి, మహబూబ్‌నగర్, కామారెడ్డి, నిజామాబాద్ లలో ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ప్లాంట్ కోసం 20 ఎకరాల స్థలం అవసరం అవుతుందని, వరి గడ్డి మరియు నాపియర్ గడ్డిని నిల్వ చేయడానికి అదనంగా 25 ఎకరాలు అవసరమని తెలిపారు. కాగా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి సంవత్సరం సుమారు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల వరి గడ్డి వినియోగించబడుతుందన్నారు దీని ద్వారా ఏటా 82,125 మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయో గ్యాస్ ఉత్పత్తి అయ్యే వీలుందని చెప్పారు. ఇది సుమారు 57.84 లక్షల గృహ గ్యాస్ సిలిండర్లకు సమానమని ప్రాథమిక అంచనాగా చెప్పారు. అంతేకాకుండా 3 లక్షల మెట్రిక్ టన్నుల సేంద్రీయ ఎరువు ఉత్పత్తి అవుతుందని, దీనివల్ల వ్యవసాయ రంగంలో మట్టి నాణ్యత మెరుగవడంతోపాటు సేంద్రియ వ్యవసాయానికి బలమైన తోడ్పాటు లభిస్తుందని వివరించారు. ఇప్పటికే తెలంగాణలో సుమారు 70 శాతం సాగు భూముల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. వానాకాలంలోనే 65 లక్షల ఎకరాల్లో వరి, 43 లక్షల ఎకరాలలో పత్తి సాగైందని, తదనుగుణంగా దాదాపు 13 నుండి 14 కోట్ల క్వింటాళ్ల వరకు వరి కొయ్యలు, మరియు 8.6 కోట్ల క్వింటాళ్ల వరకు పత్తి కట్టె అవశేషాలు మిగులుతాయని, వీటిని రైతులు కాల్చకుండా ఈ సంస్థ వారికి అమ్ముకున్నట్టయితే పర్యావరణానికి మేలుతో పాటు, రైతులకు ఆదాయ మార్గంగా ఉంటుందని పేర్కొన్నారు.

## మహిళల గ్రాండ్‌ప్రీలో
# హంపి, హారిక తొలి విజయం





**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో మూడో రోజు భారత్ స్టార్ గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక సత్తా చాటారు. వీరిద్దరూ ఈ టోర్నీలో తొలి విజయాన్ని అందుకున్నారు. పూణేలో జరిగిన మూడో రౌండ్ గేముల్లో ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ హంపి తెల్ల పావులతో ఆడుతూ 53 ఎత్తుల్లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్‌కు చెందిన రైజింగ్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్‌ను ఓడించింది. తొలి రెండు రౌండ్ గేముల్లో నెగ్గిన దివ్యకు ఇది తొలి ఓటమి కావడం గమనార్హం. మరో గేమ్‌లో హైదరాబాద్‌కు చెందిన హారక 68 ఎత్తుల్లో బల్గేరియాకు చెందిన నుర్గుల్ సలీమోవాపై గెలిచి ఈ టోర్నీలో తొలి గెలుపు రుచి చూసింది. భారత్‌కే చెందిన మరో గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేశ్‌బాబు రెండో డ్రా నమోదు చేసుకుంది. ఇక రష్యాకు చెందిన సాలీనా షువలోవాతో జరిగిన మూడో రౌండ్ గేమ్‌ను వైశాలి63 ఎత్తుల్లో డ్రా గా ముగించింది. మరోవైపు మంగోలియాకు చెందిన బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్ 34 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా ష్లిన్‌స్కాయాపై గెలుపొందగా, చైనాకు చెందిన జు జినెర్-జార్జియాకు చెందిన మెలియా సలోమ మధ్య గేమ్ 76 ఎత్తుల్లో డ్రా గా ముగిసింది.

## టేబుల్ టెన్నిస్ ప్రపంచ కప్‌లో
# మనిక, శ్రీజ నిష్క్రమణ





**న్యూఢిల్లీ:న** ఐటీటీఎఫ్ ప్రపంచకప్‌లో భారత స్టార్ ప్యాడ్లర్లు ఆకుల శ్రీజ, మనికా బాత్రా పోరాటం ముగిసింది. తొలి రౌండ్‌లో అలవోక విజయాలు సాధించిన ఈ ఇద్దరూ రెండో మ్యాచ్‌లో మాత్రం చేతులెత్తేయడంతో భారత్‌కు నిరాశే ఎదురైంది. గ్రూప్ స్టేజ్‌లో భాగంగా మహిళల సింగిల్స్ రెండో మ్యాచ్‌లో శ్రీజ 0-4తో రోమేనియాకు చెందిన ప్రపంచ 13వ ర్యాంకర్ బెర్నడెట్టె చేతిలో చిత్తుగా ఓడింది. మరో పోరులో మనికా1-3తో బ్రున టకహాషి (బ్రెజిల్)కి తలవంచింది. మనికా, శ్రీజ ఓటములతో ఈ టోర్నీలో భారత పోరాటం కూడా ముగిసినట్లైంది. మానికా బాత్రా, తమ గ్రూప్ 16 మ్యాచ్‌లో ప్రపంచ 24వ ర్యాంకర్ బ్రెజిల్‌కు చెందిన బ్రూనా తకాహషి చేతిలో 3-1 (13-11, 11-8, 11-4, 10-12) తేడాతో ఓడిపోయింది. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల మొదటి రౌండ్‌లో ఇద్దరు ఆటగాళ్ల గతంలో తలపడిన ఏకైక మ్యాచ్‌లో తకాహషి 4-3 తేడాతో భారత టేబుల్ టెన్నిస్ ఆటగాడిని ఓడించాడు. ఇక ప్రపంచ 35వ ర్యాంకర్ మరియు కామన్వెల్త్ గేమ్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతక విజేత శ్రీజా అకుల గ్రూప్ 9లో రొమేనియాకు చెందిన బెర్నాడెట్ స్జోక్స్ చేతిలో 4-0 (11-8, 11-6, 11-9, 11-8) తేడాతో ఓడిపోయింది.

# క్వార్టర్స్‌లోకి బోపన్న, బెన్ జోడీ




**న్యూఢిల్లీ:** ఏటీపీ500 ఈవెంట్ అయిన బెవేరియన్ ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నీలో భారత ఆటగాడు రోహన్ బోపన్న, బెన్ షెల్టన్ (అమెరికా) జోడీ క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. సోమవారం రాత్రి జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఈ ఇండోఅమెరికన్ ద్వయం 6-4, 6-3తో జెమీ ముర్రే (ఇంగ్లండ్)రాజీవ్ రామ్ (అమెరికా)ను ఓడించింది. ఇదే టోర్నీలో మరో భారత ఆటగాడు యుకీ బాంబ్రీ తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టాడు. ఈ మ్యాచ్‌లో రోహన్ మరియు షెల్టాన్ ద్వయం అద్భుతమైన సర్వింగ్ గేమ్‌ప్లేను ప్రదర్శించారు, ఏడు ఏస్‌లను సంధించారు, ఇది వారి ప్రత్యర్థుల కంటే 6 ఎక్కువ, మరియు మొదటి సర్వ్‌లో 84 అద్భుతమైన ఖచ్చితత్వాన్ని కలిగి ఉంది. రెండు జంటలు తమ సర్వీస్‌లను నిలబెట్టుకోవడంతో మ్యాచ్ ఘనంగా ప్రారంభమైంది, మరియు ప్రారంభ సెట్ టైబ్రేకర్ వైపు వెళుతోంది, కానీ ఆ తర్వాత సెట్ యొక్క చివరి గేమ్‌లో రాజీవ్‌జామీ తమ సర్వీస్‌ను వదులుకోవడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. తొలిసెట్‌గెలిచిన తర్వాత ఇండో అమెరికన్ జంట ఆత్మవిశ్వాసంతో ఉప్పొంగిపోయింది, రెండవ సెట్‌లో తొలి బ్రేక్‌తో దాన్ని రెట్టింపు చేసింది మరియు బ్రిటిష్‌అమెరికన్ జంటకు చాలా బాగా కనిపించింది. అయితే, వారు తర్వాతి గేమ్‌లోనే మ్యాచ్‌లో తొలి బ్రేక్‌ను కోల్పోవడం ద్వారా చిన్న ఎదురుదెబ్బ తగిలింది, కానీ ఆరో గేమ్‌లో బ్రేక్ ఇచ్చి వరుస సెట్లలో మ్యాచ్‌ను ముగించడంతో బలంగా పుంజుకుని మళ్లీ ఆధిక్యాన్ని సంపాదించింది.



# ఈ ప్లేయర్స్‌కు జాక్‌పాట్

## వరించిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్

### వెటరన్స్‌కు ప్రాణం పోసిన ఐపిఎల్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 ఆటగాళ్లకు ఒక వరంలా మారింది. ఈ ఐపీఎల్ కొందరు వెటరన్ ప్లేయర్స్‌కి ప్రాణం పోసింది. గత కొన్నేళ్ళుగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నోచుకోని ఆటగాళ్లు ఇప్పుడు పోటీ పడుతున్నారు. అందుకు గాను ఇప్పుడు అద్భుత ఆటతో మ్యాచ్ విన్నింగ్ పెర్ఫార్మన్స్ ఇస్తున్నారు. ఎన్నేళ్ల నుంచి ఎదురుచూస్తున్న వారి నిరీక్షణ ఇప్పటికి సఫలీకృతం అయింది.

ఈ నేపథ్యంలో ఏడుగురు ప్లేయర్స్ జీరో నుంచి హీరోగా అయ్యారు. క్రికెట్ హిస్టరీలో మహేంద్ర సింగ్ ధోని, కర్ణ్ శర్మ, జోఫ్రా ఆర్చర్, నితీష్ రాణా, శ్రేయాస్ అయ్యర్, క్వింటన్ డికాక్, యుజ్వేంద్ర చాహల్ జట్లు విజయాల్లో కీలక పాత్ర పోషించి వరుసగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు దక్కించుకున్నారు. ప్రస్తుత ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతోన్న కర్ణ్ శర్మ సుమారు 8 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. అతడు చివరిసారిగా ఐపీఎల్ 2017లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించాడు. కర్ణ్‌తో పాటు ఈ ఊపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న జోఫ్రా ఆర్చర్ కూడా 7 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అటు జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా 23 సీజన్లలో ఐపీఎల్ ఆడలేదు. రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన నితీష్ రాణా 4 సంవత్సరాల తర్వాత ఈ సీజనులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అతను చివరిసారిగా కేకేఆర్ తరపున ఆడినప్పుడు ఈ అవార్డును సాధించాడు. మహేంద్ర సింగ్ ధోని ఐపీఎల్ 2025లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు.

అంతకముందు 2019 తర్వాత తొలిసారిగా ధోని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాధించాడు. డికాక్ మాదిరిగానే మూడు సంవత్సరాల తర్వాత పంజాబ్ కింగ్స్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అలాగే 4 సంవత్సరాల తర్వాత ఐపీఎల్ 2025లో శ్రేయాస్ అయ్యర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు ఇక కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చెందిన క్వింటన్ డికాక్‌కు కూడా 3 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది.

## వరల్డ్ కప్ టోర్నీలో అదరగొట్టిన
# షూటర్ సురుచి
### 24 గంటల వ్యవధిలో రెండు స్వర్ణాలు
### కాంస్యంతో సరిపెట్టిన మనూ



**న్యూఢిల్లీ:** అర్జెంటీనాలో గత వారం అదరగొట్టిన భారత్ టీనేజ్ పిస్టర్ షూటర్ సురుచి ఇందర్ సింగ్ అదే జోరును పెరూలో పునరావృతం చేసింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ రెండో టోర్నమెంట్ మహిళా విభాగంలో హరియాణకు చెందిన 18 ఏళ్ల సురుచి 24 గంటల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలతో మెరిసింది.. భారత్ కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటాక జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సురుచి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 243.6 పాయింట్లు స్కోరు చేసి బంగారు పతకాన్ని దక్కించుకుంది. సురుచి ధాటికి గత ఏడాది పారిస్ ఒలింపిక్‌సలో రెండు కాంస్య పతకాలు నెగ్గిన భారత్ స్టార్ మనూ భాకర్ రజత పతకంతో సంతృప్తిపడింది. మనూ భాకర్ 243.3 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 34 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లో సురుచ 582 పాయింట్లతో రెండో స్థానంలో, మనూ భాకర్ 578 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. తాజాగా జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ సురుచి గురి లక్ష్యాన్ని అందుకుంది. ఈ ఈవెంట్ ఫైనల్లో సురుచి-సౌరభ్‌చౌదర ద్వయం విజేతగా నిలిచి పసిడి పతకాన్ని సాధించింది. ఫైనల్లో సురుచి-సౌరభ్ జోడీ 17-9తో చైనాకు చెందిన కయాన్ జున్ యావో-కాయ్ హు జంటను ఓడించింది. కాంస్య పతక మ్యాచ్‌లో మనూ భాకర్-రవీందర్ సింగ్ జోడీ 6-16తో చైనా ద్వయం కియాన్‌కె మా-యిఫాన్ జాంగ్ ద్వయం చేతిలో పరాజయం పాలైంది.

# టారిఫ్‌లతో తీవ్ర పరిణామాలే...యుఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ సీరియస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపిన విషయం విదితమే. భారత్, చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 70కిపైగా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికా కంపెనీలు, పరిశ్రమలపై పెను ప్రభావం చూపుతోంది. దీంతో ట్రంప్ ఆర్థిక విధానాలపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే అమెరికాలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగిన కాలిఫోర్నియా, ట్రంప్ యంత్రాంగంపై న్యాయ పోరాటానికి దిగిన విషయం విదితమే. తాజాగా సెంట్రల్ బ్యాంకు ఫెడ్ చైర్మన్ జోరోమ్ పావెల్ కూడా ట్రంప్ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు, ఊహించిన దానికంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. వీటి గురించి ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావట్లేదన్నారు. ట్రంప్ టారిఫ్ విధానాలతో అమెరికాలో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరకుంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్‌పాలనలో విధానపరమైన మార్పులు ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.




# అమ్మకాల్లో ఐఫోన్స్ టాప్ రికార్డ్..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** ఐ ఫోన ఎగుమతుల్లో 25వ త్రైమాసికంలో 3 మిలియన్ యూనిట్లను అధిగమించి ఆపిల్ కంపెనీ భారత దేశంలో అతిపెద్ద మొదటి త్రైమాసిక షిప్ మెంట్‌లను నమోదు చేసిందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అలాగే నో కాస్ట్ ఈఎంఐలు, క్యాష్‌బ్యాక్, ఈటైలర్ డిస్కౌంట్‌లు వంటి కారణాల వల్ల రెండంకెల వృద్ధిని ప్రోత్సహించాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. విస్తృత డిస్కౌంట్లు, ధరల కోతల వల్ల ఈ త్రైమాసికంలో భారతీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ మధ్యలో సింగిల్ డిజిట్ కుదించే అవకాశం ఉన్నప్పటికీ ఈ మైలు రాయిను ఆపిల్ సాధించింది. బడ్జెట్ అనుకూలమైన ఐఫోన్ 16ఈతో సహా కొత్తగా ప్రారంభించిన ఐఫోన్ 16 సిరీస్ అమ్మకాల పెరుగుదలకు కారణమవుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే ఎగుమతుల్లో కూడా సగానికి పైగా వీటి వాటా ఉందని చెబుతున్నారు. 2024 నుంచి భారతదేశంలో ఐఫోన్ మార్కెట్ వృద్ధి కొనసాగు తుంది. ఆ సమయంలో ఐఫోన్ 15, 13 మోడల్స్ అమ్మకాలు వేగంగా సాగాయి. అయితే ఐడీసీ ఇంకా పూర్తి డేటాను విడుదల చేయనప్పటికీ జనవరి, ఫిబ్రవరి నెలల గణాంకాలు సంవత్సరానికి



8.1 శాతం తగ్గుదలని సూచిస్తున్నాయి. ముఖ్యంగా డిస్కౌంట్లు ప్రకటించినా వినియోగదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే భారతదేశంలోని అగ్రశ్రేణి స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు వివో, శామ్‌సంగ్ వరుసగా 2.7 శాతం, 19.5 శాతం తగ్గుదలలను చవిచూశాయి. అయితే అనూహ్యంగా ఒప్పో, రియల్‌మీ వరుసగా 14.3 శాతం, 5.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ప్రస్తుతం యాపిల్ మార్కెట్ వాటా పరంగా నాలుగో స్థానంలో ఉంది. అలాగే 36.1 శాతంతో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసింది. 2024లో భారతదేశం ఆపిల్‌కు ప్రపంచవ్యాప్తంగా నాలుగో అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది.అమెరికా, చైనా, జపాన్ తర్వాత షిప్‌మెంట్‌లు రికార్డు స్థాయిలో 12 మిలియన్ యూనిట్లను తాకాయి. అంటే 35 శాతం వృద్ధిని సాధించాయి. 2024 నాలుగో త్రైమాసికంలో ఆపిల్ మొదటిసారిగా భారతదేశంలోని టాప్ ఐదు స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌లలోకి 10 శాతం మార్కెట్ వాటాతో ప్రవేశించింది. 2023 ప్రారంభం నుంచి కుపెర్టినో ఆధారిత కంపెనీ భారతదేశంలో త్రైమాసిక అమ్మకాల రికార్డులను స్థిరంగా బద్దలు కొడుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మరింత బలమైన ఆదాయం, లాభాల వృద్ధికి అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఆపిల్ ఐఫోన్ అమ్మకాలు 2025 నాటికి 13 14 మిలియన్ యూనిట్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. భారతదేశంలో తన మూలాలను మరింతగా పెంచుకోవడం ద్వారా తన ర్యాంకింగ్‌ను పటిష్టం చేసుకోవాలని ఆపిల్ ప్రయత్నిస్తోంది. కీలక నగరాల్లో నియామకాలను వేగవంతం చేస్తూనే, కంపెనీ తన స్థానిక తయారీ, రిటైల్ ఉనికిని దూకుడుగా విస్తరిస్తోంది. భారతదేశంలో 3,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉన్న ఈ కంపెనీ బెంగళూరు, పుణె, ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబైలలో రాబోయే నాలుగు స్టోర్‌లతో సహా తయారీ, రిటైల్ విస్తరణకు సంబంధించిన వందలాది ఉద్యోగ నియామకాలను పూర్తి చేసింది.

# వాణిజ్యం

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఏప్రిల్ 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర లాభపడి మళ్లీ 78 వేల మార్కును దాటగా, నిఫ్టీ దాదాపు 400 పాయింట్ల మేర లాభపడి 23,800 ఎగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా వ్యవహరించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.419 లక్షల కోట్లకు చేరింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ ఉదయం 76,968.02 పాయింట్ల వద్ద వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది.



తర్వాత క్రమంగా లాభాల్లోకి వెళ్లిన సూచి, ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1508.91 పాయింట్ల లాభంతో 78,553.20 వద్ద ముగిసింది. నిఫ్టీ 414.45 పాయింట్ల లాభంతో 23,851.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.35గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నెల్ (జొమాటో), ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,324 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బ్యాంకింగ్ స్టాక్స్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ కలిసి సెన్సెక్స్‌ను దాదాపు 600 పాయింట్లు పెరగడంలో దోహదపడ్డాయి.విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.3,936 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు.

# జెన్సోల్ స్టాక్ 90% భారీ పతనం

**ముంబై, ఏప్రిల్ 17:** నిధుల మళ్లింపు కేసులో కంపెనీ, ప్రమోటర్లు అన్మోల్, పునీత్ సింగ్ జగ్గీలపై సెబి నిషేధం విధించడంతో జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్లలో పతనం కొనసాగు తోంది. వరుసగా రెండోరోజూ ఆ కంపెనీ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. గురువారం కంపెనీ షేర్లు 5 శాతం క్షీ ణించి 116.54 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. ఆల్‌టైమ్ గరిష్ఠాల నుంచి కంపెనీ షేర్లు దాదాపు 90శాతం మేర పతనం అయ్యాయి. గతంలో ఈ కంపెనీ షేర్లు గరిష్ఠంగా రూ.1,124.90 వద్ద ట్రేడయ్యాయి. సంస్థపై గత కొన్ని రోజులుగా వస్తున్న అభియోగాల నేపథ్యంలో ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే 84 శాతం మేర పతనం కావడం గమనార్హం.




ఐఆర్ఈ డీఏ, పీఎఫ్‌సీ నుంచి జెన్సోల్ ఇంజి నీరింగ్ మొత్తంగా రూ.977.75 కోట్ల రుణం తీసుకుంది. ఇందులో రూ.663.89కోట్లను ప్రత్యేకంగా 6,400విద్యుత్తు వాహనాల (ఈవీ) కొనుగోలు కోసం కంపెనీ వెచ్చించాలి. కొనుగోలు చేసిన వాహనాలను బ్లూస్మార్ట్‌కు లీజ్‌కు ఇవ్వాలి. ఇప్పటివరకు 4,704 ఈవీలను రూ.567.74 కోట్లతో కొనుగోలు చేశామని ఫిబ్రవరిలో సెబీకి జెన్సోల్ తెలిపింది. జెన్సోల్‌కు ఆ వాహనాలు సరఫరా చేసినట్లు గోఆటో ప్రైవేట్ లిమిటెడ్ ధ్రువీకరిం చింది. జెన్సోల్ తన వాటా కింద మరో 20 చెల్లించాలి కనుక, రుణాలతో కలిపి ఈవీల కొనుగోలు కు కేటాయించాల్సి న మొత్తం రూ.829.86 కోట్లు అవుతుంది. ఇందులో 4,704 ఈవీలకు వెచ్చించిన రూ.567.74 కోట్లను మినహాయిస్తే.. రూ.262.13 కోట్లకు లెక్క తేలలేదు. ఈ నిధులు ఏమయ్యాయో తెలుసుకునేందుకు జెన్సోల్, గోఆటోల బ్యాంకు స్టేట్‌మెంట్‌లను సెబీ విశ్లేషించింది. పలు సందర్భాల్లో ఈవీ కొనుగోళ్ల కోసం గోఆటోకు బదిలీ చేసిన నిధులు తిరిగి ప్రత్యక్షంగా, పరోక్షంగా జెన్సోల్/అన్‌మోల్/పునీత్ ఖాతాల్లోకి వచ్చినట్లు సెబీ గుర్తించింది. ఇందులో కొంత మొత్తాన్ని ఇతర అవసరాల కోసం వారు వినియోగించారు. విలాసవంత అపార్ట్‌మెంట్ల కొనుగోలుకు, బంధువులకు డబ్బుల బదిలీ, తమ సొంత సంస్థల్లో పెట్టుబడులు

# భారత్‌లోకి చైనా ఉత్పత్తుల వెల్లువ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** అమెరికాలో టారిఫ్‌ల విధింపుతో చైనా ఉత్పత్తులు భారత్‌లోకి వెల్లువెత్తే అవకాశాలున్న నేపథ్యంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అంతర్-మంత్రిత్వ శాఖల మానిటరింగ్ సెల్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అటు అగ్రరాజ్యంపై చైనా ప్రతీకార టారిఫ్‌ల వల్ల అమెరికా వ్యవసాయోత్పత్తులు కూడా భారత్‌లోకి భారీగా వచ్చి పడే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో దిగుమతుల్లో అసాధారణ ధోరణులేమైనా కనిపించిన పక్షంలో దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను పరిరక్షించే దిశగా యాంటీ- డంపింగ్ సుంకాల్లాంటివి విధించవచ్చని వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి తెలిపారు. కమోడిటీలు, దేశాలవారీగా ట్రెండ్స్‌ను మానిటరింగ్ గ్రూప్ ప్రతివారం సమీస్తున్నట్లు తెలిపారు. ఇందులో వాణిజ్యశాఖ, డిజిఎఫ్‌టి (డైరెక్టరేట్ జనరల్‌ఆఫ్ ఫారిన్ ట్రేడ్), సిడిఐసి (పరోక్ష పన్నులు, కస్టమ్స్ కేంద్రీయ బోర్డు), పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి) మొదలైన విభాగాల నుంచి ప్రతి నిధులు ఉన్నారు.



# కెనడాలో మాంద్యం భయాలు!

**ఒట్టావా, ఏప్రిల్ 17:** అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తే కెనడాలో ద్రవ్యోల్బణం పెరుగుతుందని, దేశం తీవ్ర మాంద్యంలోకి వెళ్తుందని బ్యాంకు ఆఫ్ కెనడా తెలిపింది. తీవ్రఅనిశ్చితి కారణంగా సెంట్రల్‌బ్యాంకు తన సాధారణ త్రైమాసిక ఆర్థిక అంచనాలను విడుదల చేయలేదు. దానికి బదులుగా భవిష్యత్తులో యుఎస్ ఆర్థిక వైఖరి కెనడాపై ఎలా ప్రభావం చూపుతుందో అంచనా వేసింది. బ్యాంకు ఆఫ్ కెనడా తెలిపిన వివరాల ప్రకారం, మొదటి సందర్భంలో, చాలా సుంకాలు రద్దు చేస్తారు. కెనడాతో పాటు ప్రపంచ వృద్ధి తాత్కాలికంగా బలహీనపడుతుంది. కెనడా ద్రవ్యోల్బణం సంవత్సరానికి 1.5శాతానికి పడిపోతుంది. తర్వాత 2శాతానికి చేరుతుంది. రెండో సందర్భంలో, సుంకాలు దీర్ఘకాలిక ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయి. కెనడా భారీ మాంద్యంలోకి ప్రవేశిస్తుంది. ద్రవ్యోల్బణం 2026 మధ్యలో 3 శాతం కంటే ఎక్కువ పెరిగి 2 శాతానికి తిరిగి వస్తుంది. ఇంకా ఇతర పరిస్థితులు సాధ్యమేనని నొక్కి చెప్పిన బ్యాంకు వార్షిక మొదటి త్రైమాసిక జిడిపి 1.8శాతంగా అంచనా వేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.